గౌతమ్ న్యూస్ తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GTV GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సీ ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GTV GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 173, ఎడిటర్,భీముడు నాయక్ పేజీలు : 12, వెల రూ. 1, మంగళవారం - 30- జూలై - 2024

PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

రెండేళ్ల తర్వాత తెరుచుకున్న శ్రీశైలం గేట్లు..
12 అడుగుల మేర గేట్లు ఎత్తి నీటి విడుదల

అమరావతి : జూరాల, తుంగభద్ర ప్రాజెక్టుల ఎగువన భారీ వర్షాలు కురవడంతో పెద్ద మొత్తంలో వరద వస్తుంది. దీంతో రెండు ప్రాజెక్టుల నుంచి దాదాపు 4 లక్షల క్యూసెక్కుల వరద నీరు శ్రీశైలం జలాశయానికి వచ్చి చేరుతుంది. దీంతో శ్రీశైలం డ్యామ్ పూర్తి స్థాయి సామర్థ్యానికి చేరుకుంది. ప్రస్తుతం డ్యాంలో 876 అడుగుల నీటిమట్టం ఉండగా.. పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు. ఈ క్రమంలో ఎగువ నుంచి వస్తున్న భారీ వరద డ్యాం పూర్తి స్థాయి సామర్థ్యం కంటే ఎక్కువ ఉంది.

ఏపీ అంటే కేంద్రానికి ఎందుకింత నిర్లక్ష్యం?: వైఎస్ షర్మిల

ఏపీలో ఇటీవల భారీ వర్షాలు

ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో వరద పరిస్థితులు

మీ నీతి ఆయోగ్ సమావేశం ఇంకా ముగియలేదా సీఎం గారూ అంటూ షర్మిల విమర్శలు

అమరావతి : గత మూడు వారాలుగా ఉమ్మడి గోదావరి జిల్లాలు, ఏజెన్సీ ప్రాంతాలు, కోస్తా ప్రాంతాల్లో వర్షాలు, వరదలు సంభవించి రైతులు ఆర్తనాదాలు పెడుతుంటే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. పల్లెలు, పంటలు నీటమునిగి... చూస్తేనే కన్నీళ్లు తెప్పిస్తున్నాయని పేర్కొన్నారు. రైతులు, ప్రజలు అల్లకల్లోలంలో కొట్టుకుని పోతున్నారు... మూలిగే నక్కపై తాటిపండు పడినట్టు మళ్లీ కోనసీమ ప్రాంతం వరదనీటిలో

రైతుల విషయంలో
చంద్రబాబే బెస్ట్

ఆనాడు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ఆదుకున్నారంటూ.. ఆయన ఏపీని పరోక్షంగా సమర్థించారు.

24 గంటల పాటు రైతులకు విద్యుత్ అందాలనే నిర్ణయాన్ని అప్పట్లో చంద్రబాబే తీసుకున్నారు

ఈ విషయాన్ని బీఆర్ ఎస్ నాయకులు మరిచిపోయారని చెప్పారు

విద్యుత్తై కమిషన్ వేయాలని బీఆర్ ఎస్ నాయకులు కోరారు

అమరావతి : రైతులకు మెరుగైన విద్యుత్ విషయంలో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు తీసుకున్న నిర్ణయమే మెరుగైందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. 24 గంటల పాటు రైతులకు విద్యుత్ అందాలనే నిర్ణయాన్ని అప్పట్లో చంద్రబాబే తీసుకున్నారని చెప్పారు. కేసీఆర్ తీసుకున్న

జరగబోయేవి జమిలి ఎన్నికలు...
కేసీఆర్ జగన్ ఎటు వైపు ?

- 2019 నుంచే కేంద్రంలోని బీజేపీ ఆ దిశగా ఆలోచనలు చేస్తోంది
- 2019 కంటే 2024 ఎన్నికల్లో ఆ తరహా రాజకీయ పోరు కనిపించింది
- ఒక కొలిక్కి వచ్చి 2029 నాటికి దేశంలో జమిలి ఎన్నికలు
- ఏపీలో జగన్ కి ఉన్న వెసులుబాటు కూడా కేసీఆర్ కి లేదు
- కూటములు అన్న లెక్కల కోసమే బీజేపీ కోరి మరీ జమిలి ఎన్నికలను తీసుకుని వస్తోంది
- ఆ రెండూ వైసీపీని తీవ్రంగా వ్యతిరేకించే పార్టీలు

అమరావతి: దేశంలో 2029 నాటికి జమిలి ఎన్నికలు జరగబోతున్నాయని అంటున్నారు. అసలు 2019 నుంచే కేంద్రంలోని బీజేపీ ఆ దిశగా ఆలోచనలు చేస్తోంది.

ఎన్డీఏ సర్కార్‌తో అదానీ, అంబానీలకే ప్రయోజనం

ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీల్లో ఇప్పటి వరకు స్పష్టమైన హామీ లభించలేదు

నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో మిడిల్ క్లాస్ వాళ్లకు ఎలాంటి లబ్ధి చేకూర్చలేదని ఫైర్

ఢిల్లీ : కేంద్రంలోని ఎన్డీఏ సర్కార్‌తో సామాన్యులకు ఒరిగిందేమి లేదని, కేవలం అదానీ అంబానీలకే ప్రయోజనం చేకూరుతోందని విపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు.

మదనపల్లె ఫైళ్ల దగ్ధం కేసు : ముగ్గురిపై సస్పెన్షన్ వేటు

- మదనపల్లె సబ్ కలెక్టరేట్ లో ఇటీవల ఫైళ్ల దగ్ధం
- ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియా
- ముగ్గురి పేర్లను ప్రత్యేకంగా ప్రస్తావించిన వైనం

అమరావతి: మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఇటీవల ఫైళ్లు దగ్ధం అయిన ఘటనపై చర్యలు మొదలయ్యాయి. మదనపల్లె సబ్ కలెక్టరేట్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న

ఢిల్లీ కోచింగ్ సెంటర్ ఘటనతో కళ్లు తెరిచిన అధికారులు.. 13 కోచింగ్ సెంటర్ల సీజ్

రాజిందర్‌నగర్‌లోని అన్ని కోచింగ్ సెంటర్లు సీజ్

కమర్షియల్ కార్యకలాపాల కోసం సెల్లార్ వినియోగం

అవసరం అనుకుంటే ఢిల్లీ వ్యాప్తంగా తనిఖీలు నిర్వహిస్తామన్న మేయర్

తీహార్ జైలులో 125 మంది ఖైదీలకు హెచ్ఐవీ నిర్ధారణ..

ఢిల్లీ : ఢిల్లీలోని తీహార్ జైలులో వందలాది మంది ఖైదీలకు హెచ్ఐవీ సోకింది. 200 మంది ఖైదీలు సిఫిలిస్ లక్షణా లతో బాధపడుతున్నట్టుగా తెలిసింది. తాజాగా ఈ వార్త తెరపైకి రావడంతో ఆందోళన దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. తీహార్? జైలులో 125 మంది ఖైదీలకు హెచ్? ఐవీ

గుడ్డు మాంసాహారమా.. శాకాహారమా..
సైన్స్ ఏం చెబుతుందంటే..?

: కోడిగుడ్డును ప్రతీ ఒక్కరూ తీసుకోవాలని వైద్యులు సూచిస్తారు. ఎందుకంటే దీనిలో మన ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో రకాల పోషకాలు ఉంటాయి. దీనిలో బి కాంప్లెక్స్ విటమిన్లు, డి విటమిన్, అమైనో ఆమ్లాలు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. అయితే, గుడ్డు వెజ్ లేక నాన్ వెజ్ అనే సందేహం అందరికీ వస్తుంది.

పీఎం ఆవాస్ యోజన- పట్టణ పథకం కింద ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలు

- కేంద్రం వాటా 2.5 లక్షలు.. రాష్ట్ర ప్రభుత్వాల వాటా రూ.1.5 లక్షలు
- అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తమ వాటా ఇవ్వాల్సిందేనన్న కేంద్రం
- మార్గదర్శకాలను సవరించిన కేంద్రం
- త్వరలోనే కేబినెట్ ఆమోదం తెలిపే సూచనలు
- సోమవారం జరగనున్న గృహ నిర్మాణరంగంపై సమీక్షలో సీఎం చంద్రబాబుకు నివేదించనున్న అధికారులు

తెలుగు రాష్ట్రాల సభలు సమా'వేషాలు'!

అమరావతి: గత వైసీపీ సర్కారు చేసిన తప్పులను ఈ సందర్భంగా సోదాహరణంగా వివరించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ బడ్జెట్ సమావేశాలు జరిగాయి. ఏపీలో బడ్జెట్ సమావేశాల పేరుతో శ్వేత పత్రాల సమావేశాలు నిర్వ హించారనేది వాస్తవం. ప్రస్తుతం ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని.. ఈ నేపథ్యంలో బడ్జెట్‌ను ప్రవేశ పెట్టేందుకు మరో రెండు మాసాల సమయం పడుతుందన్న సీఎం చంద్రబాబు.. ఐదు రోజుల సభల్లో కేవలం వైసీపీ తప్పులను ఎత్తి చూపించేందుకు మాత్రమే పరిమితమయ్యారు. ఈ క్రమంలోనే ఏడు శ్వేతపత్రాలను విడుదల

పదవుల కోసం చంద్రబాబు, రాజశేఖరరెడ్డిలకు ఊడిగం చేసింది మీరు!

- తాను టీడీపీలో ఉండి తెలంగాణకు జరిగిన అన్యాయంపై మాట్లాడానన్న సీఎం
- తనను జైలుకు పంపించినా భయపడకుండా నిలబడి కొట్లాడానన్న రేవంత్ రెడ్డి
- బీఆర్ఎస్ నేతలు అబద్దాలు మానకపోతే నిజాలు చెప్పడం ఆపేది లేదన్న సీఎం

హైదరాబాద్ : మంత్రి పదవులు ఇస్తే చంద్రబాబు, వైఎస్ రాజశేఖరరెడ్డిలకు ఊడిగం చేసింది మీరే కదా? అని బీఆర్ఎస్ నాయకులను

ఢిల్లీ కోచింగ్ సెంటర్ ఘటనతో
కళ్లు తెరిచిన అధికారులు.. 13 కోచింగ్ సెంటర్ల సీజ్

ఢిల్లీ : ఢిల్లీ రాజిందర్‌నగర్‌లోని రౌస్ ఐఏఎస్ స్టడీ సర్కిల్‌లోకి వరద నీరు పోటెత్తి ముగ్గురు విద్యార్థులను బలితీసుకున్న తర్వాత అధికారులు కళ్లు తెరిచారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న 13 కోచింగ్ సెంటర్లను సీజ్ చేశారు. నిన్న పలు కోచింగ్ సెంటర్లపై దాడులు నిర్వహించిన అధికారులు నిబంధనలు ఉల్లంఘించి, నిర్వహిస్తున్న కోచింగ్ సెంటర్ల భరతం పట్టారు. స్టోర్ రూమ్‌గా, పార్కింగ్ ఏరియాగా వాడుకోవాల్సిన సెల్లార్‌ను కమర్షియల్‌గా ఉపయోగించుకుంటున్నట్టు అధికారులు గుర్తించినట్టు ఢిల్లీ మేయర్ షెల్లీ ఒబెరాయ్ తెలిపారు. రాజిందర్‌నగర్‌లోని అన్ని కోచింగ్ సెంటర్లను సీజ్ చేసినట్టు వివరించారు. అవసరం అనుకుంటే ఢిల్లీ వ్యాప్తంగా తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. రౌస్ ఐఏఎస్ కోచింగ్ సెంటర్‌లోకి అకస్మాత్తుగా వరద నీరు పోటెత్తిన ఘటనలో మంచిర్యాల అమ్మాయి తానియా సోని (25)తోపాటు ఉత్తరప్రదేశ్‌కు చెందిన శ్రేయ యాదవ్ (25), కేరళలోని ఎర్నాకుళానికి చెందిన నవీన్ దల్విన్ (29) ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది.

తీహార్ జైలులో 125 మంది
ఖైదీలకు హెచ్ఐవీ నిర్ధారణ..

మొదటి పేజీ తరువాయి

200 మంది ఖైదీలు సిఫిలిస్ లక్షణా లతో బాధపడుతున్నట్టుగా తెలి సింది. తాజాగా ఈ వార్త తెరపైకి రావ డంతో ఆందోళన దేశవ్యాప్తంగా సంచల నంగా మారింది. తీహార్? జైలులో 125 మంది ఖైదీలకు హెచ్? ఐవీ పాజిటివ్? గా గుర్తించారు. తీహార్ జైలులో తీహార్, రోహిణి, మండోలి అనే మూడు జైళ్లు ఉన్నాయి. ఈ జైళ్లలోనే 125 మంది ఖైదీలకు హెచ్ఐవి సోకినట్టుగా గుర్తించారు. దీంతో జైలు నిర్వహణలో గందరగోళం నెలకొంది. తీహార్ జైల్లో దాదాపు 14,000 మంది ఖైదీలు ఉన్నారు. ఇందులో సుమారు 10 వేల 500 మంది ఖైదీలకు వైద్య పరీక్షలు నిర్వహించినట్టుగా తీహార్? జైలు డీజీ సతీష్ గోల్చా పలు వెల్లడించారు. ఈ మేరకు తీహార్? జైలు డీజీ సతీష్ గోల్చా మాట్లాడుతూ.. తాను నియమితమైన తరువాత మే, జూన్? లలో 10,500మంది ఖైదీలకు వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. ఈ పరీక్షల్లో 125మంది ఖైదీలకు హెచ్? ఐవీ పాజిటివ్? గా తేలిందన్నారు. అయితే వీరు జైలుకు వచ్చినప్పటికే హెచ్? ఐవీ సోకిందని వెల్లడించారు. అయితే జైలులో ఉండగా ఎవరికీ హెచ్ఐవీ సోకలేదని జైలు అధికారులు పేర్కొంటున్నారు. నేరస్థులు జైలుకు వచ్చినప్పుడే వారికి వైద్య పరీక్షలు చేయించారు. ఆ సమయంలో వారికి హెచ్ఐవీ పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. కొత్తగా ఎవరికీ హెచ్ఐవీ సోకినట్లు కాదన్నారు. అయితే, జైలులో హెచ్ఐవీ బాధితుల కోసం ఏమైనా అదనపు చర్యలు తీసుకున్నారా అనే దానిపై జైలు స్పష్టత ఇవ్వలేదు. హెచ్ఐవీతో పాటు 200 మంది ఖైదీలు సిఫిలిస్ వంటి తీవ్రమైన చర్మ వ్యాధులతో బాధపడుతున్నారు. తీహార్ జైలు అథారిటీ రక్షిత సర్వే విభాగం ఎయివమ్స్ , సఫ్దర్‌జంగ్ హాస్పిటల్‌తో కలిసి మహిళా ఖైదీలకు గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్‌ను కూడా నిర్వహించింది. దీంతో పాటు ఖైదీలకు క్షయ పరీక్షలు కూడా చేశారు. అయితే ఎవరికీ పాజిటివ్ రిపోర్ట్ రాలేదు. ఖైదీల ఆరోగ్యం, సంక్షేమం కోసం ఢిల్లీలోని సఫ్దర్? జంగ్? ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు, చికిత్సలు అందిస్తున్నామని డీజీ సతీష్? గోల్చా తెలిపారు.

గుడ్డు మాంసాహారమా.. శాకాహారమా..
సైన్స్ ఏం చెబుతుందంటే..?

మొదటి పేజీ తరువాయి

ఎందుకంటే దీనిలో మన ఆరోగ్యానికి మేలు చేసే ఎన్నో రకాల పోషకాలు ఉంటాయి. దీనిలో బి కాంప్లెక్స్ విటమిన్లు, డి విటమిన్, అమైనో ఆమ్లాలు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. అయితే, గుడ్డు వెజ్ లేక నాన్ వెజ్ అనే సందేహం అందరికీ వస్తుంది. అయితే, సైన్స్‌లో కూరగాయలు కలిసిన ఆహారాన్ని శాఖాహారం అని పిలుస్తారు. మనం తినే ఆహారంలో కొంచం జంతు మాంస పదార్థాలు కలిస్తే వాటిని మాంసాహారం అని అంటారు. మన దేశంలో గుడ్డును మాంసాహారంగా చెబుతారు. అందుకే పూజలు చేసే వారు దీన్ని తినరు. కానీ ఇక్కడ సైన్స్ నుంచి ఆలోచిస్తే .. గుడ్లు రెండు రకాలు. ఒకటి ఫలదీకరణం చెందిన గుడ్లు రెండు ఫలదీకరణం చెందని గుడ్లు. మొదటి దాని నుంచి కోడి పిల్లలు వస్తాయి. ఇక రెండోది తిన దానికి మాత్రమే ఉపయోగపడుతుంది. కాబట్టి ఇక్కడ మనం తెలుసుకోవాల్సిన ముఖ్య విషయం ఏంటంటే.. కోడి గుడ్డు పెట్టినంత మాత్రాన అది నాన్ వెజ్ కాదు. జంతువుల నుంచి వచ్చే ప్రతీ దానిని మాంసాహారంగా పిలవకూడదు. దీనికి సరిపోయే ఉదాహరణ పాలు. గుడ్డును నాన్ వెజ్ గా భావిస్తే పాలు కూడా గేదెల నుంచి వస్తాయి మరి దానిని కూడా మాంసాహారంగానే చెప్పాలి. అలా కాకుండా సైన్స్ దీనికి సమాధానం ఇలా చెప్పింది.. గుడ్డు నుంచి కోడిపిల్లలు రాని ఎగ్స్ ని శాఖాహారంగా చెప్పవచ్చని నిపుణులు చెబుతున్నారు. గమనిక: ఇక్కడ అందించిన సమాచారం పలు అధ్యయనాలు, పరిశోధనల నుంచి తీసుకోబడింది. ఈ సమాచారం కేవలం మీ అవగాహన కోసమే. 'దిశ' ఈ విషయాలను ధృవీకరించడం లేదు.

రెండేళ్ల తర్వాత తెరుచుకున్న శ్రీశైలం గేట్లు..
12 అడుగుల మేర గేట్లు ఎత్తి నీటి విడుదల

మొదటి పేజీ తరువాయి

దీంతో రెండు ప్రాజెక్టుల నుంచి దాదాపు 4 లక్షల క్యూసెక్కుల వరద నీరు శ్రీశైలం జలాశయానికి వచ్చి చేరుతుంది. దీంతో శ్రీశైలం డ్యామ్ పూర్తి స్థాయి సామర్థ్యానికి చేరుకుంది. ప్రస్తుతం డ్యాంలో 876 అడుగుల నీటిమట్టం ఉండగా.. పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు. ఈ క్రమంలో ఎగువ నుంచి వస్తున్న భారీ వరద డ్యాం పూర్తి స్థాయి సామర్థ్యం కంటే ఎక్కువ ఉంది. దీంతో సోమవారం సాయంత్రం 4.12 నిమిషాలకు అధికారులు డ్యాం వద్దకు చేరుకుని నాలుగు గేట్లను 12 అడుగుల మేర ఎత్తి నీటిని నాగార్జున సాగర్ జలాశయానికి విడుదల చేస్తున్నారు. శ్రీశైలం డ్యామ్ పూర్తి స్థాయి నిల్వ సామర్థ్యం 215 టీఎంసీలు కాగా ప్రస్తుతం 180 లకు చేరుకుంది. శ్రీశైలం డ్యామ్ లోని 6,7,8 గేట్లను సుమారు 12 అడుగుల మేత పైకి ఎత్తు ఒక్కో గేటు నుంచి 27 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కాగా డ్యామ్ గేట్లను కర్నూలు చీఫ్ ఇంజనీర్ కబీర్ భాషా అధికారికంగా ఓపెన్ చేశారు.

ఏపీ అంటే కేంద్రానికి
ఎందుకింత నిర్లక్ష్యం?: వైఎస్ షర్మిల

మొదటి పేజీ తరువాయి

ఏజెన్సీ ప్రాంతాలు, కోస్తా ప్రాంతాల్లో వర్షాలు, వరదలు సంభవించి రైతులు ఆర్తనాదాలు పెడుతుంటే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. పల్లెలు, పంటలు నీటమునిగి... చూస్తేనే కన్నీళ్లు తెప్పిస్తున్నాయని పేర్కొన్నారు. రైతులు, ప్రజలు అల్లకల్లోలంలో కొట్టుకుని పోతున్నారు... మూలిగే నక్కపై తాటిపండు పడినట్టు మళ్లీ కోనసీమ ప్రాంతం వరదనీటిలో చిక్కుకుంది... మీ నీతి ఆయోగ్ సమావేశం ఇంకా ముగియలేదా ముఖ్యమంత్రి గారూ? అని షర్మిల ప్రశ్నించారు. ఇప్పుడు చేస్తున్న సాయం మీద స్పష్టత ఏదీ? అని నిలదీశారు. "బీహార్ లో వరదలు వస్తే బీజేపీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు సాయం చేసింది. మరి ఏపీకి ఎందుకు ఇవ్వదు? ఏపీ అంటే కేంద్రానికి ఎందుకింత నిర్లక్ష్య ధోరణి? ఏపీకి చెందిన 25 మంది ఎంపీలు కూడా బీజేపీకే మద్దతు ఇస్తున్నారు కదా... అలాంటప్పుడు ఢిల్లీలో మీ భాగస్వాముల మీద ఒత్తిడి తెచ్చి వరద సాయం, మరిన్ని నిధులు, విపత్తు దళాలు ఎందుకు తీసుకురాలేకపోతున్నారు? ఇప్పటికైనా ప్రాథమిక అంచనా, మధ్యంతర అంచనా జరిపించారా, లేదా? నష్ట పరిహారం మీద ఇంతవరకు స్పష్టత లేదు. ఇవన్నీ వదిలేసి పునరావాస కేంద్రాల గురించి మాత్రమే మాట్లాడుతూ, కనీసం ఎప్పుడు పర్యటిస్తారో కూడా చెప్పకపోవడం ప్రజలను కలచివేస్తోంది. రెండు లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. ప్రతి రైతు ఎకరానికి రూ.15,000 ఖర్చు చేశాడు. దీంతోపాటే ఆస్తి నష్టం కూడా జరిగింది. మొత్తం నష్టం అంతా కలిపి సుమారు రూ.800 కోట్లు ఉంటుందని అంచనా. ఇంత భారీ ఎత్తున పంట నాశనం అయితే ఆదుకోవాల్సింది ప్రభుత్వమే కదా. కాంగ్రెస్ నాయకులం మెడ లోతు నీళ్లలో మునిగి రైతన్న కష్టాలు మీకు వివరించాం. మా నిబద్ధతతో మీకు పావు వంతు ఉన్నా మీ ప్రభుత్వం నిర్లక్ష్యం చూపించదు. వెంటనే వరద పీడిత ప్రాంతాల్లో సీఎం, డిప్యూటీ సీఎం పర్యటించి రైతులను ఆదుకునే కార్యాచరణ అమలులోకి తీసుకురావాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది" అంటూ షర్మిల పేర్కొన్నారు.

మదనపల్లె ఫైళ్ల దగ్ధం కేసు
ముగ్గురిపై సస్పెన్షన్ వేటు

మొదటి పేజీ తరువాయి

ఘటనపై చర్యలు మొదలయ్యాయి. మదనపల్లె సబ్ కలెక్టరేట్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న గౌతమ్ పై సస్పెన్షన్ వేటు వేశారు. ఈ మేరకు రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఘటనలో మరికొందరు అధికారులపైనా వేటు పడింది. గతంలో మదనపల్లె ఆర్డీవోగా పనిచేసిన మురళి, ప్రస్తుతం ఆర్డీవోగా ఉన్న హరిప్రసాద్ ను కూడా ప్రభుత్వం సస్పెండ్ చేసింది. ఇటీవల ఆర్పీ సిసోడియా మదనపల్లె ఘటనపై ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. గత ఆర్డీవో మురళి నిషిద్ధ జాబితా నుంచి భూములను తప్పించడంలో కీలకపాత్ర పోషించారని, ప్రస్తుత ఆర్డీవో హరిప్రసాద్ వ్యవహార శైలి కూడా అనుమానాస్పదంగా ఉందని పేర్కొన్నారు. ఇక రికార్డుల తారుమారులో సీనియర్ అసిస్టెంట్ గౌతమ్ కీలకంగా వ్యవహరించాడని సిసోడియా తన నివేదికలో వివరించారు.

తెలుగు రాష్ట్రాల సభలు సమా'వేషాలు'!

మొదటి పేజీ తరువాయి

రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ బడ్జెట్ సమావేశాలు జరిగాయి. ఏపీలో బడ్జెట్ సమావేశాల పేరుతో శ్వేత పత్రాల సమావేశాలు నిర్వహించారనేది వాస్తవం. ప్రస్తుతం ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని.. ఈ నేపథ్యంలో బడ్జెట్‌ను ప్రవేశ పెట్టేందుకు మరో రెండు మాసాల సమయం పడుతుందన్న సీఎం చంద్రబాబు.. ఐదు రోజుల సభల్లో కేవలం వైసీపీ తప్పులను ఎత్తి చూపించేందుకు మాత్రమే పరిమితమయ్యారు. ఈ క్రమంలోనే ఏడు శ్వేతపత్రాలను విడుదల చేశారు. దీనిలో కీలకమైన లిక్కర్, ఆర్థిక శాఖ, మైనింగ్, ఇసుక, విద్యుత్ వంటివి ఉన్నాయి. గత వైసీపీ సర్కారు చేసిన తప్పులను ఈ సందర్భంగా సోదాహరణంగా వివరించారు. ఇక, వైసీపీ ఈ సభలకు తొలిరోజు వెళ్లి మలి రోజు నుంచి చివరి వరకు దుమ్మా కొట్టింది. ఢిల్లీలో ధర్నా, తాడేపల్లిలో ప్రెస్ మీట్ వంటివాటితో వైసీపీ అధినేత జగన్ సరిపుచ్చారు. తమకు ప్రధాన ప్రతిపక్ష హోదా ఇస్తే తప్ప.. సభకు రాలేమని కూడా చెప్పేశారు. మొత్తంగా బడ్జెట్ సమావేశాల్లో 4 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్టు అంచనా. ఎమ్మెల్యేల అలవెన్సులు, విద్యుత్ ఖర్చు, వాహనాల ఖర్చు, భద్రతా ఖర్చులు కలుపుకొని 4 కోట్ల రూపాయలు అయిందని లెక్కగట్టారు. కానీ, ఫలితం మాత్రం శ్వేత పత్రాల ద్వారా వైసీపీ హయాంలో జరిగిన తప్పులను ఎత్తి చూపించేందుకు మాత్రమే సభలను పరిమితం చేశారు. ఇక, తెలంగాణ సమావేశాలను గమనిస్తే.. మాటకు మాట! అన్నట్టుగానే సాగాయి. సభలో 117 మంది ఎమ్మెల్యేలు ఉంటే.. కేవలం సీఎం రేవంత్ రెడ్డి, ఒకరిద్దరు మంత్రులు, ఇటు వైపు బీఆర్ ఎస్ పార్టీ నుంచి హరీష్‌రావు, కేటీఆర్, ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్ వంటివారు మాత్రమే సభలో పదే పదే మాట్లాడారు. అది కూడా సవాళ్లు రువ్వుకోవడానికి.. తప్పులు ఎంచుకోవడా నికి..ఒకరిపై ఒకరు నిందలు వేసుకునేందుకు, వచ్చే ఎన్నికలకు సంబంధించి మాట్లాడుకునేందుకు మాత్రమే పరిమితం కావడం గమనార్హం. ఇదే విషయం ఎమ్మెల్యేల మధ్య కూడా చర్చకు దారితీసింది. తాము ఎన్నో సమస్యలతో సభలోకి వచ్చామని.. కానీ, ఒక్క అంశాన్నీ ప్రస్తావించేందుకు మైకు దక్కలేదని బీజేపీ కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది వాస్తవమే. సభలో సభ్యుల్లో 95 శాతం మందికి మైకు ఇవ్వలేక పోయామన్నది రికార్డులే చెబుతున్నాయి. మరోవైపు సభలో బడ్జెట్టు ప్రతిపాదించారు. ఇది మాత్రం కొంత ఉపశమనం కల్పించే విషయమనే చెప్పాలి. పార్లమెంటు ఎన్నికలకు ముందు కూడా రేవంత్ రెడ్డి సర్కారు ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పెట్టింది. ఇప్పుడు పూర్తిస్థాయి బడ్జెట్ పెట్టింది. ఇది పక్కన పెడితే.. సభ్యులకు మాత్రం అవకాశం దక్కలేదు. మొత్తంగా చూస్తే.. రెండు తెలుగు రాష్ట్రాల అసెంబ్లీల్లోనూ సామాన్యుల సమస్యలపై మాత్రం చర్చించకపోవడం గమనార్హం

రైతుల విషయంలో చంద్రబాబే బెస్ట్

చంద్రబాబు తీసు కున్న నిర్ణయమే మెరుగైందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. 24 గంటల పాటు రైతులకు విద్యుత్ అందాలనే నిర్ణయాన్ని అప్పట్లో చంద్రబాబే తీసుకున్నారని చెప్పారు. కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు ఏమీ లేవని.. గత ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలను మాత్రమే ఆయన అమలు చేశారని.. అందులోనూ కొన్నింటిని ఆయన ఆపేశారని చెప్పారు. రాష్ట్రంలో కొన్నాళ్లుగా రాజకీయ మంటలు రేపుతున్న విద్యుత్ ప్రాజెక్టుల అవకతవకలపై ఏర్పాటైన కమిషన్ వ్యవహారం అసెంబ్లీలో చర్చకు వచ్చింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. బీఆర్ ఎస్ పార్టీ తిన్నింటివాసాలు లెక్క పెడుతుందన్నా రు. విభజన సమయంలో ఏపీ నుంచి విద్యుత్ వాడుకున్న అంశం.. దీనికి సంబంధించి సుమారు 5 వేల కోట్ల రూపాయల పైచిలుకు నిధులను బకాయి ఉన్న విషయాన్ని ఆయన పరోక్షంగా ప్రస్తావించారు. ఆనాడు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ఆదుకున్నారంటూ.. ఆయన ఏపీని పరోక్షంగా సమర్థించారు. కానీ, ఈ విషయాన్ని బీఆర్ ఎస్ నాయకులు మరిచిపోయారని చెప్పారు. ఇరవై సంవత్సరాలు కలిసి పని చేసిన సహచరులను(టీడీపీలో కేసీఆర్ ఉన్న కాలం) అగౌరవపరచడం సరికాదని తెలిపారు. విద్యుత్ ప్రాజెక్టుల విషయంలో కేసీఆర్ సత్య హరిశ్చంద్రుడు అయితే.. దానిని నిరూపించుకునేందుకు ఎందుకు వెనుకాడుతున్నారని ప్రశ్నించారు. విద్యుత్తు కమిషన్ వేయాలని బీఆర్ ఎస్ నాయకులు కోరా రని, ఇప్పుడు కేసీఆర్‌ను విచారించే పరిస్థితి వస్తే.. వెనకడుగు వేస్తున్నారని విమర్శించారు. ప్రస్తుతం జరుగుతున్న విచారణకు కేసీఆర్ హాజరు కావాల్సిందేనని రేవంత్ తేల్చి చెప్పారు. ఈ కమిషన్ కొత్త చైర్మన్‌ను సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సోమవారం నియమిస్తామన్నారు. 24 గంటల విద్యుత్ ఇవ్వాలని చంద్రబాబు హయాంలోనే నిర్ణయం తీసుకున్నారని.. అప్పట్లో తానుకూడా ఉన్నానని రేవంత్ చెప్పుకొచ్చారు. అయితే.. ఏపీ విద్యుత్ బకాయిలపై మాత్రం పరోక్షంగా స్పందించారే తప్ప.. ప్రత్యక్షంగా ఎలాంటి కామెంట్లు చేయలేదు.

జరగబోయేవి జమిలి ఎన్నికలు... కేసీఆర్ జగన్ ఎటు వైపు ?

మొదటి పేజీ తరువాయి

అసలు 2019 నుంచే కేంద్రంలోని బీజేపీ ఆ దిశగా ఆలోచనలు చేస్తోంది. రెండోసారి అధికారంలోకి వచ్చిన తరువాత కూడా చివరి ఏడాది మాత్రమే బీజేపీ జమిలి ఎన్నికల మీద కార్యాచరణకు సిద్ధం అయింది. దాని సాధ్యాసాధ్యాలు మీద ఒక కమిటీని వేసి అధ్యయనం చేయిస్తోంది. ఈ కమిటీకి అధ్యక్షుడిగా మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ ని నియమించింది. ఆయన నాయకత్వంలో కమిటీ ఇప్పటికే ఆ దిశగా భేటీలు వేస్తూ కసరత్తు చేస్తోంది. ఇది ఒక కొలిక్కి వచ్చి 2029 నాటికి దేశంలో జమిలి ఎన్నికలు జరుగుతాయని అంటున్నారు. అంటే అసెంబ్లీలకు పార్లమెంట్ కి ఒకేసారి ఎన్నికలు అన్న మాట. ఆ విధంగా చూస్తే జాతీయ రాజకీయాల ప్రభావం ప్రాంతీయంగా పడుతుంది. అలాగే కూటముల మధ్యనే పోరుకు ఆస్కారం ఉంటుంది. జాతీయ స్థాయిలో 2019 కంటే 2024 ఎన్నికల్లో ఆ తరహా రాజకీయ పోరు కనిపించింది. దేశంలో కాంగ్రెస్ నాయకత్వంలోని ఇండియా కూటమి అలాగే బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ఉన్నాయి. దేశంలో యాభైకి పైగా పార్టీలు గుర్తింపు పొందినవి ఉంటే ఇందులో అరడజన్ కంటే తక్కువ పార్టీలే ఏ కూటమిలో లేకుండా ఉన్నవి కనిపిస్తున్నాయి. మిగిలిన పార్టీలు అన్నీ కూడా కూటములను ఎంచుకుని చేరిపోయినవే. ఏపీలో చూస్తే తెలుగుదేశం, జనసేన బీజేపీ కూటమి కట్టాయి. మరో వైపు వామపక్షాలు కాంగ్రెస్ జాతీయ స్థాయిలో ఇండియా కూటమిలో ఉన్నాయి. 2024లో కూడా ఆ పార్టీలు కలిసే ఏపీలో పోటీ చేశాయి. ఇక ఒంటరిగా పోటీ చేసింది వైసీపీ. ఘోర పరాజయం పాలు అయింది కూడా. ఇక వైసీపీ తన ఉనికిని బలంగా చాటుకోవాలనుకున్నా అలాగే 2029 ఎన్నికల్లో అధికారం దిశగా అడుగులు వేయాలన్నా కూడా ఏదో ఒక కూటమిలో చేరితేనే తప్ప సాధ్యపడక పోవచ్చు అని అంటున్నారు. ఎన్డీయే కూటమి చూస్తే టీడీపీ జనసేన వంటి ప్రాంతీయ పార్టీలతో ఉంది. ఆ రెండూ వైసీపీని తీవ్రంగా వ్యతిరేకించే పార్టీలు. పైగా అవి కూడా అధికారం కోసమే పోటీ చేసే పార్టీలు కాబట్టి ఎన్డీయేలో వైసీపీకి చోటు దక్కే చాన్సే లేదు. ఇక మిగిలింది ఇండియా కూటమి మాత్రమే. ఈ కూటమిలో వైసీపీ చేరితే ఏపీలో కాంగ్రెస్ వైసీపీ వామపక్షాలు కలిపి 2029 నాటికి బలమైన కూటమిగా మారుతాయి. అపుడు ఈ రెండు కూటముల మధ్య పోరు సాగితే ఎవరిది విజయం అన్నది కాలం నిర్ణయిస్తుంది. మరో వైపు చూస్తే కూటమిలో లేకుండా విడిగా వైసీపీ పోటీ చేస్తే జాతీయ రాజకీయాలు ప్రభావితం చేసే జమిలి ఎన్నికల్లో భారీ ఎత్తున నష్టపోవాల్సి ఉంటుంది అని అంటున్నారు. దాంతో ఇప్పటి నుంచే వైసీపీ అధినాయకత్వం ఆ దిశగా ఆలోచించాలని అంటున్నారు. ఇక తెలంగాణలో చూసుకుంటే కేసీఆర్ ఆధ్వర్యంలోని బీఆర్ఎస్ కూడా ఏ కూటమిలోనూ లేదు. పైగా ఏపీలో జగన్ కి ఉన్న వెసులుబాటు కూడా కేసీఆర్ కి లేదు. ఎందుకంటే బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే కూటమిలో చేరినా బీజేపీ తెలంగాణ లో అధికారాన్ని ఆశిస్తుంది. అలాగే కాంగ్రెస్ ఉన్న ఇండియా కూటమిలో చేరినా కూడా తెలంగాణాలో అధికారం మీద ఆశలు వదులుకోవాల్సి ఉంటుంది. ఏపీతో పోల్చితే బీజేపీ కాంగ్రెస్ తెలంగాణాలో బలమైన పార్టీలుగా ఉన్నాయి. అవి పొత్తు పార్టీలుగా ఉంటూ జూనియర్ పార్టనర్స్ గా ఉండడానికి వీలు ఉండదు. సో కేసీఆర్ కి ఈ ఇబ్బంది ఉంది. అయితే సీట్ల సర్దుబాటు చేసుకుని చెరి సగం అధికారం పంచుకోవడం కేంద్రంలో అధికారంలో వాటా తీసుకోవడం ద్వారా ఈ సమస్యను పరిష్కరించుకోవచ్చు. అలా చూస్తే కనుక కేసీఆర్ ఎన్డీయేలో చేరుతారా లేక ఇండియా కూటమిలో చేరుతారా అన్నది చర్చగా ఉంది. దేనిలోనూ చేరకుండా ఒంటరిగా పోటీ చేస్తే జమిలి ఎన్నికల నేపథ్యంలో రెండు బలమైన కూటముల మధ్య పోరులో మరోసారి బీఆర్ ఎస్ రాజకీయంగా తీవ్ర నష్టాన్ని చూడాల్సి ఉండొచ్చు అని అంటున్నారు. మొత్తానికి రెండు పార్టీలు రెండే కూటములు అన్న లెక్కల కోసమే బీజేపీ కోరి మరీ జమిలి ఎన్నికలను తీసుకుని వస్తోందని అంటున్నారు. ఏ విధంగా చూసినా అది ప్రాంతీయ పార్టీల అస్తిత్వానికి ముప్పుగానే ఉంటుంది.

పీఎం ఆవాస్ యోజన-పట్టణ పథకం కింద
ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలు

అమరావతి : ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణ) 2.0 పథకం కింద కొత్తగా ఎంపికైన లబ్దిదారులు ఇకపై ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షల మొత్తాన్ని పొందనున్నారు. కేంద్రం రూ.2.50 లక్షలు అందించనుండగా రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా కచ్చితంగా మరో రూ.1.50 లక్షలు ఇవ్వాలని మోదీ సర్కారు స్పష్టం చేసింది. ఈ మేరకు 2024-25 కాలంలో అమలు కానున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణ) 2.0 పథకం మార్గదర్శకాలను కేంద్రం సవరించింది. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకానికి తమ వాటా నిధుల్ని కేటాయించాల్సిందేనని కేంద్రం క్లారిటీ ఇచ్చింది. ఇందుకు సంబంధించిన ముసాయిదా మార్గదర్శకాలను ఎన్నికల ముందే అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకూ పంపింది. పేదల ఇళ్ల పథకంలో భాగంగా ఇళ్ల నిర్మాణంలో జాప్యాన్ని పరిశీలించేందుకు ఎన్నికల ముందు కేంద్ర ప్రభుత్వం తన ప్రతినిధుల బృందాన్ని పరిశీలనకు పంపించింది. నివేదికను అందుకున్న అనంతరం ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణ) 2.0 పథకం మార్గదర్శకాల్లో మార్పులు చేసింది. సాంకేతికతను ఉపయోగించి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే నిర్మాణాలకు కేంద్రం అదనపు సహకారం కూడా అందించనుంది. సవరించిన మార్గదర్శకాలకే కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపే సూచనలు ఉన్నట్టు అధికార వర్గాలు చెబుతున్నాయి. గృహనిర్మాణంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇవాళ (సోమవారం) నిర్వహించనున్న సమీక్షలో అధికారులు ఇదే విషయాన్ని చెప్పనున్నారని తెలుస్తోంది.

3 కోట్ల ఇళ్ల నిర్మాణం లక్ష్యం..

ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణ) 2.0 పథకం కింద 2024-25 కాలంలో దేశవ్యాప్తంగా 3 కోట్ల ఇళ్లు నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. రాష్ట్రంలోని పట్టణాభివృద్ధి సంస్థల పరిధిలో నివసించే పేదలకు ఈ పథకం వర్తిస్తుంది. ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే మొత్తం 23 పట్టణాభివృద్ధి సంస్థలు ఉన్నాయి. ఈ పథకానికి అర్హులయ్యేవారు ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షల నగదుతో పాటు ఉపాధి హామీ పథకం కింద అదనంగా రూ.30 వేల మొత్తం అందనుంది. కాగా వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ పథకాన్ని ఆంధ్రప్రదేశ్‌లో సక్రమంగా అమలు చేయలేదని కేంద్రం విమర్శించిన విషయం తెలిసిందే.

పదవుల కోసం చంద్రబాబు,
రాజశేఖరరెడ్డిలకు ఊడిగం చేసింది మీరు!

మొదటి పేజీ తరువాయి

అని బీఆర్ఎస్ నాయకులను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కానీ తాను మాత్రం టీడీపీలో ఉండి కూడా తెలంగాణకు జరిగిన అన్యాయంపై మాట్లాడానని చెప్పారు. గత ప్రభుత్వం తనను జైలుకు పంపినా భయపడలేదని... నిలబడి కొట్లాడానన్నారు. వాళ్లు అబద్దాలు మానకపోతే తాను నిజాలు చెప్పడం ఆపేది లేదన్నారు. అసెంబ్లీలో విద్యుత్ అంశంపై వాడివేడిగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... విద్యుత్ అంశంలో కమిషన్‌ను రద్దుచేయాలని బీఆర్ఎస్ సుప్రీంకోర్టుకు వెళ్లిందని, కానీ విచారణను ఎదుర్కోవాల్సిందేనని న్యాయస్థానం చెప్పిందన్నారు. కమిషన్‌ను రద్దు చేయడం కుదరదని తేల్చి చెప్పిందన్నారు. చైర్మన్ ప్రెస్ మీట్ నిర్వహించారనే అభ్యంతరంపై కోర్టు తమను అడిగిందన్నారు. చైర్మన్‌ను మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సుముఖంగా ఉందా? అని సుప్రీంకోర్టు తమను అడిగిందన్నారు. చైర్మన్‌ను మార్చేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని చెప్పామన్నారు. కమిషన్‌ను రద్దు చేయాలన్న వారి విజ్ఞప్తిని కోర్టు తిరస్కరించిందన్నారు. భద్రాద్రి పవర్ ప్లాంట్‌ను రెండేళ్లలో పూర్తి చేస్తామని ఒప్పందం చేసుకున్నప్పటికీ ఏడేళ్లు పడుతోందని విమర్శించారు. యాదాద్రి పవర్ ప్రాజెక్టును 2021లో పూర్తి చేస్తామని ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. కానీ అది ఇప్పటికీ పూర్తి కాలేదని విమర్శించారు. ఈ ప్రాజెక్టు పూర్తి కావడానికి మరో రెండేళ్లు పడుతుందన్నారు. యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్రాజెక్టుల్లో అవినీతిని తేల్చడానికే తాము కమిషన్‌ను వేశామన్నారు.

ఎన్డీఏ సర్కార్‌తో అదానీ,
అంబానీలకే ప్రయోజనం

మొద

పెద్దాపూర్ గురుకుల పాఠశాలను సందర్శించిన కొమిరెడ్డి కరంచంద్

మెట్ పల్లి,(గౌతమ్ న్యూస్): ఇటీవల పెద్దాపూర్ గురుకుల పాఠశాలో ఫీట్స్ తో విద్యార్థి మృతి మరియు ఇద్దరు విద్యార్థులు పాము కాటుకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సందర్భంగా సుప్రీమ్ కోర్ట్ అడ్వకేట్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ సోమవారం పెద్దాపూర్ గురుకుల పాఠశాలను సందర్శించారు. సిబ్బందితో, విద్యార్థులతో మాట్లాడి, ఘటనకు సంబందించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. చరవాణిలో జిల్లా కలెక్టర్ తో గురుకుల పాఠశాలలో జరిగిన ఘటనపై చర్చించి, మృతిచెందిన విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వపరంగా కంపెన్సేషన్ అందించాలని కోరారు. అలాగే గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సరియైన మౌలిక వసతులు కల్పించాలని కోరగా, కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. తదనంతరం, పాముకాటుకు గురైన ఇద్దరు విద్యార్థులు హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నవారి ఆరోగ్య విషయాలను నిమ్స్ డైరక్టర్ కి ఫోన్ ద్వారా మాట్లాడి, వారికి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. అందుకు వారు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్, న్యాయవాది సురభి అశోక్, రయిస్. కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నందిగామ మండల్ రంగాపూర్ గ్రామపంచాయతీలో జోరుగా బోనాల సందడి నెలకొంది

శంషాబాద్ (గౌతమ్ న్యూస్): నందిగామ మండల్ రంగాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని జోరుగా బోనాల సందడి నెలకొంది (గ్రామ పెద్దలు) ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల ఉత్సవాలు బోనాలు పండుగ అనగానే తెలంగాణ ప్రాంత ప్రజలు మనుషులు పులకరిస్తాయి పురాణాలు చరిత్రక సంఘటనలతో సంబంధం లేకుండా ఆయా ప్రాంతాల ప్రజలు బందు మిత్రులు కుటుంబంలో కలసి మెలసి ఈ పండుగ జరుపుకుంటారని బోనాలు పండుగ కార్యక్రమం తో గ్రామ దేవతల చల్లని ఆశీస్సులు గ్రామ ప్రజలకు ఉండాలని గ్రామ దేవతలను పూజిస్తారు గ్రామీణ బు వాతావరణం లో నివసించే కుటుంబాలలో బంధాలను అనుబంధాలను పెంపొందించేదే బోనాల పండుగ జరుపుకుంటారు ఈ కార్యక్రమంలో మాజీ (ఎం పీ టీ సీ) నవ పేట శ్రీనివాస్ గౌడ్ ఇంద్రమ్మ కుటుంబ సభ్యులు.

ఘనంగా సింగరేణి చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం జన్మదిన వేడుకలు

సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ అంతోటి నాగేశ్వరరావు.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ నందు సింగరేణి చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం ఐఆర్ఎస్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించిన సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ అంతోటి నాగేశ్వరరావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదట కొత్తగూడెంలోని కారుకొండ రామవరం గ్రామంలో శ్రీ గంధం చెట్లను నాటి కేక్ కట్ చేసి అనంతరం సింగరేణి కొత్తగూడెం హెడ్ ఆఫీస్ నందు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సింగరేణి చైర్మన్ బలరాం కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఎన్నో కొత్త పథకాలను ప్రవేశ పెడుతూ సింగరేణి తల్లిని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని అదేవిధంగా పర్యావరణ పరిరక్షణ కొరకు సింగరేణిల ప్రాంతాలలో తాను ఒక్కడే సుమారు 18 వేల మొక్కలను నాటి "ట్రీ మ్యాన్ ఆఫ్ తెలంగాణ" అవార్డు పొందిన మహనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కంచర్ల చంద్రశేఖర రావు, కోనేరు చిన్ని, మధుసూదన్ రావు ,బాలశౌరి, ఎం ఏ రజాక్, సింగరేణి జిఎం పర్సనల్, ఐ ఆర్ – ఆర్ సి దీక్షితులు,సింగరేణి లైజన్ ఆఫీసర్లు మాల కొండయ్య, కలవల చంద్రశేఖర్, రిటైర్డ్ డిప్యూటీ జీఎం పర్సనల్ అందే ఆనందరావు, కొదుమపాక రాజేంద్రప్రసాద్, ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు జిమిడి మల్లేష్ , మోరే రమేష్, బందెల విజేందర్ , మోరే భాస్కర్ , అంతోటీ పాల్, మైల రాజేశ్వరరావు, గోనే శ్రీకాంత్, జె శ్రీనివాస్ ఎం వెంకట్రెడ్డి సామంతుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగించే ఆకతాయిల పట్ల కఠినంగా వ్యవహరించాలి

కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్.

బ.భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ కొత్తగూడెం టూ టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో నమోదైన పలు కేసులు వివరాలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు.సామాన్య ప్రజానికానికి ఇబ్బందులు కలిగే విధంగా ప్రవర్తించే ఆకతాయిల పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు.నిత్యం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తూ మద్యం సేవించి వాహనాలను నడిపే వాహనదారులపై చర్యలు తీసుకోవాలని తెలిపారు.బ్లూ కోల్ట్స్,పెట్రోలింగ్ వాహనాలతో నిత్యం రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.అనంతరం సిబ్బంది సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,టూటౌన్ సీఐ రమేష్ , ఎస్సై సెల్వ రాజు, పోలీస్ సిబ్బంది మహేష్ ,రాజా, లాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళగా పుట్టడమే నేరమా!! పురిటి నొప్పులు , సిజరిన్ ఆపరేషన్లు, ఈ సమాజానికి మేము దౌర్భాగ్యులమా!! డాక్టర్ల నిర్లక్ష్యం వల్ల నిండు గర్భవతి ఆవేదన!! గర్భిణీ స్త్రీ మరణం ధర 4 లక్షలు

అమ్మ నీకు వందనాలు ,!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): ఈ దేశం ఈ రాష్ట్రం డిజిటల్ ఇండియా బంగారు తెలంగాణ బంగారు భవిష్యత్తు రకరకాల విజన్ పేరుతోనా పాలక ప్రభుత్వాలు పబ్బం కడుక్కోవడం తప్ప ఈ రాష్ట్రంలో వినబడ తెలంగాణలో ఆరోగ్యశ్రీ పథకం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలు ఎక్కడ అమలవుతున్నాయని సంగతి ఎందుకు నిదర్శనం, వనపర్తి జిల్లా పరిధిలోని పెబ్బేరు మండల పరిధిలోని నాగసానిపల్లి గ్రామానికి చెందిన పుష్పలత వయసు 20 సంవత్సరాలు నిండు గర్భవతి మొట్టమొదటి కాన్పు పెబ్బేరు మండల కేంద్రంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో ఆమెకు వైద్యుల నిర్లక్ష్యం వల్ల ఆమె ఈరోజు కన్నుమూసి తన ప్రాణాన్ని ఈ దేశానికి తెలంగాణ ప్రభుత్వానికి అంకితం చేసింది, ఇది కాదంటారా,! ఒక్కసారి ఆలోచించండి కటిక దారిద్రంతో పేద ప్రజలు వైద్యం ,విద్య ,ఆరోగ్యం, వ్యవసాయం, ప్రధానంగా వీటిపై ఆధారపడి జీవిస్తున్నారు, ఇలాంటి సామాన్య ప్రజల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వార్షిక బడ్జెట్లో నిధులు కేటాయించినప్పటికీ మొక్కుబడిగా ఆ నిధులు దారి మళ్లిస్తూ ఆచరణలో అమలు చేయకపోవడం వల్లనే ప్రభుత్వ ఆసుపత్రులు డాక్టర్లు పేద ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించకపోతున్నారని, అందుకే ప్రజలు కాయే కష్టం చేసుకుని ప్రైవేట్ ఆస్పత్రుల్లో లక్షల రూపాయల డబ్బులు ఖర్చు పెట్టుకున్నా కూడా తమ ప్రాణాలు గాలికి పోతున్నా కూడా ఎందుకు ఈ ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని, పెబ్బేర్ ఆస్పత్రిలో మరణించిన నాగసర్ని పల్లి గ్రామానికి చెందిన పుష్పలత ప్రభుత్వం ప్రశ్నిస్తుంది, దీనికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమాధానం చెప్పాలి, ఇంత అన్యాయం జరిగిన కూడా పోలీసులు ,జర్నలిస్టులు తనకు ధరిని అన్యాయంపై న్యాయం చేయకుండా అన్యాయం చేస్తూ బెదిరిస్తూ నా శవాని వెంటనే నా గ్రామంలో దాన సంస్కారాలు చేయాలని పోలీసులు డిమాండ్ చేయడం ఎంతవరకు సమంజసం చివరకు ఎంతోమంది వచ్చినప్పటికీ నా శవం పైన నాలుగు లక్షల వేలం కట్టిస్తూ పోలీసులు ప్రజాప్రతినిధులు ,జర్నలిస్టులు నాకు అన్యాయం చేశారని ఆమె ఇప్పటికీ కూడా అనంత లోకాలకు ఒక ముందే తన ఆత్మలో ఉన్న విశ్వాసాన్ని తన బాధను ఈ సమాజానికి తృణపాయంగా వదిలి పెడుతున్నానని ప్రకటించింది, పేద ప్రజలు ఆరోగ్య వైద్య సేవల కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టకుండా ప్రైవేట్ ఆస్పత్రిలో భషయ్య కార్పొరేట్ ఆసుపత్రిలో అన్ని రకాల చికిత్సలు పొందాలని ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం 5 లక్షల వరకు ఉన్న పరిమితిని 10 లక్షల పెంచిన కూడా అందులో ప్రధానంగా గర్భిణీ స్త్రీల కోసం సిజరిన్ ఆపరేషన్, ఎందుకు పెట్టలేదని ఒకవేళ పెట్టినట్టు ఉంటే నా ప్రాణం ఎందుకు పోతుందని ఆమె ప్రశ్నిస్తుంది, ప్రజలను మాయమాటలకు గురిచేసి 10 లక్షల రూపాయల రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేట్ ఆస్పత్రులకు సకాలంలో డబ్బులు చెల్లించకపోవడం ప్రభుత్వం సూచించిన పరీక్షలు ఆపరేషన్లు, ప్రైవేట్ ఆస్పత్రిలో పేద ప్రజలకు దొరకపోవడం ఇదే నిదర్శనం, ఎవరు చనిపోయిన వనపర్తి నియోజకవర్గం లో ప్రతిక్షణం లో ఎమ్మెల్యే మేఘా రెడ్డి 5వేల నుంచి పదివేల వరకు ఆర్థిక సాయం అందించి మొక్కుబడిగా చేతులు దులుపుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి, ఎమ్మెల్యేకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే వనపర్తి జిల్లాలో,వనపర్తి నియోజకవర్గం లో ప్రైవేట్ ఆస్పత్రిలో జరుగుతున్న నిలువు దోపిడి పైన ఎందుకు శ్రద్ధ పెట్టలేదని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు, ప్రజలు అమాయకులు కారు అందుకే గత టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని కుప్పకూతుర సంగతి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దలు ఎమ్మెల్యేలు ,మంత్రులు ,ఎంపీలు గుర్తుపెట్టుకోవాలని ప్రజలు ఈ సందర్భంగా సూచిస్తున్నారు, పెబ్బేర్ ప్రైవేట్ ఆస్పత్రిలో 20 సంవత్సరాల మొట్టమొదటి కాన్పు కల్లారా చూడకముందే తన పుట్టిన బిడ్డను వదిలిపెట్టి ఈ ప్రభుత్వానికి దేశానికి చేస్తున్నట్లు ఆమె కుటుంబ సభ్యులు రోదనలతో ఆక్రతంతో ఆవేశంతో బోరున విలపించి అంకితం చేశారు, ఆడపిల్లగా పుట్టడమే నేరంగా నాకు జరిగిన అన్యాయం మరొక ఆడపిల్లకు జరగవద్దని మృతురాలు చనిపోయినప్పటికీ తన ఆత్మను ఈ ప్రపంచానికి దేశానికి సందేశం పంపించారు, ఏమి తెలియని యాదవ కుటుంబంలో జన్మించిన పుష్పలత మరణం పట్ల యాదవ కుల సంఘాలు, బీసీ కుల సంఘాలు, ఎవ్వరు కూడా పట్టించుకోవడంలేదని ఆమె కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తీవ్ర ఆవేదనలో ఆవేశంలో వణికి పోతున్నారు, ఇలాంటి సంఘటనలు ఈ రాష్ట్రంలో ఇప్పటికి ఎన్నో జరిగిన కూడా వనపర్తి జిల్లాల్లో కూడా ఎన్నో జరిన కూడా సంబంధిత వైద్యశాఖ అధికారులు, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ప్రజా సంఘాల నాయకులు, అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు, ఎక్కడ ఉన్నారని మరణించిన గర్భవతి ప్రశ్నిస్తుంది, దీనికి సమాధానం చెప్పాలి, అనవసరమైన విషయాల పట్ల పార్టీల నాయకులు ప్రతిపక్ష పార్టీల నాయకులు, వామపక్ష పార్టీల నాయకులు ,ప్రజాసంఘాల నాయకులు, మహిళా సంఘాల నాయకులు ఏం చేస్తున్నారని దీనికి సమాజానికి సమాధానం చెప్పాలి, ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని మహిళల పట్ల, గర్భిణీ స్త్రీల పట్ల మహిళల వేధింపుల పట్ల, ఎన్నో చట్టాలు వచ్చినా కూడా ఆ చట్టాలు చుట్టాలుగా మారిపోతున్నాయని పదేపదే విమర్శలు వస్తున్నాయి, ఇలాంటి సంఘటనలు జరగకుండా భవిష్యత్తులో కట్టుదితమైన చర్యలు తీసుకుంటామని బోగస్ ప్రసంగాలు, ఊక దంపుడు ప్రచారం మానుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు, మరణించిన నిండు గర్భవతి పుష్పలత కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే, వెంటనే 20 లక్షల రూపాయలు ఆర్థిక సాయం చేసే ఆదుకోవాలని ఆ మండల ప్రజలు జిల్లా ప్రజలు డిమాండ్ చేస్తున్నారు,

గౌడ్ అన్నలకు విజ్ఞప్తి ... జయంతి వేడుకలు వస్తున్న సందర్భంగా నా ముసుగులు తొలగించండి!!

ఆగస్టు 11న సర్దార్ పాపన్న జయంతి వేడుకలు!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): బహుజన వీరుడు బహుజన చక్రవర్తి తెలంగాణ చత్రపతి శివాజీగా బహుజన నాయకునిగా గోల్కొండ కోటపై బహుజన జండా ఎగరవేసి 20 కోటలను స్వాధీనం చేసుకున్న గొప్ప మహానీయుడు సర్దార్ సర్వాయి పాపన్న 374 జయంతి వేడుకలు ఆగస్టు 11 నుంచి 18 వరకు జరుగుతున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాలకు ముసుగును వెంటనే తొలగించి జయంతి వేడకలకు ముస్తాబు చేయాలని ఘనంగా వైభవంగా జయంతి వేడుకలు నిర్వహించి బహుజనుల ఆత్మగౌరవాణి కాపాడుకోవాలని స్వర్గీయ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ యావత్ రాష్ట్ర గౌడ సంఘం నాయకులకు కుల సంఘాల నాయకులకు బహుజనలకు పిలుపునిచ్చారు, ఇప్పటివరకు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాలను పలుచోట్ల ఏర్పాటు చేసినప్పటికీ కొన్నిచోట్ల మాత్రమే ప్రారంభోత్సవాలు చేశారని చాలాచోట్ల ఇప్పటికి సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాలకు ముసుగు తొలగించి విగ్రహాలను ప్రారంభోత్సవం చేయకపోవడం పట్ల పలువురు గౌడ సోదరులు బహుజనలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, వనపర్తి జిల్లా కేంద్రంలో నాడి రోడ్డుపైన

పాలిటెక్నిక్ కళాశాల ముందు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసి సంవత్సరం కాలం గడిచిన కూడా ఇప్పటికీ ప్రారంభోత్సవానికి నోచుకోలేదు అంతేకాక వనపర్తి జిల్లా పరిధిలోని గోపాల్పేట మండల పరిధిలోని తాడిపత్రి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ముసుగుతో మూలుగుతుంది, అయినా గౌడ కుల సంఘాల నాయకులు ప్రగాఢబలు చెప్పడం తప్ప ప్రయోజనం శూన్యమని విమర్శలు వస్తున్నాయి, సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం పేరుతో నా బహుజనుల ఆత్మ గౌరవానికి దెబ్బ తీసే విధంగా గౌడ సోదరులకు ముఖ్యంగా గీతా కార్మికులకు ఆత్మ గౌరవాన్ని అగ్రవర్ణాల చేతుల్లో తాకట్టు పెట్టి బానిసలుగా తొత్తులుగా పనిచేస్తున్నారని చందాలు వసూలు చేసుకొని తమ ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెడుతున్నారని ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న ప్రధాన అనుచరులు ఆత్మగౌర పరిశీలకులు గౌడ కుటుంబంలో జన్మించిన అనేకమంది కుటుంబాలు విమర్శలమైన విమర్శలు గుప్పిస్తున్నారు, నిజం నవాబులను తిరుగుబాటు చేసి రాచరిక వ్యవస్థను జమీందార్ ,జాకిర్దారుల, అరాచక పాలన సహించలేక కడుపు మండి కత్తి పట్టి పోరాడిన వీరుడుగా సర్దార్ సర్వాయి పాపన్నకు ఎంతో పేరు ఉంది, కానీ పేరు గొప్ప తీరు దిబ్బ అని చిన్నంగా గొప్ప బహుజన నాయకులు విలువలు ఆశయాలను, ఆదేశాలను, సిద్ధాంతాలకు తిలోదకాలు ఇచ్చి అడ్డ నామం పెడుతున్నారని విమర్శలు ఇప్పటికి ఉన్నాయి, దళిత బహుజనుల సంక్షేమం కోసం వారందరూ కూడా ఏకమైనాడే పోరాటం చేసి నాటే రాజ్యాధికారం సాధ్యమవుతుందని 361 సంవత్సరం క్రితం గోల్కొండ కోట పైన జెండా ఎగరవేసిన గొప్ప భవజన నాయకునిగా సర్దార్ సర్వాయి పాపన్నకు ఎన్నలేని పేరు ఉంది, కానీ ఆయన చరిత్ర తెలవకపోయినా తెలుసుకొని అవసరాల కోసం స్వార్థ ప్రయోజనాల కోసం ,రాజకీయ లబ్ధి కోసం కుటుంబాలను గడుపుకోవడానికి పని చేస్తున్నారని విమర్శలు ఇప్పటికి కూడా అనేకమంది గౌడ కుటుంబంలోని గౌడ కులస్తులు బహుజనులు ఆరోపిస్తున్నారు, ఇప్పటికైనా బహుజన నాయకుడు గౌడ కులస్తులకు ధైర్యం నింపిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న 374 వ జయంతి వేడుకల సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోనే కాక వనపర్తి ,నగర్ కర్నూల్, గద్వాల, నారాయణపేట, మహబూబ్నగర్, తో పాటు మిగతా జిల్లాల్లో కూడా ఆయన విగ్రహాలను వెంటనే భారీ ఎత్తున ఆవిష్కరించి ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి ఈ దేశ ప్రజలకు ఈ రాష్ట్ర ప్రజలకు ఒక సందేశాన్ని కల్పించినప్పుడే గౌడ కులస్తులను ,గౌడ సంఘాలను, నమ్ముతామని బహుజనులు గౌడ కులస్తులు కంకణం కట్టుకొని శపథం చేస్తున్నారు, ఏమి జరుగుతుందో ఆగస్టు వచ్చేనెల 11 వ తారీకు నుంచి ప్రారంభమవుతున్న జయంతి వేడుకలను నిర్వహించేందుకు వెంటనే ఆయన విగ్రహాలను ప్రారంభోత్సవాలు



చేయాలని గతంలో ఆయన విగ్రహాల కోసం కృషిచేసిన గౌడ కులస్తులు ఎక్కడ ఉన్నా ప్రజల ముందు, బహుజనులు, గౌడ కులస్తులు కోరుతున్నారు,

త్వరలోనే విగ్రహావిష్కరణ

సర్దార్ పాపన్న ఆశయాలకు కట్టుబడతాం!! మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ముందు ఏర్పాటుచేసిన బహుజన వీరుడు గోల్కొండ కోటను జయించిన బహుజన నాయకుడు గౌడ సంఘానికి ప్రతిరూపకంగా నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని త్వరలోనే ఆవిష్కరిస్తామని వనపర్తి జిల్లా గౌడ సంఘం నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు శ్రీనివాస్ గౌడ్ , గౌతమ్ న్యూస్ దినపత్రిక ప్రతినిధికి తెలియజేశారు, గత కొన్ని సంవత్సరాల నుంచి సర్వాయి పాపన్న విగ్రహాలను ఈ రాష్ట్రంలో ఈ జిల్లాలో అనేక చోట్ల ఏర్పాటు చేసినప్పటికీ ప్రారంభోత్సవాలకు నోచుకోలేదని ఈ విషయం పైన గౌతమ్ న్యూస్ దినపత్రిక తెలంగాణ రాష్ట్ర నెట్వర్క్ ఇన్చార్జి పదేపదే వార్త కథనం ద్వారా గౌడ కులస్తులను బహుజనులను ఏకం చేయడంలో ఆయన స్పందిస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు, సర్దార్ సర్వాయి పాపన్న చేసిన త్యాగాలను కృషిని ఎప్పటికీ మరువజాలమని ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు, ఏదేమైనప్పటికీ వచ్చే నెలలో ఆయన జయంతి వేడుకలు సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు అన్ని ఏర్పాట్లను ఇప్పటినుంచి పూర్తి చేస్తున్నామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు, ఈ విషయం పట్ల వనపర్తి జిల్లాలోని కాక ఇతర జిల్లా లోని గౌడ సోదరులు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాలను ఆయన జయంతి రోజు ఆవిష్కరించే విధంగా ఇప్పటినుంచే తాగిన ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు, వనపర్తి లో ఏర్పాటు చేసిన విగ్రహం భారీ ఎత్తున ఆవిష్కరించేందుకు కృషి చేస్తున్నామని అందరిలో ఉన్న అనుమానాలను నివృత్తి చేస్తామని ఆయన ఈ సందర్భంగా అన్నారు,

వన ప్రేమికుడికి జన్మదిన శుభాకాంక్షలు-జి.యం

టేకులపల్లి (గౌతమ్ న్యూస్): ఈరోజు టేకులపల్లి హైటెక్ కాలనీ నందు సింగరేణి సంస్థ చైర్మన్–మ్యానేజింగ్ డైరెక్టర్ యాన్.బలరాం,ఐ.ఆర్.యస్ జన్మదిన సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాన్.బలరాం,ఐ.ఆర్.యస్ సింగరేణి సంస్థ సి–యండి గా బాధ్యతలు తీసుకున్న తరువాత వారు బొగ్గు ఉత్పత్తిలో మరియు ఉత్పాదక, రవాణా లో గత ఆర్థిక సంవత్సరం 70 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని చేదించుటలో వారి కృషి ఎంతో ఉందని, సింగరేణి సంస్థను అభివృధిపధంలో నడిపిస్తూ అధికారుల మరియు ఉద్యోగుల మన్ననలు పొందుతూ సింగరేణి సంస్థ ను దేశంలోనే ప్రధమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తూ మరోవైపు కార్మికులకు సంక్షేమంకు పెద్దపిట వేస్తూన్న మన సంస్థ గౌరవ సి–యండి యాన్.బలరాం గారు, రెగ్యులర్ కార్మికుల మరియు ఒప్పంద కార్మికుల కుటుంబాలకు బ్యాంకు అధికారులతో మాట్లాడి నూతన ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నరని, అదే విధంగా వారికీ పర్యావరణం పై ఎంతో మక్కువ ఉన్న వ్యక్తి వారు సుమారుగా 19 వేల మొక్కలను స్వయంగా నాటారని, వారిని ట్రీ మాన్ అఫ్ తెలంగాణా అని పిలుస్తారని, వారి జన్మదినం సందర్భంగా ఈ మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని వారికీ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి వారు మొక్కలు నాటి కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సౌరబ్ సుమన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ శివ శంకర్, ఎజియం(ఫారెస్ట్రీ) హరినారాయణ, డి.వై.పి.యం కృష్ణ, వెంకటేశ్వర్లు, గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘం ఉపా అధ్యక్షుడు జె.వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు ఇతర అధికారులు మరియు ఉద్యోగులు పాల్గొన్నారు.

ఏక్తవా పబ్లిక్ స్కూల్ ఇన్వెస్టిటూర్ వేడుకలో

శాసనసభ్యులు శ్రీమతి తంగిరాల సౌమ్య

నందిగామ **(గౌతమ్ న్యూస్):** సోమవారం నాడు కంచికచర్ల – జుజ్జురు రోడ్డు నందు ఏక్తవా పబ్లిక్ స్కూల్ ఇన్వెస్టిటూర్ వేడుకలో స్థానిక ఎన్డీయే కూటమి నేతలతో కలిసి పాల్గొన్న శాసనసభ్యులు శ్రీమతి తంగిరాల సౌమ్య. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల్లలో ప్రమాణాలు విద్యార్థుల్లో పరిణతిని పెంచే విధంగా ఎన్డీయే ప్రభుత్వం ఉంటుంది అని గౌరవ మంత్రి వర్యులు శ్రీ నారా లోకేష్ గత ప్రభుత్వంలో విద్య శాఖలో జరిగిన అవకతవకలు,తప్పులను అన్నింటిని ప్రక్షాళన చేసి మెరుగైన విలువలతో కూడిన సంస్కరణలు తీసుకొచ్చే దిశగా అయన పని చేస్తున్నారని తెలియజేస్తూ ఏక్తవా పబ్లిక్ స్కూల్ యాజమాన్యానికి మరియు సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేసారు

యన్టీఆర్ జిల్లా నందిగామ మాజీ హోమ్ మినిస్టర్ వసంత నాగేశ్వరరావు వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన జర్నలిస్ట్ సీతారాం

నందిగామ**(గౌతమ్ న్యూస్):** ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం ఐతవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ హోమ్ మినిస్టర్ వసంత నాగేశ్వరరావు వారికి 78 వ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ఉమ్మడి కృష్ణాజిల్లా జర్నలిస్ట్ గాడిపర్తి సీతారామారావు

సింగరేణి భవన్ లో తన పుట్టినరోజు పురస్కరించుకొని మొక్కను నాటిన

సింగరేణి చైర్మన్ – మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ .బలరాం ఐఆర్ఎస్.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్):** హైదరాబాదు లో తన పుట్టిన రోజు సందర్భంగా సింగరేణి భవన్ లో మొక్కను నాటిన చైర్మన్ – మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ సింగరేణి భవన్, జులై 29, 2024 పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో అందరూ ఉత్సాహంగా పాలుపంచుకోవాలని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ పిలుపునిచ్చారు. సోమవారం తన పుట్టిన రోజును పురస్కరించుకొని సింగరేణి భవన్ లో ఆయన మొక్కను నాటారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ.. ఉద్యోగులు కూడా తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి పర్యావరణాన్ని సంరక్షించడాన్ని యజ్ఞంగా స్వీకరించాలని ఉద్యోగులను, కార్మికులను ఆయన కోరారు.

శిక్ష సప్తాహ్ కార్యక్రమం లో పోల్గున్నా గ్రామ టీడీపి అధ్యక్షులు గాడిపర్తి శ్రీనివాసరావు

నందిగామ **(గౌతమ్ న్యూస్):** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గౌరవనీయులు నారా లోకేష్ ఆదేశాలు అనుసరించి ఈ రోజు మన గోళ్లమూడి గ్రామం లో ఉన్నటువంటి మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల లో శిక్ష సప్తాహ్ అనగా అతిథి భోజనం కార్యక్రమం లో పోల్గున్నా గ్రామ టీడీపి అధ్యక్షులు గాడిపర్తి శ్రీనివాసరావు ఈ కార్యక్రమం లో విద్యార్థిని విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడారు మీ యొక్క ఉన్నత మైన

బంగారు భవిష్యత్తు కు గట్టి పునాది పాఠశాల స్థాయి చదువు ముఖ్యమైనది అని తెలియజేశారు. ఈ పాఠశాల లో మీరు చదువుకోని, ఐఏఎస్ , ఐపీస్ ఐఐటి వంటి ఉన్నతమైన స్థాయి లో ఉండాలి అని విద్యార్థుల కు తెలియజేశారు పాఠశాల లో సాయంత్రం 7,8తరగతులు కు స్టడీ ఓవర్ కండక్ట్ చేయాలి అని ప్రధాన ఉపాధ్యాయులు కు సూచించారు. అనంతరం విద్యార్థుల మరియు ఉపాధ్యాయులు తో కలిసి భోజనం చేశారు. ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి విద్యార్థులకు భోజనం నిమిత్తం శ్రీనివాసరావు ధాత్రుత్వం అందించారు అని విద్యార్థుల కు తెలియజేశారు. గాడిపర్తి అనే ఇంటి పేరు లోనే సేవాదృక్పథం ఉంది అని తెలియజేశారు

మున్రేడు వాగు రెండవ వంతెన వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కలెక్టర్ కి వివరించిన

శ్రీనగర్ కాలనీ మాజీ ఉపసర్పంచ్ లగడపాటి రమేష్.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్సి **(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని మున్రేడువాగు రెండవ వంతెన నిర్మాణం వల్ల ప్రశాంత్ నగర్ , శ్రీనగర్ గ్రామ పంచాయతీల ప్రజలు , పాఠశాలలకు వచ్చే విద్యార్థులు దేవాలయాలకు వచ్చే భక్తులు పడుతున్న ఇబ్బందులను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన శ్రీనగర్ కాలనీ మాజీ ఉపసర్పంచ్, లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం కార్యదర్శి లగడపాటి రమేష్ చంద్. వెంటనే స్పందించిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జాతీయ రహదారుల అధికారులకు త్వరలో సర్వీస్ రోడ్డు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

సెంట్రలైజ్డ్ కిచెన్ విధానంతో వంట కార్మికుల పొట్టలు కొట్టే విధానాన్ని విరమించుకోవాలి

ఈ నెల 31వ తేదీన చలో హైధరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కంచర్ల జములయ్య నరాటి ప్రసాద్.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి హరే రామ హరే కృష్ణ సంస్థ ప్రతినిధులతో చర్చించి, సెంట్రలైజ్డ్ కిచెన్ విధానంతో, కొడంగల్ ప్రాంతంలో పైలెట్ ప్రాజెక్టుగా విధ్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తామని చెప్పడం వల్ల, రాష్ట్రంలో 5400,వేల పాఠశాల వంట కార్మికుల జీవితాలపై దెబ్బ కొట్టేందుకు సిద్ధమైనట్లు గా ఉంది అని, ఏఐటీయుసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ విమర్శించారు. 22, సంవత్సరాలుగా ఈ పథకం ద్వారా వంటలు చేస్తూ, విద్యార్థులకు స్వంత డబ్బులు పెట్టి, పాఠశాలలో వంటలు చేస్తూ ,వంట బిల్లులు వచ్చినప్పుడు తీసుకుని, నాణ్యమైన భోజనం అందిస్తూ, అనేక ప్రభుత్వాలు వచ్చినా ప్రైవేటించకుండా చూస్తూ, కార్మికులకు న్యాయం చేయాలని చూసారు,కానీ ఏరి కోరి తెచ్చుకున్న కాంగ్రెస్ పార్టీ, ప్రస్తుతం కార్మికులకు పెంచుతామన్న వేతనాల విషయంలో ఆలోచించకుండా, హరేరామ హరేకృష్ణ ఫౌండేషన్ ద్వారా వంటలు చేయడానికి ప్రయత్నించడం చాలా అన్యాయం అని, ప్రసాద్ అన్నారు, కనుక ముఖ్యమంత్రి గారు వెంటనే స్పందించి, రాష్ట్రంలో ఉన్న 54000, వంట కార్మికులు, వారి కుటుంబాలను ,రోడ్డున పడకుండా పునరాలోచన చేయాలని కోరారు, పాఠశాల వంట కార్మికులు చేసిన అనేక పోరాటాలలో ,ప్రస్తుతం ఉన్న మంత్రులు, స్వయంగా రేవంత్ రెడ్డి గారు కూడా పాల్గొని సంఘీభావం తెలపడమేకాకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రాష్ట్రంలో ఒక్క వంట కార్మికరాలుకి అన్యాయం చేయం ఎవ్వరినీ తొలగించకుండా జిఓ కూడా తీసుకు వస్తామని చెప్పి, వేతనం కూడా రూ,, 10 000/-, అందిస్తామని చెప్పారు ఆ విషయాన్ని మరిచిపోకూడదు అన్నారు,అన్నివర్గాలకు అన్యాయం చేస్తేనే గత ప్రభుత్వం కూలిపోయింది అన్నారు ఈ విషయం పై వంట కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు, ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశం లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జములయ్య . జిల్లా సహాయ కార్యదర్శి గెద్దాడ నగేష్ , వేల్పుల మల్లికార్జున్ , సత్తెనపల్లి విజయలక్ష్మి , ప్రభావతి , మంగ , పుష్పవతి పాల్గొన్నారు ,

భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ.ఎఫ్.టీ.యూ

తెలంగాణ**(గౌతమ్ న్యూస్):** రాష్ట్ర కమిటీ సమావేశం సోమవారం మహబూబాబాద్ ఐ.ఎఫ్.టీ.యూ కార్యాలయంలో కే.విశ్వనాథ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఐ.ఎఫ్.టీ.యూ జాతీయ జనరల్ కౌన్సిల్ మహారాష్ట్ర పూణేలో ఆగస్టు31 కార్మిక ఊరేగింపు మరియు సెప్టెంబర్ 1/2024న పూణేలో ఐ.ఎఫ్.టీ.యూ జాతీయ జనరల్ కౌన్సిల్ ను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర కమిటీ కార్మిక వర్గానికి పిలుపునిస్తూ, తరువాత కొన్ని తీర్మానాలు కూడా చేయడం జరిగింది. సీతారాం ప్రాజెక్టు మహబూబాబాద్ సాగునీరు అందించాలి. సింగరేణి ఆరు బొగ్గు బ్లాకులను వేలంపాటను బిజెపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్నివెంటనే వెనక్కు తీసుకొని సింగరేణి కంపెనీకే అప్పజెప్పాలని ఐ.ఎఫ్.టీ.యూ తీర్మానించడం జరిగింది. బయ్యారంలో ప్రభుత్వ రంగ ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలి. కుటీర పరిశ్రమల పైన జీఎస్టీ నీ ఎత్తివేయాలని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో సంక్షేమం కోసం నిధులు కేటాయించకపోవడం సోషనీయం అని ఐ.ఎఫ్.టీ.యూ రాష్ట్ర కమిటీ భావించింది. చేనేత కార్మికులకు ప్రభుత్వం భద్రతతో కూడిన ఉపాధి కల్పించాలి. బిజెపి ప్రభుత్వం 44 చట్టాలను నాలుగు ఏళ్లు గా మార్చడాన్ని కార్మిక వర్గం వ్యతిరేకించాలి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా అసంఘటిత రంగ కార్మికులకు ఒక్కరికి 26 వేల 500 వేతనం ఇవ్వాలి అని సమావేశం తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కె.విశ్వనాథ్ ఐ.ఎఫ్.టీ.యూ రాష్ట్ర అధ్యక్షులు, ఆరెల్లి కృష్ణ రాష్ట్ర ప్రధానకార్యదర్శి, ఎస్. కె మాధర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, నున్న అప్పారావు రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఎస్ దుర్గ ప్రసాద్, పసునూరి రాజు, మాంధాటి శ్రీనివాస్, ఐ.ఎఫ్.టీ.యూ జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

హనుమకొండ చక్రవర్తి హాస్పిటల్ లో డాక్టర్ నిర్లక్ష్యంతో బాలుడు మృతి

హాస్పటల్ ముందు ఆందోళన చేపట్టిన కుటుంబ సభ్యులు

నర్సంపేట **(గౌతమ్ న్యూస్):** చెన్నారావు పేట మండలం బోడ మాణిక్యం తండా విలేజ్ బాలుడి మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్.. కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్.. డాక్టర్ల నిర్లక్ష్యం తో గిరిజన

విద్యార్థి మృతి చెందిన సంఘటన చెన్నారావుపేట మండలం బోడ

మాణిక్యం తండాలో చోటు చేసుకుంది..హనుమకొండ బాలసముద్రంలోని చక్రవర్తి హాస్పిటల్ లో జ్వరంతో బాలుడు మృతి చెందగా డాక్టర్ల నిర్లక్ష్యం తో బాలుడు మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.నిన్న ప్లేట్లెట్స్ కౌంట్ తక్కువగా ఉందంటూ డాక్టర్లు ఇంజక్షన్ వేశారని చెబుతున్నారు. ఆ ఇంజక్షన్ వికటించే ఈ రోజు బాలుడి మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. చక్రవర్తి హాస్పిటల్ ఎదుట సోమవారం బాలుని కుటుంబ సభ్యులు ఆందోళన నిర్వహించారు.విషయాన్ని తెలుసుకున్న నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ మండల నాయకులు బాలుడి స్వ గృహానికి చేరుకొని బాలుడి మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం బాలుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాలుడి జీవన్ తండ్రి భూక్య మోహన్ నాయక్ కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పని చేస్తూ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా పార్టీకి సేవలు అందిస్తున్నాడు..ఈ కార్యక్రమంలో వీరి వెంట జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ మాజీ ఎంపీపీ వీరారెడ్డి మహిళ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఉమ్మడి ఎల్లాయగుడెం మాజీ ఎంపీటీసీ రమా బాయి మైబు సింగ్ రాథోడ్ కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మధు సూధన్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్ యాదవ్ వర్కింగ్ ప్రెసిడెంట్ లు సిద్దేన రమేష్ తప్పేట రమేష్ నాయకులు బొంత శ్రీను కుందే కుమారస్వామి యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రూపిక శ్రవణ్ కుమార్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య నర్సు నాయక్ బాణోత్ రమేష్ నాయక్ భాస్కర్ నాయక్ శంకర్ నాయక్ నాయకులు మెంతుల రమేష్ శ్రీనివాస్ రెడ్డి బాబు భాష బోయిన బిక్షపతి బాషబోయిన రమేష్ భూక్య సుమన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

పెండ్యాల గ్రామంలో. జీజస్ క్రైస్ట్ ప్రేయర్ టవర్ జీజస్ వాటర్ వెల్ 1517 బోర్వెల్ ని స్థానిక పెండ్యాల గ్రామ సర్పంచ్ షేక్ షబ్బీర్ ద్వారా ప్రారంభోత్సవం

నందిగామ **(గౌతమ్ న్యూస్):** ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గ జి ఎస్ ఎస్. సమస్థ వారి ద్వారా స్థానిక పెండ్యాల గ్రామంలో. జీజస్ క్రైస్ట్ ప్రేయర్ టవర్ జీజస్ వాటర్ వెల్ 1517 బోర్వెల్ ని స్థానిక పెండ్యాల గ్రామ సర్పంచ్ షేక్ షబ్బీర్ ద్వారా ప్రారంభోత్సవం చేసినారు .వార్డు మెంబర్స్ రెవరెండ్ ఎర్నెస్ట్ పాల్ జాన్ నరేష్ స్థానిక గ్రామస్తులు సంఘ సభ్యులు వివిధ ప్రజల పాలు పొంది. నీటి అవసరాలను తీర్చబడిన దాన్నిబట్టి సంస్థ వారి కృతజ్ఞతలు తెలియజేశారు. స్థానిక పాస్టర్ ప్రార్థన ఆశీస్సులతో కార్యక్రమ జయప్రదం చేయబడింది.

ప్రతి ఎకరాకూ సాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

రైతాంగం కోరిన మేరకు ఇచ్చిన హామీని నెర వేర్చుతాం

ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

నందిగామ **(గౌతమ్ న్యూస్):** రైతులకు పంటలు సాగు చేసుకునేందుకు సాగునీరు సక్రమంగా అందించాలని, రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాల సమస్య లేకుండా చూడాలని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అధికారులకు సూచించారు. సోమవారం కంచికచర్ల మండల పరిధిలోని చెవిటికల్లు, గని ఆత్కూరు పంపింగ్ స్కీములను ప్రారంభించారు. ఈ క్రమంలో మాట్లాడుతూ, రైతులకు చివర ఆయికట్టు వరకు పంటలకు పుష్కలంగా సాగునీరు అందిస్తామని తెలిపారు. రైతన్నల శ్రేయస్సే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని సౌమ్య పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతన్నలకు ఎల్లవేళలా అండగా ఉండటమే కాక వాళ్ళ సంక్షేమ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే సౌమ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు, నాయకులు కోగంటి విష్ణు, గోగుల గుంట రామకృష్ణ, మోరకొండ ఏడు కొండలు, గుత్తా రత్నం, గని ఆత్కూరు సర్పంచ్ షేక్ ఇబ్రహీం, ఎంపీటీసీ సభ్యులు వెంపరాల వెంకటేశ్వరావు, స్కీం అధ్యక్ష, ఉపాధ్యక్షులు కోపూరి చంద్రశేఖర్, వెంపరాల అచ్చయ్య, ఉపాధ్యక్షులు గోగులగుంట రవికుమార్, నాగర్జున, రావుభాస్కర్ రావు, గుదే నరేష్, మందడపు వాసు, వెలగలేటి శ్రీనివాసరావు, బోడియ్య తో పాటు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

చలో అసెంబ్లీ ని జయప్రదం చేయండి

పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్.

బయ్యారం(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ను సవరించి విద్యారంగానికి నిధులు పెంచాలని,.జాబ్ క్యాలండర్ ప్రకటించి చట్టబద్ధత కల్పించాలని, పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను తక్షణమే విడుదల చేయాలంటూ ఈ నెల 31 న పిడిఎస్యు, పివైఎల్ ఆధ్వర్యంలో జరిగే అసెంబ్లీ ముట్టడిని జయప్రదం చేయాలని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ పిడిఎస్యు, పివైఎల్ తెలంగాణ రాష్ట్ర కమిటీలు ఇచ్చిన పిలుపులో భాగంగా జులై 31న చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరిస్తూ బడ్జెట్ లో కేవలం 7.31% నిధులు కేటాయించి చేతులు దులుపుకుందని, తక్షణమే బడ్జెట్ ప్రతులను సవరించి 30% నిధులను కేటాయించాలని, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తూ ఖాళీల వివరాలను అసెంబ్లీలో ప్రకటించాలని, తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలని, ప్రభుత్వ వైద్యశాలలో మౌలిక సదుపాయలు కల్పించాలి అనే డిమాండ్స్ తోచలో అసెంబ్లీని కార్యక్రమాన్ని తలపెట్టడం జరిగిందని వారు తెలిపారు. అన్ని ప్రజా సంఘాల నాయకులు,మేధావులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు,పి వై ఎల్ నాయకులు సతీష్, సంతోష్, ప్రణయ్, అఖిల్, రాజేష్, జైపాల్ ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

రేపు రెండో విడత రుణ మాఫీ నిధులు విడుదల సందర్భంగా....

టేకులపల్లి (గౌతమ్ న్యూస్): మన టేకులపల్లి మండలం లోని ఎంపి ఎక్స్ రోడ్ రైతు వేదిక లో 1,50,000 వరకు రుణం రైతులతో గౌరవ సీఎం గారితో ప్రత్యక్ష ప్రసారం కలదు ... కావున 1,50,000 ఉన్న రైతులు అందరూ రాగలరు. సమయం : ఉదయం 11 గంటలకు స్థలం: ముత్యాలంపాడు ఎక్స్ రోడ్ రైతు వేదిక గమనిక: మొదటి విడత మరియు రెండో విడత రుణమాఫీలో రైతులకు సందేహాలు మరియు సలహాలు కావాలంటే రేపు అందరూ రైతులు ఆధార్ కార్డు పట్టుకొని రైతు వేదికకి కి రాగలరులి

యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో 325వ రోజు అన్నదాన కార్యక్రమం

వరంగల్ (గౌతమ్ న్యూస్): యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో పరకాల పట్టణం , హనుమకొండ జిల్లాకు చెందిన వంగ సుజా - ప్రవీణ్ కుమార్ రెడ్డి దంపతులకు కుమార్తె " వంగ వామిక రెడ్డి " మొదటి పుట్టినరోజు సందర్భంగా " అమ్మమ్మ - తాతయ్య చల్లా అరుణ - ఇంద్రసేనారెడ్డి దంపతుల " సహకారంతో లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల ఆటోనగర్ , వరంగల్ లో ఉన్న చిన్నారులకు 325వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు వంగ సుజా - ప్రవీణ్ కుమార్ రెడ్డి , వంగ వామిక రెడ్డి , అమ్మమ్మ - తాతయ్య చల్లా అరుణ - ఇంద్రసేనారెడ్డి , పిన్ని చల్లా రోజా , తాతమ్మ రాధమ్మ యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , మునిగాల రాంప్రసాద్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్) , ఊరటి రవికుమార్ , యాద రవి కుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి వ్యతిరేక విధానాలపై ఉద్యమించండి

పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహ రావు

తొర్రూర్ (గౌతమ్ న్యూస్): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై విద్యార్థులంతా సంఘటితంగా ఉద్యమించాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు విద్యార్థులకు పిలుపునిచ్చారు. సోమవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) డివిజన్ నిర్మాణ జనరల్ బాడీ సమావేశం నందీశ్వర్ అధ్యక్షుతన జరిగింది. ఈ సందర్భంగా బి. నరసింహారావు మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యారంగానికి బడ్జెట్ లో తక్కువ నిధులు కేటాయించి విద్యారంగా అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద విద్యార్థులు చదివే ప్రభుత్వ విద్యాసంస్థలు అనేక సమస్యలతో సతమతమవుతుంటే విద్యార్థులకు నాణ్యమైన విద్య ఎలా లభిస్తుందని ప్రభుత్వాలను ప్రశ్నించారు.? ఇప్పటికైనా ప్రభుత్వ విద్యా సంస్థల్లోని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో చొరవ చూపాలని కోరారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్, మెస్, కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, మైనారిటీ సంక్షేమ హాస్టల్స్, స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్స్, రెసిడెన్షియల్స్ కు సొంత భవనాలు నిర్మించాలని, పెరిగిన ధరల కనుగుణంగా హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు నెలకు 2500 రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. అనంతరం పి.డి.ఎస్.యు. తొర్రూర్ డివిజన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తొర్రూరు డివిజన్ అధ్యక్షులుగా బి. నందీశ్వర్, ప్రధాన కార్యదర్శిగా రామ్ చరణ్, ఉపాధ్యక్షులుగా లోకేష్, సహాయ కార్యదర్శిగా గణేష్, కోశాధికారిగా నరేందర్, సభ్యులుగా వీరన్న, సిద్దు, రవీందర్, డి .సాయి, ఎల్. సుమన్, బి.రవీందర్, సాగర్ తదితరులు ఎన్నికయ్యారు.

కరోనిల్ పోస్టులను తొలగించాలి

న్యూఢిల్లీ : కోవిడ్-19కు కరోనిల్‌ను నివారణగా ప్రచారం చేస్తున్న పోస్టింగ్‌లను తొలగించాలని బాబా రాందేవ్, పతంజలి గ్రూపునకు ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. 2021లో వివిధ వైద్యుల సంఘాలు వేసిన దావాలో భాగంగా దాఖలు చేసిన దరఖాస్తుకు ప్రతిస్పందనగా జస్టిస్ అనూప్ జైరామ్ భంభానీ సోమవారం ఈ ఉత్తర్వులు జారీ చేశారు. మూడు రోజుల్లోగా సోషల్ మీడియాలోని అభ్యంతరకరమైన పోస్టులు, కంటెంట్‌ను తొలగించాలని ఆదేశించారు. కరోనా మరణాలకు అలోపతి వైద్యులే బాధ్యత వహించాలని అప్పట్లో రాందేవ్ బాబా తీవ్ర ఆరోపణలు చేశారు. తన కరోనిల్‌ను మార్కెటింగ్ చేసుకోవడానికి వైద్య రంగంపై తప్పుడు ఆరోపణలకు పాల్పడ్డారు. కోవిడ్-19 నివారణకు కరోనిల్ మాత్రమే ప్రత్యామ్నాయమని రాందేవ్ నిరాధారమైన ప్రచారం చేస్తున్నారని వైద్యుల సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి.

వేయ్యి కోట్ల కుంభకోణంలో సోమేశ్ కుమార్

హైదరాబాద్ (గౌతమ్ న్యూస్): రాష్ట్ర వాణిజ్యపన్నుల శాఖలో సుమారు రూ.1000 కోట్ల కుంభకోణం జరిగినట్టు ఫోరెన్సిక్ ఆడిట్లో వెల్లడైంది. ఈ మేరకు ఈ నెల 26న ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు మాజీ చీఫ్ సెక్రటరీ సోమేశ్ కుమార్ను ఏ-5 గా చేర్చారు. వాణిజ్య పన్నుల శాఖకు అప్పట్లో కమిషనర్గా వ్యవహరించిన సోమేశ్ కనుసన్నల్లోనే హైదరాబాద్ ఐఐటీ రూపొందించిన సాఫ్ట్వేర్ ఆధారంగా ప్రభుత్వానికి రావాల్సిన నిధులు పక్కదారి పట్టి ఖజానాకు నష్టం జరిగినట్టు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలింది. కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్ రవి కానూరి ఫిర్యాదు మేరకు ఆ శాఖలో పనిచేస్తున్న అదనపు కమిషనర్ (సేల్స్ టాక్స్) ఎస్సీ కాశీ విశ్వేశ్వరరావు (ఏ-1), డిప్యూటీ కమిషనర్ శివరామ్ ప్రసాద్ (ఏ-2), ప్రొఫెసర్ శోభన్బాబు (అసిస్టెంట్ ప్రొఫెసర్, ఐఐటీ హైదరాబాద్), ప్లియాంటో టెక్నాలజీస్ (ఏ-4)ను నిందితులుగా పేర్కొన్నారు. వీరిపై ఐపిసి లోని 406, 409, 120-బి ఐటీ యాక్టులోని సెక్షన్ 65 కింద ఎఫ్ఐఆర్ నమోదైంది. వాణిజ్య పన్నుల శాఖలో గతేడాది డిసెంబరులో బిగ్ లీప్ టెక్నాలజీస్ అనే సంస్థ ఇన్పుట్ టాక్స్ పేరుతో రూ.25 కోట్లు మోసం చేసిందనే వ్యవహారంతో దర్యాప్తు మొదలుపెట్టగా శాఖలోని అధికారులే అందుకు సహకరించినట్టు తేలింది. దీంతో లోతుగా దర్యాప్తు చేసి అనుమానిత అధికారులకు నోటీసులు జారీచేయడం, వారి నుంచి వివరణలు రావడం, ఆ తర్వాత క్రాస్ ఎగ్జామినేషన్ జరగడం, తర్వాత హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం... ఈ తతంతమంతా జరిగిన తర్వాత హైదరాబాద్ ఐఐటీ రూపొందించిన సాఫ్ట్వేర్ లోని డేటా మొత్తం థర్డ్ పార్టీకి వెళ్లినట్టు తేలింది. అసిస్టెంట్ ప్రొఫెసర్ శోభన్ బాబుకు సైతం ఇందులో సంబంధం ఉన్నట్టు పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. దర్యాప్తులో భాగంగా రూ.450 కోట్ల విలువైన కుంభకోణం జరిగినట్టు స్పష్టమైంది. ఇందులో రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ సైతం లబ్ధిదారుగా ఉన్నట్టు పోలీసులు ఆ ఎఫ్ఐఆర్ పేర్కొన్నారు. మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ సూచనల మేరకే శోభన్బాబు ఆ సాఫ్ట్వేర్ లో మార్పులు చేసినట్టు పోలీసులకు అర్థమైంది. ఈ విషయం గురించి నగర పోలీసు కమిషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి మీడియాకు వివరిస్తూ, కమర్షియల్ ట్యాక్స్ జాయింట్ కమిషనర్ నుంచి ఫిర్యాదు వచ్చిందని, మాజీ చీఫ్ సెక్రటరీ సోమేశ్ కుమార్ సహా మొత్తం ఐదుగురిపై పలు సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్టు తెలిపారు. దర్యాప్తు అనంతరం వివరాలు తెలుస్తాయన్నారు.

మహిళలకు రక్షణ ఎక్కడ...

బేటి బచావో బడ్జెట్ కాదు, కూటమి బచావో బడ్జెట్

ఐద్వా జాతీయ నాయకులు టీ.జ్యోతి

రాంపూర్ (గౌతమ్ న్యూస్): స్థానిక కోతి రాంపూర్ లోని ముకుంద లాల్ మిశ్రా భవన్ లో 4 రోజులపాటు జరుగుతున్న అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు సోమవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా)జాతీయ నాయకులు టీ. జ్యోతి మాట్లాడుతూ పార్లమెంటులో 2024-2025 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మల సీతారామన్ మహిళల్ని విస్మరించారని అన్నారు. బేటి బచావో అని గొప్పలు చెప్తున్న నరేంద్ర మోడీ కేవలం తన ఎన్డీఏ కూటమి (కుర్చీ) బచావో అనే విధంగా తన అనువాయులకు బడ్జెట్లో నిధులు కేటాయించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల అభ్యున్నతికి, ఉద్యోగ కల్పనకు, కుటీర పరిశ్రమలకు నిధులు కేటాయించకపోవడం మహిళల్ని అవమానించడమేనని అన్నారు. దేశంలో, రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని రోజురోజుకు మహిళలపై వేధింపులు అఘిత్యాలు ఎక్కువ అవుతున్నాయని అరికట్టవలసిన ప్రభుత్వ యంత్రాంగం దున్నపోతు మీద వాన కురిసిన విధంగా వ్యవహరిస్తుందని అన్నారు. దేశంలో బిజెపి పాలిత రాష్ట్రాలలో మహిళలపై వేధింపులు అధికంగా ఉన్నాయని ఒకపక్క బేటి బచావో అని చెబుతున్న నరేంద్ర మోడీ మణిపూర్ ఘటనలో మహిళలను వివస్త్రాలు చేసి ఊరేగింపు ఎందుకు నోరు మెతపలేదని ప్రశ్నించారు. దేశానికి బంగారు పతకాలు అందించిన మహిళా రెజ్లర్లపై బిజెపి ఎంపీ బ్రిజ్జిభూషణ్ సింగ్ లైంగికంగా వేధిస్తే ఎందుకు చర్యలు తీసుకోలేదని అన్నారు. హత్రాస్, కథువా,ఉన్నావ్ లాంటి ఘటనల్లో బిజెపి నాయకులే దుండగులకు కొమ్ము కాసే విధంగా వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన గృహలక్ష్మి పథకం 6 గ్యారెంటీలు అమలు చేయాలని అన్నారు. మహిళలకు నెలకు ?2,500 ఇస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ 8 నెలలు కావస్తున్న ఇచ్చిన ఆమె అమలు చేయడం లేదని అన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి మహిళ గ్రూపులలో 20 లక్షలు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని. కొత్తగా అర్హత ఉన్న వారికి రేషన్ కార్డులు, పెన్షన్ మంజూరు చేయాలని అన్నారు.గత ప్రభుత్వాలయంలో కొన్ని డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించిన అర్హులైన వారికి కేటాయించలేదని అన్నారు. కొద్ది మందికి కేటాయించినచోట రోడ్లు కరెంటు మురికి కాలువల సౌకర్యం లేదని వెంటనే అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఇంటి నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరు చేయాలని ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాలుగు రోజులు కరీంనగర్ జిల్లాలో జరిగిన ఐద్వా రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతుల్లో మహిళలని చైతన్యపరిచి రానున్న రోజుల్లో మహిళా ఉద్యమాన్ని పటిష్టం చేస్తామని అన్నారు. ఐద్వ రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేసిన ప్రతినిధులకు, ప్రజానీకానికి, మీడియాకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్.అరుణ జ్యోతి, ఉపాధ్యక్షులు కే.ఎన్ ఆశాలత, మాచర్ల భారతి, సహాయ కార్యదర్శి పాలడుగు ప్రభావతి,ఎన్.రత్నమాల,కే. గీతారాణి, మద్దెల వినోద నాగలక్ష్మి బి అనురాధ శశికళ అహల్య కరీంనగర్ జిల్లా కార్యదర్శి కోనేటి నాగమణి ఉపాధ్యక్షులు ద్యవా అన్నపూర్ణ,రోజా రాణి, దేవేంద్ర, రజిత తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర నిరంకుశత్వమే కాశ్మీర్‌కు శాపం



జమ్మూ కాశ్మీర్‌లో 370వ అధికరణం రద్దుతో అద్భుతమైన అవకాశాలు ఆవిష్కరించబడినట్టు, అక్కడ అభివృద్ధి పరవళ్లు తొక్కుతున్నట్టు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం టముకు వేసుకుంటుంటే అక్కడ పరిస్థితులు మాత్రం వేగంగా దిగజారి పోతున్నాయి. ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో సంక్షోభం మాత్రమే గాక మానవ హక్కుల విషయంలోనూ ఈ దిగజారుడు తీవ్రమవుతుందని ప్రజాస్వామిక వాదులు ఆందోళన చెందుతున్నారు. మరోవైపున టెర్రరిస్టు కార్యకలాపాలు పెరుగుతున్నాయంటూ కేంద్రం, సైన్యం అణచివేత చర్యలు తీవ్రం చేశాయి. ప్రధాని నరేంద్ర మోడీ ఇటీవల ప్రత్యేకంగా ఉన్నత స్థాయిలో సమావేశమై సమీక్ష చేసి ఆఘమేఘాల మీద అక్కడకు అధునాతన సైనిక దళాలను పంపించాలని నిర్ణయించారు. ఈ ఏడాది మొదట్లో కాశ్మీర్‌లో పర్యటించి అంతా గొప్పగా వుందనే ఆర్భాటం చేసిన మోడీనే స్వయంగా అత్యవసర చర్యలు ప్రకటించడంలో పరిస్థితి తీవ్రతతో పాటు కేంద్రం వ్యూహం కూడా కనిపిస్తుంది. తీవ్రవాద కార్యకలాపాలకు స్థావరాలుగా వున్న చోట్లకు సాయుధ బలగాలను మోహరించాలనీ, పహారా నిఘా కార్యక్రమాలు ముమ్మరం చేయాలనీ ఆదేశించారట. మొత్తంపైన 500 మంది కమెండోలు, 2000 మేరకు ఇతర దళాలు ఈ ప్రత్యేక చర్యలో పాల్గొంటున్నట్టు సమాచారం. భద్రతా దళాలు, రాష్ట్ర పోలీసులు కలిసి గాలింపు చర్యలు ఇప్పటికే బాగా పెంచేశారు. అనుమానితులను విస్తారంగా అరెస్టులు చేస్తున్నారు. తీవ్రవాద కార్యకలాపాలను కాశ్మీర్ లోయ నుంచి జమ్మూ ప్రాంతంలోకి విస్తరించడం జరుగుతోందని కేంద్రం చెబుతున్నది. రాజకీయంగా జమ్మూలో బిజెపి కేంద్రీకరణ, స్థానాలు తెచ్చుకోవడం తెలిసిన విషయమే. గత ఏడాది ఏకపక్షంగా నియోజక వర్గాల పునర్విభజన జరిపినప్పుడు కూడా జమ్మూలోనే సీట్లు పెరగడం విమర్శకు కారణమైంది. బిజెపి మతతత్వ విభజన రాజకీయాలు దీనికి ఒక కారణమైతే రిజర్వేషన్ విధానం వల్ల గుజ్జార్లలో ఒక భాగం దూరం కావడం, గతంలో ఆఫ్ఘనిస్తాన్‌ను స్థావరంగా చేసుకున్న కొందరు తీవ్ర వాదులు ఇటు మరలిరావడం వంటి ఇతర కారణాలు కూడా కారణాలుగా చెబుతున్నారు.

జమ్మూలో పరిణామాలు

ఏమైనా ఇదేదో ఊహించని పరిణామం కాదు. కేంద్రం కాశ్మీర్ పట్ల అనుసరించిన అప్రజాస్వామిక విధానాలే పరిస్థితి దిగజారడానికి అసలు కారణమైనాయి. తీవ్రవాదాన్ని అణచివేసే పేరిట పౌర హక్కులపై దాడి చేయడం నిరసన పెంచుతున్నది. ఉదాహరణకు పూంచ్ జిల్లాలోనే సైనిక దళాలు ముగ్గురు పౌరులను అనుమానంపై నిర్బంధించడం, లాకప్‌లోనే వారు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర నిరసనకు దారితీసింది. ప్రధాని మోడీ పర్యటనకు ముందు కూడా అందరిని అరెస్టు చేశారు. ఈ నిరంకుశ ధోరణి ఎంతవరకూ పోయిందంటే దశాబ్దాలుగా కాశ్మీరీలు ప్రత్యేకంగా నిర్వహించుకునే అమరవీరుల సంస్మరణ దినానికి కూడా అనుమతినివ్వలేదు. టెర్రరిజం పెరగడానికి కారణమైన పాలకులే దాన్ని సాకుగా చూపి%%పౌరుల, పార్టీల హక్కులను అణచి వేస్తున్నారన్నమాట. సిపిఎం సీనియర్ నాయకుడు యూసఫ్ తరిగామి జమ్మూ కాశ్మీర్ పరిస్థితి దిగజారడానికి కారణాలేమిటో స్పష్టంగా తెలియజేశారు. అయిదేళ్ల నుంచి ప్రజాస్వామికంగా ఎన్నికైన ప్రభుత్వాలు లేకుండా పోవడమే ఇందుకు కారణమవుతోందన్నారు. వివిధ రంగాలలో తీవ్ర సంక్షోభానికిది దారితీసింది. గతం కన్నా ధరలు, నిరుద్యోగం దారుణంగా పెరిగిపోవడమే గాక దారిద్ర్యం, అప్పుల భారం తాండవిస్తున్నాయి. కాశ్మీర్ లోయలో ఈ సమస్యలు రగులుతుంటే కేంద్రం మీడియా కూడా జమ్మూలో తీవ్రవాదం పెరుగుదల గురించి ఎక్కువగా మాట్లాడటం యాదృచ్ఛికం కాదు. గతంలోనూ వారి వ్యూహం అక్కడే కేంద్రీకృతమై వుంటోంది. కాశ్మీరీ పండిట్లపై హత్యలు అనేదాన్ని దేశ వ్యాపితంగా ఒక మతపరమైన కోణంలో చూపించడం అందులో భాగమే. వారి కోసం గట్టిగా నిలబడి ప్రాణాల మీదకు తెచ్చుకున్న వారిలో తరిగామి ముందున్నారు. అనేక దాడులను తట్టుకుని నిలబడినందుకే ఆయన జమ్మూ నుంచి వరుసగా నాలుగుసార్లు ఎంఎల్ఎ కాగలిగారు.

తలకిందులు వాదనతో

రెండవసారి అధికారానికి వచ్చీ రాగానే మోడీ సర్కారు ఆర్టికల్ 370ని ఏకపక్షంగా రద్దు చేసింది. అంతేగాక కాశ్మీర్ రాష్ట్ర ప్రతిపత్తిని తొలగించి కేంద్రపాలిత ప్రాంతంగా మార్చింది. లడక్‌ను ప్రత్యేక ప్రాంతంగా విభజించింది. రాజ్యాంగ రీత్యా ఒక రాష్ట్ర విభజన హోదా మార్పు శాసనసభకు చెప్పి చేయాలి. అందులోనూ కాశ్మీర్ శాసనసభకు ప్రత్యేక ప్రతిపత్తి కూడా వుండింది. ఆ శాసనసభ ఉనికిలో లేనప్పుడు రాష్ట్రపతి పాలనలో భాగంగా గవర్నర్ రాజ్యం చేస్తున్నప్పుడు నిరంకుశంగా ఇవన్నీ కానిచ్చేశారు. మాజీ ముఖ్యమంత్రులతో సహా కీలక నేతలందరినీ జైళ్లపాలు చేసి గవర్నర్ చాటున బిజెపి అనుకూల మతతత్వ పాలనా యంత్రాంగాన్ని ఏర్పాటు చేశారు. ఆర్టికల్ 370 స్ఫూర్తిని సవ్యంగా అమలు చేయకుండా కేంద్రం పెత్తనం చేయడం కాశ్మీర్ సమస్యలకు మూలం. అందుకు పూర్తి విరుద్ధంగా కాశ్మీర్ వెనకబాటుకు ఆర్టికల్ 370 కారణమని దుష్ప్రచారం చేశారు. ఈ అధికరణం వల్ల కేంద్ర పథకాలు అమలు చేయడం సాధ్యపడటం లేదన్నారు. బయటివారు కాశ్మీర్‌లో వచ్చి వ్యాపారాలు, ఆస్తుల కొనుగోళ్లు చేయడానికి వీలు పడటం లేదన్నారు. పెట్టుబడులు రాకపోవడానికి అదే కారనంగా చూపించారు. దాన్ని రద్దు చేసిన అయిదేళ్ల తర్వాత ఇప్పుడు పరిస్థితి ఇంతగా దిగజారడం చూస్తే ఆ ప్రచారాలన్నీ కట్టుకథలని తేలిపోతుంది. ఎందుకంటే ఆర్టికల్ 370 వున్నా కేంద్ర పథకాలు అమలు చేయడానికి ఏ ఆటంకం వుండేది కాదు. గ్రామీణ ఉపాధి పథకం. ప్రధాని గ్రామీణ సడక్ యోజన వంటివి అక్కడ అమలవుతుండేవి. ఇక బయటవారి పెట్టుబడులకు అది అడ్డంకిగా వుండేదన్న మాట కూడా నిజం కాదు. ఎన్నో దశాబ్దాలుగా కథువాలో బిర్లాల మిల్లు, శ్రీనగర్‌లో గ్రాండ్ లలిత్ హోటల్ వంటివి వుంటూనే వచ్చాయి. కేవలం కాశ్మీర్‌పై పూర్తి ఆధిపత్యం పెంచుకోవడానికి నేరుగా కేంద్రం పెత్తనంతో బిజెపి బలం పెంచుకోవడానికి మాత్రమే ఈ నాటకం నడిపించారు.

శాసనసభ ఎన్నికలెప్పుడు?

కేంద్రం పెత్తనంలోకి వచ్చాక అన్నిటికన్నా తీవ్రమైన దెబ్బ తగిలింది మానవ హక్కులకే. కాశ్మీరియత్ అనే స్థానిక సంస్కృతిని, రాజ్యాంగంలో హామీ ఇచ్చిన ప్రత్యేక ప్రతిపత్తిని రద్దు చేయడం ప్రజలలో నిరసన పెంచింది. అంతకు ముందు అనేక మంది టెర్రరిజానికి వ్యతిరేకంగా మారారు. కానీ ఈ అసంతృప్తిని పెంచిన మోడీ సర్కారు చర్యలు, లెఫ్టినెంట్ గవర్నర్ నిరంకుశ పోకడలు మరోసారి విచ్ఛిన్న శక్తుల కుట్రలకు దేశ వ్యతిరేక శక్తులకు ఊతమిస్తున్నాయి. ఈ తప్పులను సరిదిద్దుకుని ప్రజలనూ పార్టీలనూ విశ్వాసంలోకి తీసుకోవడానికి బదులు సాయుధ బలగాలను ప్రయోగించి అణచివేత చర్యలను పెంచడం పరిస్థితిని మరింత దిగజార్చుతున్నది. సామాన్య పౌరులను నిఘా వర్గాలు వెంటాడుతున్నాయి. డిజిటల్ నిఘా పరాకాష్టకు చేరింది. పోలీసులు సాయుధ దళాల బెదిరింపులు నిత్యకృత్యమైనాయి. మామూలు ప్రజల నుంచి మొబైల్ ఫోన్ నెంబర్లు తీసుకోవడం రివాజుగా మారింది. సుదీర్ఘ కాలం పాటు ఇంటర్నెట్ సౌకర్యంతో సహా సమాచార సంబంధాలు లేకుండా పోయాయి. ఎవరు ఏ కాస్త భిన్నస్వరం వినిపించినా విమర్శ చేసినా నిర్బంధం చుట్టుముడుతున్నది. ఎన్నికైన ప్రభుత్వం రాజకీయ కార్యకలాపాలు లేకపోవడంతో నిరంకుశాధికార వర్గం రాజ్యం చేస్తున్నది. వీరిపై ఎలాంటి అజమాయిషీ గానీ అదుపాజ్ఞలు గానీ లేకుండా పోయాయి. ఈ అంశాలు పార్లమెంటులోనూ సుప్రీం కోర్టు ముందు కూడా చర్చకు వచ్చాయి. ఆర్టికల్ 370 రద్దును సవాలు చేసే రాజ్యాంగ కేసును విపరీతంగా ఆలస్యం చేసిన సుప్రీం కోర్టు ఆఖరుగా అది చెల్లుతుందని తీర్పునివ్వడం నిరుత్సాహ పర్చింది. అయితే అదే సమయంలో సెప్టెంబరు 30 లోగా అక్కడ ఎన్నికలు జరిపి శాసనసభను ఏర్పాటు చేయాలని సుప్రీం కోర్టు ఆదేశించింది.

ప్రతిపక్షాల నిరసన

కాశ్మీర్‌లో జిల్లా అభివృద్ధి సంఘాలకు జరిగిన ఎన్నికలలో 'గుప్కార్ అలయన్స్' ఆధిక్యత సాధించగా బిజెపి జమ్మూలో ప్రభావం చూపించింది. మొన్నటి లోక్‌సభ ఎన్నికలలోనైతే జమ్మూలోని ఉద్దంపూర్, జమ్మూ స్థానాలు బిజెపి గెల్చుకోగా, శ్రీనగర్, అనంతనాగ్ రాజౌరి నేషనల్ కాన్ఫరెన్స్ తెచ్చుకుంది. కాశ్మీర్ లోయలోని బారాముల్లా స్థానం నుంచి పిడిపిపై నేషనల్ కాన్ఫరెన్స్ తరపున ఒమర్ అబ్దుల్లా విజయం సాధిస్తారని ఎగ్జిట్ పోల్స్ అంచనా వేయగా వేర్పాటువాద 'అవామీ ఇత్తెహాద్ పార్టీ' అభ్యర్థి, పూర్వపు ఎంఎల్ఎ షేక్ అబ్దుల్ రషీద్ ఇంజనీర్ స్వతంత్రుడుగా విజయం సాధించారు. ప్రస్తుతం జైలు శిక్ష అనుభవిస్తున్న ఆయన ప్రత్యేకంగా కోర్టు ద్వారా వచ్చి ప్రమాణ స్వీకారం చేయడం మీడియాను ఆకర్షించింది. లోక్‌సభ ఎన్నికలలో వచ్చి

రైతులకు గుడ్ న్యూస్.. త్వరలోనే పాస్ పుస్తకాలు పంపిణీ



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులకు గుడ్ న్యూస్ చెప్పింది. ఇవాళ రెవెన్యూ శాఖ పని తీరుపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ శాఖ ప్రస్తుత పరిస్థితి పై సీఎం చర్చించారు. అనంతరం మంత్రి అనగాని సత్యప్రసాద్ మీడియాతో మాట్లాడారు. త్వరలోనే రైతులకు కొత్త పాస్ పుస్తకాలు వస్తాయని తెలిపారు. కొత్త పాస్ పుస్తకాల్లో క్యూ ఆర్ కోడ్ ముద్రణ ఉంటుంది. యజమాని, భూమి వివరాలతో కొత్త పాస్ పుస్తకాలు అందుబాటులోకి రానున్నాయి. దాదాపు రూ.20కోట్ల ఖర్చుతో కొత్త పాస్ పుస్తకాలు ఇవ్వనున్నట్టు తెలిపారు మంత్రి అనగాని ప్రసాద్. ముఖ్యంగా భూములపై అత్యధికంగా ఫిర్యాదులు వస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో అసైన్డ్ ల్యాండ్ ల అక్రమాలు చోటు చేసుకున్నాయి. భూసర్వే పేరుతో 77 లక్షల రాళ్లు పాతారని అదికారులు చెప్పారు. ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి ఎన్నివేల ఎకరాల వరకు వెళ్లిందని ఆరా తీస్తున్నాం. ఐదేళ్లలో తీసుకొచ్చిన చట్టాలు.. అవి దుర్వినియోగం అయిన తీరుపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్షలో చర్చించినట్టు వెల్లడించారు మంత్రి అనగాని. కొత్త పాస్ పుస్తకం చూడగానే రైతుల్లో సీఎం తెలిపినట్టు చెప్పారు

చీమలు పెట్టిన పుట్టలో పాము దూరినట్టు కాంగ్రెస్ లో చేరి సీఎం అయ్యావు.. రేవంత్ పై హరీశ్ సంచలన వ్యాఖ్యలు

చీమలు పెట్టిన పుట్టలో పాము దూరినట్టు కాంగ్రెస్ లో చేరి సీఎం అయ్యావు అని రేవంత్ రెడ్డి పై మాజీ మంత్రి హరీశ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడినట్టు ఫోజు కొడుతున్నాడని ఎద్దేవా చేశారు. తెలంగాణ ఉద్యమకారులపై రైఫిల్ ఎత్తి రైఫిల్ రెడ్డి అయ్యాడని.. ఆయన ఏనాడు తెలంగాణ గురించి మాట్లాడలేదన్నారు. కేసీఆర్ ఆమరణ దీక్షతోనే కేంద్రం దిగి వచ్చి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిందని గుర్తు చేశారు. అసెంబ్లీలో కీలక చర్చలు జరుగుతున్న సమయంలో సీఎం రేవంత్ రెడ్డి సడన్ గా వచ్చి సభను మిస్ గైడ్ చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. మేడిగడ్డ నుంచి మిడ్ మానేరుకు లిఫ్ట్ సాధ్యం కాదని రిటైర్డు ఇంజనీర్లు చెప్పారన్నారు. విద్యుత్ మీటర్ల విషయంలో వ్యవసాయ మోటార్లకు మినహాయింపు అనేది చదవకుండా తప్పుదోవ పట్టించారని.. ఓ ముఖ్యమంత్రి ఇలా చదవడం మంచి పద్ధతి కాదన్నారు. పోతిరెడ్డి పాడుకు వ్యతిరేకంగా 2005లో మేము ఆరుగురం మంత్రి పదవులకు రాజీనామాలు చేశామన్నారు.

రెండేళ్ల తరువాత తెరుచుకున్న శ్రీశైలం గేట్లు.. 12 అడుగుల మేర ఎత్తి నీటి విడుదల

జూరాల, తుంగభద్ర ప్రాజెక్టుల ఎగువన భారీ వర్షాలు కురవడంతో పెద్ద మొత్తంలో వరద వస్తుంది. దీంతో రెండు ప్రాజెక్టుల నుంచి దాదాపు 4 లక్షల క్యూసెక్కుల వరద నీరు శ్రీశైలం జలాశయానికి వచ్చి చేరుతుంది. దీంతో శ్రీశైలం డ్యామ్ పూర్తి స్థాయి సామర్థ్యానికి చేరుకుంది. ప్రస్తుతం డ్యాంలో 876 అడుగుల నీటిమట్టం ఉండగా.. పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు. ఈ క్రమంలో ఎగువ నుంచి వస్తున్న భారీ వరద డ్యాం పూర్తి స్థాయి సామర్థ్యం కంటే ఎక్కువ ఉంది. దీంతో సోమవారం సాయంత్రం అధికారులు డ్యాం వద్దకు చేరుకుని నాలుగు గేట్లను 12 అడుగుల మేర ఎత్తి నీటిని నాగార్జున సాగర్ జలాశయానికి విడుదల చేశారు. శ్రీశైలం డ్యామ్ పూర్తి స్థాయి నిల్వ సామర్థ్యం 215 టీఎంసీలు కాగా ప్రస్తుతం 180 లకు చేరుకుంది: శ్రీశైలం డ్యామ్ లోని 6,7,8 గేట్లను సుమారు 12 అడుగుల మేత పైకి ఎత్తు ఒక్కో గేటు నుంచి 27 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కాగా డ్యామ్ గేట్లను కర్నూలు చీఫ్ ఇంజనీర్ కబీర్ భాషా అధికారికంగా ఓపెన్ చేశారు

గురువులకు పంగనామం పెట్టే లక్షణం మీది

గురువులకు పంగనామం పెట్టే లక్షణం మీది అని బీఆర్ఎస్ నేతలపై తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఫైర్ అయ్యారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ వాళ్లు కేసు వేస్తామంటే.. నేను దయాకర్ గారు వెళ్లి ఆరోజు చంద్రబాబు నాయుడు గారికి తెలంగాణకు ఇచ్చిన అదనపు విద్యుత్ మీద మీరు కోర్టులో కేసు వేయకూడదు.. ఒకవేళ కేసు వేసి తెలంగాణకు ఏమైనా నష్టం జరిగితే.. ఇది తీవ్రంగా పార్టీకి నష్టం జరుగుతుందని చెప్పాం. కేసు వేయడానికి వీలు లేదని చెప్పాం. ఆనాడు మేమందరం కలిసి పోయి.. ఏపీ సీఎం తో కేసు వేయడానికి వీలు లేదని కొట్లాడి ఆపించాం. ఆయన ఆయనకు గురువు.. ఈయన ఈయనకు గురువు అంటుంద్రు. గురువులకు పంగనామం పెట్టే లక్షణం మీది. దూప మీద వస్తే.. ఎవడైనా మంచినీళ్లు ఇచ్చినా వాళ్లను గుర్తు పెట్టుకుంటామని చెప్పారు. పదేళ్లు కలిసి పని చేస్తే.. సహచరులుగా ఉన్న మనవాళ్లను మనం అధైర్య పరచాలని ఎక్కడైనా ఉందా..? అధ్యక్ష్యా.. వాళ్లకు తిన్నింటి వాసాలు లెక్కపెట్టే లక్షణం ఉంది. నాకు అట్లాంటి లక్షణం లేదు అని తెలిపారు.

హైదరాబాద్‌లో లా అండ్ ఆర్డర్ పై అక్బరుద్దీన్ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్‌లో లా అండ్ ఆర్డర్ సమస్య గురించి అక్బరుద్దీన్ ఓవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా నిన్న నేను, హరీష్ రావు మాట్లాడితే లా అండ్ ఆర్డర్ బాగుంది అని మంత్రి అన్నారు. మళ్లీ నిన్న నగరంలో 3 హత్యలు జరిగాయి. టాస్క్ ఫోర్స్ పోలీసుల పని నేరస్థులను పట్టుకోవడం.. కానీ వాళ్లు రాత్రి పూట సామాన్యుల మీద లాఠీఛార్జ్ చేస్తున్నారు. హైదరాబాద్‌లో పోలీసులు రాత్రిపూట డ్యూటీలు చేస్తూ పగటి పూట పడుకుంటున్నారు.. హత్యలు పగటిపూట జరుగుతున్నాయని తెలిపారు. మరోవైపు హైదరాబాదులో అన్ని పోలీస్ స్టేషనుల కు లంచాలు వెళ్తున్నాయి. ఒక ఏసీపీ నాకు ఫోన్ చేసి మీ ఏరియాలో పోలీస్ స్టేషన్ నిర్మాణానికి డబ్బులు సాయం చేయమని అడిగితే.. నేనెందుకు ఇవ్వాలి అని.. మీకు లంచాలు వస్తున్నాయి కదా దానితో కట్టండి అని చెప్పానని వెల్లడించారు అక్బరుద్దీన్ ఓవైసీ. ఈ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

రుణమాఫీ గందరగోళం.. అర్హత ఉన్నా మాఫీకి నోచుకోని రైతన్న



హైదరాబాద్, : కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పంట రుణమాఫీ గందరగోళంగా మారింది. అర్హత ఉన్న రైతులు కూడా రుణమాఫీకి నోచుకోవటం లేదు. అడ్డగోలు నిబంధనలతో కోతలు పెడుతూ మెజారిటీ రైతులకు ప్రభుత్వం మొండిచేయి చూపిస్తున్నది. దీంతో ప్రభుత్వ తీరుపై రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమకు రుణమాఫీ ఎందుకు కాలేదు? అంటూ ప్రశ్నిస్తున్నారు. అన్ని అర్హతలు ఉన్నప్పటికీ రుణమాఫీ ఎందుకు కాలేదో చెప్పాలంటూ ఏఈవోలు, బ్యాంకు అధికారులను నిలదీస్తున్నారు. కొన్నిచోట్ల రైతులు బ్యాంకుల ముందు ధర్నాలు చేస్తున్న పరిస్థితి ఏర్పడింది. మొన్న వరంగల్‌లో, నేడు ఆసిఫాబాద్‌లో రైతులు బ్యాంకుల ఎదుట ధర్నాకు దిగా రు. రైతులకు సమాధానం చెప్పలేక అధికారులు చేతులెత్తేస్తున్నారు. పైనుంచి వచ్చిన జాబితా ప్రకారమే రుణమాఫీ చేస్తున్నామని చెప్తున్నారు. దీంతో రుణమాఫీ ప్రక్రియ రైతుల్లో గందరగోళం నింపింది. తమకు ఎందుకు రుణమాఫీ కాలేదో తెలియక రైతులు అయోమయానికి, ఆందోళనకు గురవుతున్నారు.

రైతులు 70 లక్షలు.. మాఫీ చేసేది 32 లక్షలకే

రుణమాఫీకి సంబంధించి కలెక్టర్లతో నిర్వహించిన సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని, ఇందులో 70 లక్షల మందికి రుణ ఖాతాలు ఉన్నాయని, వీరందరికీ రుణమాఫీ చేస్తామని స్పష్టం చేశారు. కానీ అమల్లోకి వచ్చేసరికి మాత్రం అర్హుల సంఖ్యలో అడ్డంగా కోతపెట్టేశారు. సీఎం చెప్పిన ప్రకారం 70 లక్షల మందికి రుణమాఫీ కావాలి. కానీ ప్రభుత్వం కేవలం 32 లక్షల మందికే రుణమాఫీ చేస్తున్నట్టు తెలిసింది. ఇందుకోసం ప్రభుత్వం అత్యంత కఠిన నిబంధనలు అమలు చేసినట్టు సమాచారం. అంటే దాదాపు అర్హులైన 40 లక్షల మంది రైతులకు రుణమాఫీలో ప్రభుత్వం మొండి చేయి చూపింది.

మూడు నిబంధనలతో కోతలు

రుణమాఫీకి పాస్ పుస్తకమే ప్రామాణికమన్న సీఎం రేవంత్‌రెడ్డి ఆ తర్వాత అత్యంత కఠిన నిబంధనలను అమలు చేస్తున్నారు. ముఖ్యంగా మూడు నిబంధనల ఆధారంగా రుణమాఫీని అమలు చేస్తున్నట్టు తెలిసింది. రేషన్‌కార్డు లేని కుటుంబాలకు రుణమాఫీ చేయడం లేదు. దీంతోపాటు ఆదాయ పన్ను చెల్లించే వారికి కూడా రుణమాఫీ జాబితాలో చోటు దక్కలేదు. ఇక ప్రభుత్వ ఉద్యోగులకు కూడా రుణమాఫీలో ప్రభుత్వం చేయి చూపింది. ఈ మూడు నిబంధనల ఆధారంగా ఆయా కుటుంబాల్లోని ఒక్కరికి కూడా రుణమాఫీ చేయడం లేదు. ఈ మూడు నిబంధనల కారణంగానే మెజారిటీ రైతులు రుణమాఫీకి దూరమైనట్టు తెలిసింది. ప్రభుత్వం మాత్రం ఎలాంటి నిబంధనలు అమలు చేయలేదని చెప్తుండటం గమనార్హం. మరి ఎలాంటి నిబంధనలు అమలు చేయనప్పుడు అర్హుల సంఖ్య ఎందుకు తగ్గిందనే ప్రశ్నలకు ప్రభుత్వం నుంచి సమాధానం మాత్రం రావడం లేదు.

బడ్జెట్‌పై పూటకో మాట

రుణమాఫీ బడ్జెట్ పై ప్రభుత్వం పూటకో మాట మాట్లాడుతుండటం అనుమానాలకు తావిస్తున్నది. ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో రుణమాఫీకి రూ.40 వేల కోట్లు అవసరమవుతాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. తాజాగా దీన్ని రూ.31 వేల కోట్లకు తగ్గించారు. ఇదిలా ఉంటే బడ్జెట్లో ప్రభుత్వం రూ.26 వేల కోట్లు మాత్రమే కేటాయించింది. అంచనాలకు, అమలు లెక్కలకు, బడ్జెట్ కేటాయింపులకు పొంతన లేకుండా ఉన్నది. ఫైనల్‌గా రుణమాఫీకి రూ.31 వేల కోట్లు అవసరం అవుతాయని చెప్పిన ప్రభుత్వం.. బడ్జెట్లో రూ.26 వేల కోట్లే పెట్టడమేమిటన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అంటే అవసరం కన్నా రూ.5000 కోట్లు తక్కువ కేటాయించింది. ఈ నేపథ్యంలో ఈ మేరకు లబ్ధిదారుల సంఖ్యలో కోతపెట్టడం ఖాయమనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

ఉద్యోగ స్కీములు మోసం-కార్పొరేట్లకే లాభం

భారత ఆర్థిక వ్యవస్థ చాలా క్లిష్టమైన చౌరస్తాలో వుంది. స్థూల జాతీయోత్పత్తి (జిడిపి) పెరుగుదల రేటు ఏ విధంగానూ ఉద్యోగ కల్పనా సామర్థ్యాన్ని పెంచలేకపోతున్నది. కల్పించబడిన ఉద్యోగాలలో కూడా 57.3 శాతం స్వయం ఉపాధి రంగానివే. 18.3 శాతం ఏ ప్రతిఫలం లేని ఇంటి పనివారివైతే 45 శాతం పైగా వ్యవసాయ రంగంలో పనిచేస్తున్నారు. ఉత్పత్తి అనుసంధానిత ప్రోత్సాహకం (పిఎల్ఐ) పేరిట 2020 మార్చిలో ప్రవేశ పెట్టిన పథకం ఉత్పత్తి రంగంలో ఉపాధి కల్పించడంలో ఘోరంగా విఫలమైంది. ఏడాదికేడాది భారతీయ వస్తూత్పత్తి రంగంలో కొట్టొచ్చినట్టుగా తగ్గిపోతున్న ఉత్పాదకత 2022-23 నాటికి 2.38 శాతానికి చేరింది. అయితే మోడీ ప్రభుత్వం ఇచ్చిన ప్రోత్సాహకాలు, ఇంకా అనేక రకాలైన నిలువు దోపిడీ వరప్రసాదాలు కలగలసి దేశంలోని లిస్టెడ్ కంపెనీలు 2023-24లో అపారంగా 10.1 శాతం నికర లాభాలు పోగుపోసుకున్నాయి. ఇది 2007-08 తర్వాత కాలంలోనే అత్యధికం. ఇప్పటికొస్తే భారత ఆర్థిక వ్యవస్థ సగటున ఏటా 78.5 లక్షల ఉద్యోగాలు కల్పించవలసిన అత్యావశ్యక పరిస్థితిలో వుందని ఆర్థిక సర్వే పేర్కొన్నది. పెరిగే శ్రామిక సంఖ్య ఉద్యోగావస రాలను అందుకోవాలంటే అది తప్పనిసరి. ఉద్యోగ రంగంలో నెలకొన్న తీవ్ర సంక్షోభం లోక్‌సభ ఎన్నికలలో ఒక వేడివేడి అంశంగా ముందుకొచ్చింది. ఈ నేపథ్యంలో మోడీ మూడవ ప్రభుత్వ తొలి బడ్జెట్ ఉపాధి కల్పనకూ నూతన ఉద్యోగావకాశాలు సృష్టించడానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తుందని ఎవరైనా భావిస్తారు. కానీ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమర్పించిన బడ్జెట్ సంప్రదాయ ఉద్యోగ రంగంలో ఉద్యోగాల కల్పన పేర డొల్లతనపు మోసపూరిత చర్యలకు పాల్పడటమే చూశాం. అదే సమయంలో ఆ పేరిట కార్పొరేట్లకు ప్రభుత్వ నిధులను ఉదారంగా గుమ్మరించడమూ కనిపించింది.

మూడు స్కీముల గుట్టు

ఆర్థిక మంత్రి ఉద్యోగ కల్పన అనుసంధానిత ప్రోత్సాహకాలు (ఇఎల్ఐ) పేరిట ప్రకటించిన పథకాల పరంపర కార్పొరేట్ పండితులను విశేషంగా ఉత్సాహపర్చింది. ఇందులో మొదటిదైన ఎ స్కీము ఉద్యోగులందరికీ వర్తించేదిగా వుంటే బి, సి లు మాత్రం నిర్దిష్టమైన తరగతులకు వర్తించుతాయి. ఎ స్కీము ప్రకారం ఎవరైనా ఒక యజమాని కొత్తగా ఒక కార్మికుడిని చేర్చుకుంటే లేదా అంతకు ముందు తమ జాబితాలో లేని ఒక కార్మికుడిని ఇఎఫ్‌పివో (ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్)లో చేరిస్తే ఆ కార్మికునికి వచ్చే ఒక నెల జీతాన్ని రూ. 15,000 మేరకు ప్రభుత్వం మూడు కిస్తీల్లో చెల్లిస్తుంది. దీని అర్థమేమంటే యజమాని ఆ కార్మికుడికి చెల్లించే జీతంలో పన్నెండో వంతు నేరుగా ప్రభుత్వమే అందజేస్తుంది. ఉత్పత్తి రంగంలో యాభై మందికి తక్కువ కాకుండా ఇఎఫ్‌పివో యేతర కార్మికులను తీసుకునే యాజమాన్యాలకు బి స్కీము వర్తిస్తుంది. ఈ స్కీము కింద ప్రభుత్వం ఇఎఫ్‌పివోకు అటు ఉద్యోగులు ఇటు

యాజమాన్యం చెల్లించవలసిన వాటాను అంటే జీతంలో 24 శాతాన్ని ప్రజాధనం నుంచి నేరుగా చెల్లిస్తుంది. ఇక సి స్కీము ప్రకారమైతే ఏదైనా కంపెనీ గనక ఇద్దరు నుంచి ఐదుగురు ఉద్యోగులను తీసుకుంటే నెలకు రూ.3000 వరకూ ఇఎఫ్‌పివో లో యజమాని వాటా అందుకుంటుంది. చాలా స్పష్టంగా ప్రభుత్వం వేతనాల మొత్తంలో 32.33 శాతాన్ని ప్రజల ధనంతో చెల్లు వేస్తుందన్నమాట. ఈ పథకాలలో మరీ ప్రమాదకరమైన అంశమేమంటే ఆ కంపెనీలు ప్రతి ఏటా కొత్త ఉద్యోగులను తీసు కుంటేనే ఈ పథకం అమలువుతుంది. దీనివల్ల జరిగేదేమంటే మొదటి ఏడాది ఉద్యోగులను కేవలం నిర్ణీత కాలానికే తీసుకుని ఏడాది కాగానే పని నుంచి తొలగించేస్తాయి. ప్రభుత్వ సబ్సిడీ పొందడం కోసం రిట్రెంచిమెంటు మరింత తీవ్రం చేసేందుకు ఈ పథకాలు కారణమవుతాయి.

నిరుద్యోగ సేనల పడిగాపులే

మరో పెద్ద దెబ్బ ఇంటర్న్‌షిప్ విధానం. ఈ పథకాన్ని ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే అగ్రశ్రేణి కంపెనీల కోసం రూపొందించింది. అత్యధిక లాభాలతో నడుస్తున్న ఈ 500 కంపెనీలు తమ మొత్తం ఉత్పత్తినీ సేవలనూ కేవలం ఇంటర్న్‌లు లేదా అంప్రెంటిస్‌లతో నడిపించుకోవడానికి వీలుగా ఈ పథకం తయారైంది. వీరికి నెలకు 5000 రూపాయల స్టైఫండ్ భారం, ఒక దఫా సహాయంగా రూ. ఆరు వేల చెల్లింపు అన్నీ ప్రభుత్వమే చేస్తుంది. మిగిలిన శిక్షణా వ్యయం కూడా సిఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధుల నుంచి తీసుకోవచ్చు. ఈ కార్పొరేట్ అనుకూల ప్రభుత్వం అపఖ్యాతికరమైన ఈ పథకం ద్వారా ఉద్యోగ సంబంధాలను మరింత దుర్బలపరిచే దిశలోకి నడిపిస్తుంది. అత్యాధునికమైన యంత్రాలు, సాంకేతికత పరిజ్ఞానంతో వేగంగా నేర్చుకునే సత్తా సంతరించుకున్న కొత్త ఇంటర్న్ బ్యాచీలు మొత్తం కీలక ఉత్పత్తి ప్రక్రియకు బాధ్యత వహించాల్సిన పరిస్థితి కల్పించబడుతుంది. ఈ ఉత్పత్తి క్రమంలో పాత బ్యాచీల స్థానంలో రావడం కోసం భారీ నిరుద్యోగ సైన్యాలు లేదా వృత్తి విద్యా సాంకేతిక శిక్షణ పొందిన వారు ఫ్యాక్టరీల గేట్ల దగ్గర పడిగాపులు పడి నిరీక్షించాల్సి వస్తుంది.

మరింత బిగజారుడుకే !

ఈ విధంగా ప్రభుత్వ ఖజానా నుంచి నిధులు తరలించి ప్రైవేటు భోషాణాలు నింపడం వల్ల నిరుద్యోగ సమస్య ఇసుమంతైనా పరిష్కారం కాదు. లాభార్జనతో ముడిపడిన ఉత్పత్తిని పెంచడ మంటే దాంట్లో ఎలాంటి చెల్లింపులేని శ్రామిక శక్తి వాటా పెంచడమే. ఇఎల్ఐ, ఇంటర్న్‌షిప్ స్కీము లు తీసుకు రావడం ద్వారా కార్పొరేట్లకు ఉచిత శ్రామిక బలగాన్ని సమకూర్చి పెట్టేందుకు మోడీ సర్కారు బరితెగించి ప్రయత్నిస్తున్నది. కానీ మరో వైపున ప్రజల కొనుగోలు శక్తి క్షీణిస్తుండడం వల్ల మొత్తం గిరాకీ నిరంతరాయంగా పడిపోతున్నది. దాంతో నికర అమ్మకాలు తగ్గిపోతున్నాయి. ఉత్పత్తితో ముడిపడిన లాభాలూ వాస్తవరూపం దాల్చడం లేదు. అది ఉత్పత్తి సంబంధమైన ఆలోచనల నుంచి ప్రైవేటు పెట్టుబడులను దెబ్బతీస్తున్నది. కార్పొరేట్ ఆదాయం పెరుగుదల స్థిరంగా స్పెక్యులేషన్ మార్గంలోనే మళ్లించ బడుతున్నది. ప్రభుత్వం కార్పొరేట్లకు ఈ స్కీములతో సబ్సిడీలు ఇవ్వొచ్చునేమో గానీ ఆర్థిక వ్యవస్థ పరిస్థితి, ప్రజల జీవన స్థితిగతులు మాత్రం మరింత దిగజారతాయి.

ఎవరి కోసం భూ ఆక్రమణల (నిషేధ) చట్టం

భూకబ్జాలను అరికట్టడానికి, కబ్జాదారులకు కఠిన దండన విధించడానికి ఆంధ్రప్రదేశ్ భూ ఆక్రమణల (నిషేధం) చట్టం 2024 తీసుకు వస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. జులై 15న జరిగిన క్యాబినేట్ సమావేశం అనంతరం రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ మీడియాకు తెలియజేశారు. గుజరాత్ భూ ఆక్రమణల (నిషేధం) చట్టం 2020 ఆధారంగా త్వరలోనే కొత్త చట్టం తెస్తామని ప్రకటించారు. వైసిపి ప్రభుత్వ హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, దేవదాయ, వక్ఫ్ భూములను ఆ పార్టీ నేతలు, ప్రజా ప్రతినిధులు కబ్జా చేశారు. వారిని గుర్తించి కఠినంగా శిక్షిస్తామని, ఆక్రమణకు గురైన భూములను వెనక్కి తీసుకుంటామని చెప్పారు. భూ కబ్జాదారులను శిక్షిస్తే ప్రజాతంత్ర వాదులందరూ హర్షిస్తారు. కాని ఈ చట్టం మాటున పేదల పోరాటాలను అణచివేయడానికి ప్రయత్నిస్తే ప్రజలు హర్షించరు. మన రాష్ట్రంలో స్వాతంత్ర్యానంతరం వామపక్షాలు, ప్రజా సంఘాల పోరాటాల ఫలితంగా భూ సీలింగ్ చట్టం, కౌలుదారీ హక్కుల చట్టం, 1/70 చట్టం, 9/77 అసైన్డ్ చట్టాలు వచ్చాయి. పాలకవర్గాలకు ఇష్టం ఉన్నా లేకపోయినా ఉద్యమాలకు తలొగ్గి దళిత, గిరిజన, బలహీన వర్గాలకు చెందిన సుమారు 25 లక్షల పేద కుటుంబాలకు 33 లక్షల ఎకరాల భూమి ప్రభుత్వాలు పంపిణీ చేసినట్లు లెక్కలు తెలియజేస్తున్నాయి. వీటిలో సుమారు 15 లక్షల ఎకరాల భూమిని పిఓటి 9/77 చట్టాన్ని ఉల్లంఘించి ప్రజా ప్రతినిధులు, రాజకీయంగాను, ధనబలం, కండ బలం కల్గిన నాయకులు అక్రమంగా, దౌర్జన్యంగా ఆక్రమించుకున్నట్లు 2006 నుండి ప్రభుత్వాలు చెబుతూనే ఉన్నాయి. కాని రాష్ట్రంలో పిఓటి యాక్ట్ (భూ నిషేధ చట్టం) ప్రకారం ఆక్రమించుకున్న వారిపై 6 నెలలు జైలు శిక్ష, జరిమానా విధించాలి, ఆక్రమించుకున్న భూములను తిరిగి పేదలకు ఇవ్వాలి. ఈ చట్టం చేసిన నాటి నుండి (1977) నేటి వరకు కాంగ్రెస్, తెలుగుదేశం, వైసిపి ప్రభుత్వాలే రాష్ట్రాన్ని పాలించాయి. కాని ఇప్పటి వరకు ఒక్క భూ కబ్జాదారుని మీద కూడా కేసు పెట్టి జైలుకు పంపలేదు. జరిమానా విధించి వసూలు చేయలేదు. కనీసం ఒక్క పేదవానికైనా తిరిగి భూమిని ఇప్పించారా? అంటే ఎక్కడా అమలు జరిగిన దాఖలాలే లేవు. అసైన్డ్ చట్టం ప్రకారం పేదల భూమి పేదలకివ్వాలని ఆందోళన చేసిన ప్రజా సంఘాలు, సామాజిక సంస్థలు,

వామపక్ష పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, పేదలపై క్రిమినల్ కేసులు, రౌడీషీటర్ కేసులు పెట్టి జైళ్ళకు పంపారు. వారు నేటికీ కోర్టులు చుట్టూ తిరుగుతున్నారు. ఒక్క భూ కబ్జాదారుడు కూడా జైలుకు వెళ్ళలేదు. వేలాది ఎకరాలను పెద్దలు, ఉన్నతాధికారులు ఆక్రమించుకున్నారని, వీటిని తిరిగి తీసుకోవాలని కోనేరు రంగారావు భూ కమిటి, ప్రజా సంఘాలు చెప్పినా ఏ ఒక్కరి నుండి ఒక్క ఎకరం భూమి కూడా స్వాధీనం చేసుకొని పేదలకు ఇవ్వలేదు. ఏ కోర్టూ శిక్షించలేదు. నేడు తెలుగుదేశం ప్రభుత్వం తెస్తామని చెబుతున్న భూ ఆక్రమణల (నిషేధం) చట్టం 2024 కూడా అలాగే మిగులుతుందా! ఉన్న చట్టాలనే అమలు చేయకపోగా కొత్త చట్టాలను తెచ్చి అమలు చేస్తారంటే ఎలా నమ్మగలం గుజరాత్ తరహాలో చట్టం తెస్తామని చెప్పారు. గుజరాత్ భూ ఆక్రమణల (నిషేధం) చట్టం 2020లో ఏముందో ఒకసారి పరిశీలిద్దాం. ఈ చట్టం 2020 అక్టోబర్ 9 నుండి అమల్లోకి వచ్చింది. ఈ చట్టంలోని సెక్షన్ 2(4) ప్రకారం ఎవరైనా భూమిని అక్రమంగా స్వాధీనం చేసుకున్నా లేదా డబ్బు ఆశ చూపి వేరే వారి నుండి ఆక్రమించుకున్నా, చట్ట విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టినా, భూమిపై అనధికారికంగా, అక్రమంగా అద్దె (డబ్బు) వసూలు చేసినా లేదా భూ ఆక్రమణలకు సహాయం చేసినా, ప్రోత్సహించినా, వారి పక్షాన నిలబడినా భూ ఆక్రమణదారుల కిందకి వస్తారు. అటువంటి భూములను కౌలుకి తీసుకున్నా, ఆ భూములలో పేదలు పని చేసినా నేరస్తులుగా పరిగణించబడతారు. నేరం రుజువైతే 10 నుండి 14 ఏళ్ళ జైలు శిక్ష, ఆ భూమి విలువను బట్టి జరిమానా విధించబడుతుంది. సెక్షన్ 6(1) ప్రకారం ఈ చట్టాన్ని ఉల్లంఘించి పరిశ్రమ లేదా ఏదైనా కంపెనీ నిర్మించి ఉంటే కూడా శిక్షార్హులు. ఈ ఆక్రమణ తమకు తెలియకుండా జరిగిందని లేదా ఆక్రమణ జరగకుండా ఆపామని పరిశ్రమాధిపతులు రుజువు చేసుకుంటే శిక్ష నుండి మినహాయింపు ఇస్తారు. పై సెక్షన్లను బట్టి ఈ చట్టం ప్రకారం పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలకు, పెద్దలకు శిక్ష విధించే కంటే కూడా చారెడు భూమి కోసం పోరాడే ప్రజా ఉద్యమకారులపై ఉక్కుపాదం మోపడానికే గుజరాత్ ప్రభుత్వం ఈ చట్టం తెచ్చినట్లు కన్పిస్తుంది.

సెక్షన్ 7 - న్యాయస్థానాల పాత్ర

రాష్ట్ర ప్రభుత్వం గుజరాత్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి సమ్మతితో ఒకటి లేదా ఎక్కువ ప్రత్యేక న్యాయస్థానాలను ఏర్పాటు చేస్తుంది. ఈ కోర్టులకు జిల్లా సెషన్స్ న్యాయమూర్తిని నియమిస్తారు. దీనికి ప్రభుత్వం తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ఉంటారు. ఈ కోర్టులు భూ కబ్జాలను అరికట్టడానికి కలెక్టర్ నాయకత్వంలో నియమించిన కమిటీ సభ్యులు ఫిర్యాదు చేసినా లేదా కోర్టే సుమోటాగా చేపట్టినా లేదా ఎవరైనా ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకుంటారు. కేసు బనాయించబడ్డ వ్యక్తి పూర్తి ఆధారాలతో, రాత పూర్వకంగా తనే స్వయంగా కోర్టు ముందు ఆధారాలు సమర్పించుకోవచ్చు. నేరం రుజువైతే జైలు శిక్షతో పాటు అతను లేదా వారు ఆక్రమించుకున్న భూమి ఆ రోజు మార్కెట్టు విలువ ఎంత ఉంటే అంత మొత్తం నష్ట పరిహారం చెల్లించాలి. అదే ప్రభుత్వ భూములైతే ఆక్రమించుకున్న నాటి నుండి ఆక్రమణదారులు ఎంత చెల్లించాలో కోర్టు నిర్ణయిస్తుంది. ఈ కేసులన్నిటినీ 6 నెలల లోపు పరిష్కారం చేయాలి. ఒక వేళ కోర్టు పరిష్కరించకపోతే రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తుంది. అప్పుడు ప్రభుత్వం తమకు నచ్చిన పద్ధతిలో నిర్ణయం తీసుకుంటుంది. గడిచిన మూడేళ్ళలో గుజరాత్ ప్రభుత్వం ఎంతమంది భూ కబ్జాదారులకు శిక్ష విధించిందనేది పరిశీలిస్తే వాస్తవం విదితమవుతుంది. మన రాష్ట్రంలో ఇప్పటికే 1973 భూ సీలింగ్ చట్టం, కౌలుదారుల హక్కుల చట్టం అమలులో ఉన్నాయి. 1973 తర్వాత మన రాష్ట్రంలో అనేక సాగునీటి ప్రాజెక్టులు, నూతన వంగడాలు, ఉత్పాదకత పెరగడం వల్ల లక్షలాది ఎకరాల మిగులు భూములు లభ్యమవుతాయని కోనేరు రంగారావు భూ కమిటి నివేదిక సమర్పించింది. ఈ నివేదిక ప్రకారం 2014 నుండి నేటి వరకు వైసిపి, తెలుగుదేశం ప్రభుత్వాలే అధికారంలో

ఆగస్టులో విదేశీ పర్యటనకు వెళ్లనున్న రాష్ట్రపతి.. ఏఏ దేశాలంటే..!

భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆగస్టు నెలలో విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. ఆగస్టు 5 నుంచి 10 వరకు రాష్ట్రపతి ఆయా దేశాలను సందర్శించనున్నారు. ఆగస్టు 5-10 మధ్య ఫిజీ, న్యూజిలాండ్, తైమూర్-లెస్టేలో ద్రౌపది ముర్ము పర్యటించనున్నారు. ఫిజీ ప్రెసిడెంట్ రతు విలియమ్ మైవలిలీ కటోనివెరే ఆహ్వానం మేరకు ఫిజీని ముర్ము సందర్శిస్తారు. 05-06 తేదీల్లో ఈ పర్యటన కొనసాగనుంది. భారతదేశం నుంచి ఒక దేశాధినేత ఫిజీకి వెళ్లడం ఇదే తొలిసారి. పర్యటనలో భాగంగా ప్రెసిడెంట్ ముర్ము ఆగస్టు 2024, 07-09న న్యూజిలాండ్ గవర్నర్ జనరల్ డామ్ సిండి కిరో ఆహ్వానం మేరకు న్యూజిలాండ్‌ను సందర్శిస్తారు. అలాగే అధ్యక్షుడు జోస్ రామోస్-హొర్టా ఆహ్వానం మేరకు ప్రెసిడెంట్ ముర్ము 10 ఆగస్టు, 2024న డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ తైమూర్-లెస్టేను సందర్శించనున్నారు. అనంతరం ఇండియాకు తిరిగి రానున్నారు. ఈ మేరకు రాష్ట్రపతి కార్యాలయం తెలిపింది.ద

కేజ్రీవాల్ బెయిల్‌పై హైకోర్టు తీర్పు రిజర్వ్

ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ముఖ్యమంత్రి కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌పై జస్టిస్ నీనా బన్సల్ కృష్ణ సోమవారం విచారణ జరిపారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్‌పై మొదట విచారణ ట్రయల్ కోర్టులో జరగాలని సీబీఐ తెలిపింది. కేజ్రీవాల్ సహా ఆరుగురిపై చార్జ్‌షీట్ దాఖలు చేసినట్లు హైకోర్టుకు సీబీఐ తెలిపింది. కేసు దర్యాప్తును కేజ్రీవాల్ ప్రభావితం చేస్తున్నారని.. కేజ్రీవాల్ అరెస్ట్ తర్వాత అనేక ఆధారాలు వెలుగులోకి వచ్చాయని సమగ్ర దర్యాప్తు జరిపి చార్జ్‌షీట్ దాఖలు చేసినట్లు న్యాయస్థానానికి సీబీఐ తెలిపింది. ఇదిలా ఉంటే లిక్కర్ పాలసీకి సంబంధించి సీబీఐ కేసులో కేజ్రీవాల్‌కి వ్యతిరేకంగా ఎటువంటి ఆధారాలు లేవని.. రికవరీ కూడా లేదని కేజ్రీవాల్ తరపు న్యాయవాది అభిషేక్ సింఘ్వి తెలిపారు. లిక్కర్ పాలసీ ఆమోదంపై కేజ్రీవాల్‌తో పాటు ఢిల్లీ ఎల్జీ సహా 15 మంది సంతకం చేశారరని.. వారిని ఎందుకు నిందితులుగా సీబీఐ చేర్చలేదని సింఘ్వి ప్రశ్నించారు. సీబీఐ కేసులో కేజ్రీవాల్ సూత్రధారి అంటున్నారని.. కానీ ఆయనకు వ్యతిరేకంగా ఆధారాలు లేవన్నారు. విజయ్ నాయర్‌కి సీబీఐ కేసులో బెయిల్ వచ్చిందని.. కేజ్రీవాల్‌కు కూడా బెయిల్ ఇవ్వాలని అభిషేక్ సింఘ్వి కోర్టును కోరారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో మార్చి 21న ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. అనంతరం తీహార్ జైలుకు తరలించారు. ఆ మధ్య ట్రయల్ కోర్టులో రెగ్యులర్ బెయిల్ వచ్చింది. దీనిపై ఈడీ హైకోర్టుకు వెళ్లడంతో స్టే విధించింది. దీంతో బెయిల్ వచ్చినట్లే వచ్చి.. బ్రేక్ పడింది. మరోవైపు ఆయన ఆరోగ్యంపై ఆప్ ఆందోళన వ్యక్తం చేస్తోంది.

ఫ్రాన్స్ ఒలింపిక్స్ క్రీడల సమయంలో కొనసాగుతున్న విధ్వంసకాండ..

అల్లరిమూకలు ఫ్రాన్స్‌ని అతలాకుతలం చేస్తున్నాయి. ముఖ్యంగా పారిస్‌లో ఒలింపిక్స్ క్రీడలు జరుగుతున్న నేపథ్యంలో అక్కడి ప్రభుత్వానికి విద్రోహులు సవాల్ విసురుతున్నారు. తాజాగా ఈ హింస ఫైబర్, మొబైల్ నెట్వర్క్, ల్యాండ్‌లైన్ సర్వీసుల్ని తాకింది. ఫ్రాన్స్ చుట్టూ ఉన్న నగరాలు పారిస్ ఒలింపిక్స్ 2024 నిర్వహిస్తున్న తరుణంలో విధ్వంసకారులు మల్టీ టెలికమ్యూనికేషన్ లైన్లకు అంతరాయం కలిగించారు. ఫైబర్ లైన్లు, మొబైల్ సేవలపై ప్రభావం పడినట్లు ఫ్రెంచ్ ప్రభుత్వం సోమవారం వెల్లడించింది. అంతకుముందు, పారిస్ ఒలింపిక్స్ గేమ్స్ ప్రారంభం కావడానికి కొన్ని గంటల ముందు ఫ్రాన్స్ చుట్టూ ఉన్న రైలు నెట్వర్క్‌పై విద్రోహ శక్తులు దాడి చేశాయి. పలు స్టేషన్లలో వ్యవస్థలను కాల్చి బుగ్గి చేశారు. ఆ తర్వాత ప్రస్తుతం కమ్యూనికేషన్ నెట్వర్క్‌ని ధ్వంసం చేశారు. అయితే, దీని ప్రభావం ఒలింపిక్స్‌పై పడిందా లేదా..? అనేది అస్పష్టంగా ఉంది. డిజిటల్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ స్టేట్ సెక్రటరీ మెరీనా ఫెరారీ, ఆదివారం నుండి సోమవారం వరకు రాత్రిపూట అనేక ప్రాంతాలలో టెలికమ్యూనికేషన్స్ మౌలిక సదుపాయాలకు నష్టం జరిగిందని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ పిరికిపంద, బాధ్యతారాహిత్యమైన చర్యల్ని ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఒలంపిక్ సాకర్ మరియు సెయిలింగ్ పోటీలను నిర్వహిస్తున్న మార్సెయిల్ చుట్టూ ఉన్న ప్రాంతంతో సహా కనీసం ఆరు అడ్మినిస్ట్రేటివ్ విభాగాలు ప్రభావితమయ్యాయని ఫ్రెంచ్ పోలీసు వెల్లడించారు. దక్షిణ ఫ్రాన్స్‌లోని పలు ప్రాంతాల్లో ఉద్దేశపూర్వకంగా విద్యుత్ క్యాబినెట్‌లలోని వైర్లను కత్తిరించారని, లక్సెంబర్గ్ సమీపంలోని మీస్ ప్రాంతంలో మరియు పారిస్ సమీపంలోని ఓయిస్ ప్రాంతంలోని ఇన్‌స్టాలేషన్లను లక్ష్యంగా చేసుకుని విధ్వంసానికి దిగారని అక్కడి అధికారులు తెలిపారు. ఈ దాడుల తర్వాత ఒక వామపక్ష తీవ్రవాదిని ఫ్రెంచ్ పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం విధ్వంసకారులు ఫ్రాన్స్ హై-స్పీడ్ రైలు నెట్‌వర్క్‌పై సిగ్నల్ సబ్‌స్టేషన్లు , కేబుల్‌లను లక్ష్యంగా చేసుకుని సమన్వయంతో దాడులు చేశారు. పారిస్ ఒలింపిక్స్ ప్రారంభ వేడుకలకు కొన్ని గంటల ముందు తెల్లవారుజామున జరిగిన దాడి కారణంగా ప్రయాణానికి అంతరాయం ఏర్పడింది. సోమవారం ఉదయం సాధారణ రైలు రాకపోకలు పునరుద్ధరించబడ్డాయి, అయితే సుమారు 8,00,000 మంది ప్రజలు గణనీయమైన అంతరాయాలను ఎదుర్కొన్నారు.

ఇజ్రాయిల్-హిజ్బొల్లా మధ్య యుద్ధ మేఘాలు.. లెబనాన్‌లోని ఇండియన్స్‌కి కేంద్రం జాగ్రత్తలు..

ఇజ్రాయిల్, మిలిటెంట్ సంస్థ హిజ్బోల్లా మధ్య ఘర్షణ తీవ్రం అయ్యే అవకాశం కనిపిస్తోంది. శనివారం లెబనాన్ నుంచి హిజ్బోల్లా మిలిటెంట్ల దాడి చేయడంతో ఇజ్రాయిల్ గోలన్ హైట్స్‌లో పిల్లలతో సహా 12 మంది మరనించారు. ఈ రాకెట్ దాడికి ఖచ్చితంగా ప్రతీకారం ఉంటుందని ఇజ్రాయిల్ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ఇజ్రాయిల్-లెబనాన్ మధ్య ఎప్పుడైనా యుద్ధం జరిగే అవకాశం కనిపిస్తోంది. ఇదిలా ఉంటే, ఈ ఘర్షణ వాతావరణం కారణంగా లెబనాన్ బీరూట్ విమనాశ్రయాలని విమానాలు రద్దు చేయబడటంతో పాటు కొన్ని ఆలస్యంగా నడుస్తున్నాయి. మరోవైపు ఇజ్రాయిల్ డ్రోన్ దాడిలో లెబనాన్ దక్షిణ ప్రాంతంలో ఇద్దరు మరణించారు. ఈ నేపథ్యంలో భారత్ కూడా ఈ పరిణామాలపై అలర్ట్ అయింది. లెబనాన్‌లోని భారతీయులు "జాగ్రత్త"గా ఉండాలని బీరూట్‌లోని భారత రాయబార కార్యాలయం సోమవారం సూచనలు జారీ చేసింది. లెబనాన్‌లోని భారతీయ పౌరుల కోసం ఎంబసీ అత్యవసర ఫోన్ నంబర్ మరియు ఇమెయిల్ ఐడిని విడుదల చేసింది మరియు ఎంబసీతో టచ్‌లో ఉండాలని వారికి తెలిపింది. "cons.beirut@mea. gov.in లేదా అత్యవసర ఫోన్ నంబర్ ం96176860128" లను అందుబాటులో ఉంచింది. ఏ క్షణానైనా యుద్ధం జరిగే అవకాశం ఉండటంతో ప్రపంచం ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తోంది. అక్టోబర్ 07 నాటి దాడి తర్వాత ఇజ్రాయిల్-హమాస్ మధ్య యుద్ధం తీవ్రమైంది. హమాస్‌ని పూర్తిగా నాశనం చేసే దాకా యుద్ధం ఆపేది లేదని ఇజ్రాయిల్ పలుమార్లు స్పష్టం చేసింది. ఇదిలా ఉంటే హమాస్‌కి ఇరాన్ మద్దతు ఉన్న మిలిటెంట్ గ్రూప్ హిజ్బొల్లా మద్దతు తెలియజేసింది. లెబనాన్ దక్షిణ ప్రాంతం నుంచి ఇజ్రాయిల్ ఉత్తర ప్రాంతంపై తరుచుగా దాడులకు తెగబడుతోంది.

ప్రశ్నించే ప్రతిపక్షం అవసరమే..!

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014 లో ఉద్యమ పార్టీ అయిన టీఆర్ఎస్‌కు 63 స్థానాలతో ప్రజలు అధికార అవకాశం ఇచ్చారు. అంటే దాదాపు ఇంకా సగం మందికి ప్రతిపక్ష హోదాని తెలంగాణ సమాజం కట్టబెట్టింది. నాడు తెలంగాణ కోసం పుట్టిన పార్టీకి అవకాశం ఇస్తూనే వాళ్లని ప్రశ్నించేందుకు మిగతా పార్టీలకు కూడా అవకాశం ఇచ్చారు. కానీ కేసీఆర్ అందుకు భిన్నంగా కాంగ్రెస్, టీడీపీ, వైసీపీ, బీఎస్పీ, సీపీఐ పార్టీల నుంచి నాయకులను పార్టీలో చేర్చుకుంటూ పోయాడు. దీంతో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంగా ఉన్నప్పటికీ అసెంబ్లీలో ప్రజల తరఫున ప్రశ్నించే వారి సంఖ్య తగ్గిపోయింది. అదగందే అమ్మైనా అన్నం పెట్టదంటారు. అలాంటిది రాజకీయాల్లో ప్రశ్నిస్తే తప్ప సమాధానం దొరకని పరిస్థితి. ఎవరూ ఔనన్న కాదన్నా తెలంగాణ రాష్ట్రాన్ని కొట్లాడి తెచ్చుకున్నమన్నది వాస్తవం. ఏ రాజకీయ పార్టీ కూడా అడగ్గానే ఇవ్వలేదు. ఇందుకోసం సుదీర్ఘ పోరాటం జరిగింది. రాష్ట్ర ఏర్పాటు కోసం ఎంతో మంది ప్రశ్నించి నిలదీసి ఎదురుతిరిగారు. ఎందరో అమరులయ్యారు. అలాంటి తెలంగాణ సిద్ధించి 10 సంవత్సరాలైనా ఇప్పటికీ బలమైన ప్రతిపక్షం ఉండకుండాపోతోంది. తద్వారా ప్రశ్నించే గొంతుకలు అసెంబ్లీలో లేకుండా పోతున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ శాతం ఏపీకి చెందిన ఎమ్మెల్యేలే ఉండేవారు. దాంతో తెలంగాణ తరుఫున ప్రశ్నించే వాళ్ల శాతం తక్కువగా ఉండడంతో అభివృద్ధి, సంక్షేమం విషయంలో కుంటుపడింది. కానీ ఇప్పుడు రాష్ట్రం సిద్ధించిన తర్వాత మూడోసారి ప్రభుత్వ ఏర్పాటు జరిగింది. అయినా కూడా అసెంబ్లీలో అలాంటి పరిస్థితులే కనబడుతున్నాయి.

రెండోసారి గెలిపిస్తే.. ఇంత నిర్వాకమా

దశాబ్దాలుగా నలిగిపోయిన రాష్ట్రాన్ని ఒక్కసారిగా మార్చడం ఎవరివల్ల కాదని మరోసారి తెలంగాణ ప్రజలు 2018 ఎన్నికల్లో కూడా మళ్లీ బీఆర్ఎస్ పార్టీకే అవకాశం కల్పించారు. పైగా ఈసారి ప్రజలు 88 సీట్లతో అధికారం కట్టబెట్టారు. ఆ గెలుపుతో వేరే పార్టీ నుండి ఎమ్మెల్యేలను చేర్చుకునే అవసరమే లేదు.. అయినప్పటికీ కేసీఆర్ ఎమ్మెల్యేల చేరికలను స్వాగతించాడు. ఏకంగా కాంగ్రెస్ శాసనసభ పక్షాన్ని విలీనం చేసుకుని మిత్రపక్షమైన ఎంఐఎంకు ప్రతిపక్ష హోదా కల్పించారు. ఇక అసెంబ్లీలో మిత్రుడే ప్రతిపక్షమైతే అధికార పార్టీని ప్రశ్నించే వాళ్లు లేకపోవడాన్ని ప్రజలు గమనిస్తూ వచ్చారు. కొత్త కొత్త పథకాలు తీసుకువచ్చినా, వివిధ రకాల కారణాల వల్ల ఎమ్మెల్యే ల చేరికలను స్వాగతించడం, పాలనను ఫాంహౌజ్‌కే పరిమితం చేయడం, ఎమ్మెల్యేల పనితీరును ప్రశ్నించకపోవడం, మొదలైన అంశాలను పట్టించుకోకపోవడంతో ప్రజల్లో వ్యతిరేకత వచ్చింది. పైగా ప్రజలకు అన్నీ చేస్తున్నాం కదా ఇంకా ప్రతిపక్ష అవసరమేం ఉంది అని బీఆర్ఎస్ నేతలు మాట్లాడిన సందర్భాలు కూడా ఉన్నాయి. ప్రశ్నించే వారు లేకపోయేసరికి అన్ని కరెక్టుగానే ఉన్నాయనుకొని తమ తప్పులు తెలుసుకోలేకపోయారు. ప్రజల సమస్యలు పూర్తి స్థాయిలో నాయకుల దగ్గరకు వెళ్లేవి కావు. పోరాడడానికి ప్రతిపక్షం లేదు. ఇక ఓడిన నాయకులు ప్రశ్నిద్దామంటే అధికారం లేని వాళ్లు వేసే ప్రశ్నలకు అంతగా విలువ లేకుండా ఉన్న పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడింది. దీంతో ప్రజలు ఈసారి కచ్చితంగా అధికారం మార్చాలని డిసైడయ్యారు. అలాగని మొత్తం ఒకరి వైపు మళ్లలేదు. అధికారం కాంగ్రెస్‌కి అప్పజెప్పి ప్రతిపక్ష పాత్రని బీఆర్ఎస్‌కి అప్పజెప్పారు. ఈ సారి కాంగ్రెస్‌కు 63 స్థానాలు తమ మిత్రపక్షం సీపీఐకి 1 స్థానాన్ని కట్టబెట్టారు. తెలంగాణ సిద్ధించిన తర్వాత ఎలాంటి తీర్పునిచ్చారో మళ్లీ ఇప్పుడు అదే తీర్పును ఇచ్చారు. అప్పుడు, ఇప్పుడు ప్రజలు చాలా తెలివిగా వ్యవహరించారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి జరగాలంటే అధికార, ప్రతిపక్షాలు పోటా పోటీగా ఉండాలని ఈ విధంగా తీర్పునిచ్చారు.

బలమైన ప్రతిపక్షం లేకుంటే!

అయితే ఇక్కడ కాంగ్రెస్ పార్టీ తమ అధికారాన్ని ఎక్కడ కూల్చేస్తారేమో అనే భయంతో వలసలను ప్రోత్సహిస్తున్నట్లుగా చెబుతుంది. అయితే ఇప్పటికే 10 మంది వరకు చేరారు. కాబట్టి కాంగ్రెస్ బలం 75కి చేరింది. ఇప్పుడున్న ఈ బలం కాంగ్రెస్‌కు సరిపోతుంది. కానీ, అది ఇంతటితో ఆపకుండా గతంలో వాళ్లు చేశారుగా మేం చేస్తే తప్పేముంది? అన్నట్లుగా మిగతా వాళ్లను కూడా చేర్చుకోవాలని, వాళ్లు కాంగ్రెస్‌లోకి రావడానికి ఇష్టపడుతున్నారనే సందేశాన్ని ప్రజల్లోకి పంపిస్తున్నారు. ఇది తప్పు. ఇలా చేస్తే మాత్రం కాంగ్రెస్ పార్టీ పప్పులో కాలేసినట్లే.. గతంలో బీఆర్ఎస్ కూడా విపక్ష సభ్యుల సంఖ్యను భారీగా అసెంబ్లీలో తగ్గించి, ప్రశ్నించే వాళ్లను లేకుండా చేసింది. ఇప్పుడు కాంగ్రెస్ కూడా బీఆర్ఎస్ పార్టీని విలీనం చేసుకోవడం వల్ల అప్పటి పరిస్థితే మళ్లీ అసెంబ్లీలో ఏర్పడుతుంది. బలమైన ప్రతిపక్షం లేకుండా పోతుంది. దీనిని ప్రజలు సహించరని నాయకులు గుర్తుపెట్టుకోవాలి.

వలసలను ఆపేస్తేనే మంచిది

కాబట్టి కాంగ్రెస్ ఇప్పటికి చేరికలను ఆపేస్తే ప్రతిపక్షంగా బీఆర్ఎస్ కొంచెం బలంగా ఉంటుంది. వీరికి తోడుగా బీజేపీ, ఎంఐఎం పార్టీలు ప్రజల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నించడం, సలహాలివ్వడం వంటివి చేస్తాయి. రాష్ట్రంలో సమపాళ్లతో కూడిన పాలన ఉంటుంది. బలమైన ప్రతిపక్షం ఎంత అవసరమో కూడా మొన్న జరిగిన లోక్‌సభ సమావేశాల్లో జరిగిన చర్చల ద్వారా దేశ ప్రజలకు అర్థమైంది. కాబట్టి దేశంలోనైనా, రాష్ట్రంలోనైనా బలమైన ప్రతిపక్షం మంచిదే. ఇప్పటికే కాంగ్రెస్ రాష్ట్రంలో ఇంకా 10 సంవత్సరాలు తమదే అధికారం అని చెప్పుకుంటుంది. కాబట్టి గత ప్రభుత్వ తప్పిదాలను చేయకుండా వారు కోరుకున్నట్టే ప్రజాపాలన చేస్తే తప్పకుండా మళ్లీ వాళ్లదే అధికారం అవుతుందనడంలో సందేహం లేదు.

కులగణన దేశ ప్రగతికి దిక్సూచి!

అనేక గణాంక వివరాల ప్రకారం, కుల సంఘాల ప్రకారం, దేశంలో 80 శాతం జనాభా ప్రభుత్వ రాయితీలతో అభివృద్ధిలోకి రావాలని ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. లోపభూయిష్టమైన వృద్ధి ఫలితం ఇది. ప్రభుత్వ ఉద్యోగాలు గణనీయంగా తగ్గిపోయాయి. పేదరికం పెరిగిపోయింది. కులాల గణాంకాలు లేకపోతే పేదరికం నిరుద్యోగున్ని అంచనా వేయలేము. చక్రవ్యూహంలో చిక్కుకున్న అభిమన్యుడి లాగా ప్రభుత్వం గతి ఇటు రాజ్యాంగం అటు ప్రజాస్వామ్యం వైఫల్యంతో దేశంలో 80 శాతం మంది తమను ఆదుకోవాలని అంటున్నారు. ప్రజల్లో ఈ దుస్థితి మార్చాలి. దేశ జనాభా ప్రస్తుతం 144 కోట్లకు చేరుకుంది. వీరి లో 11 శాతం ప్రజలు అంటే, 16 కోట్ల మంది ప్రజలు పేదరికంలో ఉన్నారని ఒక అంచనా. అయితే మన స్థూల జాతీయోత్పత్తి ప్రకారం తలసరి ఆదాయం 2400 డాలర్లు. అంటే సుమారు రెండు లక్షల రూపాయలు. ఆ మేరకు అందరూ దేశంలో ఆదాయాలు పొందడం లేదు. అందుకే 80 కోట్ల మందికి ఉచితంగా ఐదు కిలోల బియ్యం ఇస్తున్నాం.అయితే వారందరూ పేదలేనా? పేదరికం గురించి మాట్లాడే వారే లేరు, పేదరికపు లెక్కలు అసలే లేవు. దేశంలో ఒకే ఒక శాతం ఉన్నత ఆదాయ వర్గాల వారి దగ్గర 40% పైగా దేశ సంపద ఉందని మరొక అంచనా.

పేదరికం, నిరుద్యోగం ఎవరి సొత్తు

నివేదిక ప్రకారమైతే.. ఉన్నత ఆదాయ వర్గాలకు చెందిన 10 శాతం జనాభా దగ్గర 77% జాతీయ సంపద ఉన్నది. ఆదాయాలు అందరికీ సమానంగా అందడం లేదు. పెరుగుతున్న ఆదాయాలను పేదలు పొందలేకపోతున్నారు. ఇలా ఆదాయ అసమానతులతో పేదరికంతో నిరుద్యోగంతో ఉన్నది ఎవరు? వెనుకబడిన కులాలే కదా. వారి ఆర్థిక పరిస్థితులు తెలుసుకోవాలంటే కులగణన అవసరమే కదా! లేకపోతే ఆదాయ అసమానతలు పేదరికాన్ని ఎలా తొలగించగలము. అనేక గణాంక వివరాల ప్రకారం, కుల సంఘాల ప్రకారం దేశంలో 80 శాతం జనాభా ప్రభుత్వ రాయతీలతో అభివృద్ధిలోకి రావాలని తాపత్రయపడుతున్నారు. లోపభూయిష్టమైన వృద్ధి ఫలితం ఇది. ప్రభుత్వ ఉద్యోగాలు గణనీయంగా తగ్గిపోయాయి పేదరికం పెరిగిపోయింది.

కులగణనను ఇక వ్యతిరేకించలేరు..

కులాల గణాంకాలు లేకపోతే పేదరికం, నిరుద్యోగులను అంచనా వేయలేము. కులం వర్గం ఒకటిగా ఉన్న మన సమాజాన్ని సమసమాజంగా ఎలా మార్చేది నిలువునా చీలిన సమాజాన్ని సమాంతర పరిచేదెవరు? కులాల సామాజిక ఆర్థిక స్థితిగతులు తెలియకుంటే ప్రభుత్వాలు చేపట్టే పథకాలు ఉపాధి అవకాశాలు ఎలా పేదలకు చేరుతాయి? ఇంతకీ కులగణన వలన జరిగే లాభాలేమిటి? కులగణన వలన మాత్రమే ఓబీసీ కులాలకు సమా నత్వం, సామాజిక న్యాయం, సాధ్యమవుతాయా? అంటే వారి సామాజిక విద్యా ఆర్థిక వెనుకబాటుతనం కులగణన వల్ల తేటతెల్లమవుతుంది కాబట్టి, దానికి అనుగుణంగా ప్రణాళికలు రచించి వారి అభివృద్ధికి సంక్షేమానికి కృషి చేయడానికి వీలు ఏర్పడుతుంది. కులగణన ఈ దేశానికి ఒక దిశా నిర్దేశం చేస్తుంది. దేశ ప్రగతికి దిక్సూచిగా మారు తుంది. సామాజిక న్యాయానికి బాటలు వేస్తుంది.

రాజ్యం అంటే ఏమిటి

వెల్ఫేర్ స్టేట్ అంటే సంక్షేమరాజ్యమా? పోలీస్ స్టేట్ అంటే పోలీస్ రాజ్యమా? పాలన అంటే నలుగురు వ్యాపారస్తులు లేదా పెట్టుబడిదారుల ఆర్థిక సహాయంతో ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రులు ఎన్నికల్లో గెలిచి పాలించడం, రాజ్యంలో పెట్టుబడులు లేదా వనరులు సింహ భాగాన్ని తమకు ఆర్థికంగా సహాయం చేసిన పెట్టుబడిదారులకు అప్పనంగా అప్పగించడమా? పెట్టుబడుల మార్కెట్లో ప్రభుత్వం లేదా రాజ్య వ్యవస్థ జోక్యం ఎలా ఉండాలనే దానిపై శతాబ్దాలుగా కచ్చితమైన అభిప్రాయాలను ఆర్థిక శాస్త్రవేత్తలు తెలియజేశారు. క్రీస్తు శకం 18, 19 శతాబ్దాలలో ఆర్థికవ్యవస్థలో రాజ్యం జోక్యం చేసుకోకూడదని, పోలీసు, రాజ్యాంగ, రక్షణ వ్యవహారాలు మాత్రమే చూడాలని సాంప్రదాయ ఆర్థిక శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. అంటే మార్కెట్ యంత్రాంగానికి అన్నీ వదిలేయాలని అర్థం.

ప్రభుత్వం వ్యాపారా..

లాభాన్ని ఉద్దేశించి ప్రభుత్వాలు ఎప్పుడూ పెట్టుబడులు పెట్టవు. ఉద్యోగాలు కల్పించేందుకు, ఆదాయాలు పెరిగేందుకు, ఆర్థికవృద్ధి సాధించేందుకు, సంక్షేమ రాజ్యాన్ని సాధించేందుకు మాత్రమేనని పాలకులు గమనించాలి. ఇలా శతాబ్దాలుగా ప్రభుత్వాలు తమ దిశ మార్చుకుంటూ ప్రజలను కాపాడుకుంటూ సంక్షేమ రాజ్యాలుగా మారాయని మరువరాదు. పాలకులు ఎప్పుడూ ప్రజల కోసం పనిచేయాలి. బడుగు బలహీన వర్గాలుగా ఎవరున్నారో అనేది తెలుసుకోవాలంటే కుల గణన తక్షణ అవసరం. అప్పుడు పేదలు ఎవరో తెలుస్తుంది. తద్వారా ఉత్పత్తి పద్ధతులను ఎంపిక చేయాలి. ఆ విధంగా పెట్టుబడులు పెట్టాలి. తద్వారా ఆదాయ కల్పనలు జరగాలి. అదే సంక్షేమ రాజ్యం ఇలా సామ్యవాద తరహా సమాజాన్ని నిర్మించుకోవాలని దిశానిర్దేశం చేసింది మన రాజ్యాంగం.

ప్రభుత్వ ఉద్యోగులు..దేశభక్తితో ఉండొద్దా

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నిర్వహించే దేశభక్తి కార్యక్రమాలలో ప్రభుత్వ ఉద్యోగులు ఎవరూ పాల్గొనకూడదని 1966లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం అనాలోచితంగా విధించిన నిషేధాన్ని ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం ఎత్తివేసిన విషయం దేశంలో పెద్ద చర్చ నీయాంశంగా మారింది. ముస్లిం సంతుష్టీకరణలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఈ విషయంలో చిర్రుబుర్రులాడింది. ఈ నిర్ణయం వల్ల ప్రభుత్వ ఉద్యోగులలో విభజన ఏర్పడుతుందని వాపోతోంది. వాస్తవంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఒక దేశభక్తి సంస్థ. ఆ సంస్థ సేవా తత్పరత, నిష్కళంక దేశభక్తి, సమర్పణ భావన అసమాన్యమైనవని ప్రపంచంలోని రాజకీయ విశ్లేషకులు అందరూ వ్యాఖ్యానిస్తుంటారు. ప్రకృతి వైపరీత్యాలు, ప్రమా దాలు సంభవించినప్పుడు ఆ సంస్థ సేవా కార్యకలాపాలను దగ్గరుండి చూసిన వారికి మాత్రమే ఆ సంస్థ కార్య పద్ధతి, ఆ సంస్థ ధ్యేయం గోచరమవుతుంది. ఆ సంస్థను నిరంతరం దూషించే వారూ, ద్వేషించే వారూ ఆ సంస్థ లాగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలంటే మరో జన్మ ఎత్తవలసిందే!

ఎటువంటి ప్రచారం లేకుండా..

దేశ భద్రత, సమగ్రతల విషయంలో, ఆచరణాత్మకమైన సామాజిక మార్పు విషయంలో ఆ సంస్థ ఆలోచనా పద్ధతి నిర్దిష్టమైనది. దేశంలోని నిమ్న వర్గ ప్రజల మనోవ్యథను, అవమానాలను ఆ సంస్థ కార్యకర్తలు సరైన కోణంలో అర్థం చేసుకుంటారు. నిమ్న వర్గ కుటుంబాల సభ్యులతో కలిసి సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం ఆర్ఎస్ఎస్ కార్యకర్తల ప్రత్యేక శైలి. వనవాసీలలో చైతన్యం నింపి, నిజమైన భారతీయతకు వారసులుగా నిలపడంలో ఆ సంస్థ పరివారంలోని వనవాసీ కళ్యాణ పరిషత్ చేసే కృషి అనన్య సామాన్యమైనది. ఈ పనిని అంతా ఎటువంటి ప్రచారం లేకుండా చేయడమే ఆ సంస్థ విశిష్టత.

సంఘ్ చేసిన నిస్వార్థ సేవలు..

1948లో కాశ్మీర్ విలీనీకరణ ఒప్పందంపై నాటి కాశ్మీర్ రాజు రాజా హరి సింగ్ చేత సంతకం పెట్టించడంలో ఆర్ఎస్ఎస్ రెండవ అధ్యక్షులు గురూజీ (గోల్వాల్కర్) పాత్ర అంతా ఇంతా కాదు. ఈ విషయాన్ని ఆ సంస్థ పెద్దలు ఏనాడూ బహిరంగపరచరు. 1965 పాకిస్తాన్ సైన్యం మనపై దాడి చేసి, శ్రీనగర్‌ను ఆక్రమించుకోవాలని చూసినప్పుడు, ఆ సమయంలో శ్రీనగర్ విమానాశ్రయంలో మంచు గడ్డలు ఉండడం వల్ల మన యుద్ధ విమానాలు అక్కడ ల్యాండ్ కావడం కష్టమైంది. ఈ విషయం ఆర్ఎస్ఎస్ శ్రీనగర్ కార్యాలయానికి తెలిసిన వెంటనే 610 మంది స్వయం సేవకులు రాత్రి ఒంటిగంటకు పని మొదలుపెట్టి వేకువ జామున 5 గంటలకు శ్రీనగర్లో మన సైన్యం దిగే ఏర్పాటు చేశారు. 1962 చైనా దండయాత్ర సమయంలో ఢిల్లీ మహానగర ట్రాఫిక్ కంట్రోల్‌ను ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు చూసారనే విషయం దేశంలోని నేటి యువతకు తెలియదు. ఆర్ఎస్ఎస్‌ను వ్యతిరేకించే జవహర్ లాల్ నెహ్రూ 1963 రిపబ్లిక్ డే ఉత్సవాల పరేడ్‌కు 3000 మంది స్వయం సేవకులను ఆహ్వానించడం ఆర్ఎస్ఎస్‌ను నిరంతరం ద్వేషించే కాంగ్రెస్ రాకుమారుడు రాహుల్ గాంధీకి తెలియకపోవచ్చు. అలాగే కేరళ రాష్ట్రంలో వరదలు ముంచెత్తిన సమయంలో, హత్రాస్ తొక్కిసలాటలో, పూరి జగన్నాథ రథయాత్రలో ఇబ్బందులు పడిన భక్తులకు సేవలందించడంలో ఆ సంస్థ కార్యకర్తల తెగువ నిరుపమానం. ఆ సంస్థను నిరంతరం దూషించే రాజకీయ పార్టీలు గానీ, సంస్థలు గానీ దేశ ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, ఆదుకున్న దాఖలాలు లేవు. ఆ సంస్థ ట్రైనింగ్ కార్యక్రమాల్లో పాల్గొంటున్న ఏ కార్యకర్తను అడిగినా ఆ సంస్థ కేవలం దేశాన్ని ప్రేమించమని చెబుతుందని, ఈ దేశ ప్రజలకు ఇబ్బందులు ఏర్పడినప్పుడు నిస్వార్థంగా, ప్రతిఫలాపేక్ష లేకుండా సేవ చేయాలని, ఈ దేశానికి నష్టం కలిగించే వారి విషయంలో కఠినంగా వ్యవహరించాలని బోధిస్తుందనే సమాధానమే మనకు వస్తుంది.

నిషేధం ఎత్తివేసినప్పటికీ..

ఇక ప్రభుత్వ ఉద్యోగులు ఆ సంస్థ కార్యకలాపాల

కేజ్రీవాల్ బెయిల్ పిటిషన్ పై తీర్పు రిజర్వ్ చేసిన హైకోర్టు...



ఢిల్లీ: ఎక్సైజ్ పాలసీ కేసుకు సంబంధించిన సీబీఐ కేసులో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు సోమవారం విచారణ చేపట్టింది. విచారణ అనంతరం తీర్పును రిజర్వ్ చేసింది. బెయిల్ కోసం కేజ్రీవాల్ ట్రయల్ కోర్టును ఆశ్రయించాలన్న సీబీఐ వాదనలను సీనియర్ న్యాయవాది డాక్టర్ అభిషేక్ మను సింఘ్వీ వ్యతిరేకించారు. ట్రయల్ కోర్టులో అరవింద్ కేజ్రీవాల్‌పై చార్జిషీట్ దాఖలు చేసినట్లు సీబీఐ తరఫున న్యాయవాది డీపీ సింగ్ కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. చార్జిషీట్ దాఖలు చేయడం వల్ల కేజ్రీవాల్‌కు రెగ్యులర్ బెయిల్ పొందే అర్హత లేదని అభిషేక్ మను సింగ్ వాదించారు. దర్యాప్తును ముగించిన సీబీఐ సోమవారం కేజ్రీవాల్‌తో పాటు ఇతరులపై తన తుది ఛార్జిషీట్‌ను దాఖలు చేసిన సంగతి తెలిసిందే. దర్యాప్తు సాగుతున్న కొద్దీ అరవింద్ కేజ్రీవాల్‌కు సంబంధించిన మరిన్ని ఆధారాలు లభిస్తున్నాయని సీబీఐ కోర్టుకు తెలిపింది. సోమవారం సమర్పించిన ఛార్జిషీట్‌లో కేజ్రీవాల్‌తో సహా ఆరుగురి పేర్లు ఉన్నట్లు హైకోర్టు దృష్టికి తీసుకెళ్లింది. ఆరుగురిలో ఐదుగురిని ఇంకా అరెస్టు చేయలేదని పేర్కొంది. మనీష్ సిసోడియా ఆధ్వర్యంలోని ఐఏఎస్ అధికారి సి అరవింద్, విజయ్ నాయర్ కంప్యూటర్‌లో నమోదు చేసేందుకు ఎక్సైజ్ పాలసీ కాపీని తీసుకొచ్చారని తెలిపింది. ఆ సమయంలో అరవింద్ కేజ్రీవాల్ ఉన్నారని వాంగ్మూలం ఇచ్చారని సీబీఐ తరఫు న్యాయవాది పేర్కొన్నారు. ఈడీ కేసులో అరవింద్ కేజ్రీవాల్‌కు మూడుసార్లు బెయిల్ మంజూరైంది సింఘ్వీ గుర్తు చేశారు. కేజ్రీవాల్‌ను సీబీఐ అరెస్టు చేసినప్పటి నుంచి ఎటువంటి పరిణామాలు లేవన్నారు. బెయిల్, రిట్ పిటిషన్‌ల మధ్య వ్యత్యాసం కేసు మెరిట్‌పై ప్రభావం చూపదని ఆయన పేర్కొన్నారు. అరవింద్ కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా ప్రత్యక్ష సాక్ష్యం లేదని కోర్టుకు తెలిపారు. సీబీఐ తరచుగా విజయ్ నాయర్‌ను ఈ కేసులో కేంద్ర వ్యక్తిగా పేర్కొంటుందన్నారు.

అమరావతిపై రూటు మార్చిన వైసీపీ - కేంద్రానికి తాజా డిమాండ్..!!

అమరవతి : రాజధాని అమరావతి పై వైసీపీలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఎన్నికల్లో పరాజయం తరువాత మూడు రాజధానుల ప్రతిపాదన వైసీపీ పక్కన పెట్టింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటంతో అమరావతి కేంద్రంగా పనులు తిరిగి ప్రారంభం అవుతున్నాయి. ఇదే సమయంలో కేంద్రం అమరావతికి రూ 15 వేల కోట్ల రుణం ఇప్పించేందుకు ముందుకు వచ్చింది. ఈ సమయంలోనే అమరావతి పైన పార్లమెంట్ వేదికగా వైసీపీ కీలక డిమాండ్ కేంద్రం ముందు ఉంచింది. కేంద్ర బడ్జెట్ పై లోక్ సభలో జరిగిన చర్చలో వైసీపీ నేత మిథున్ రెడ్డి పాల్గొన్నారు. అమరావతికి కేంద్రం బడ్జెట్ లో ప్రతిపాదించిన రూ 15 వేలను రుణంగా కాకుండా..గ్రాంటుగా మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. అదే విధంగా విశాఖ స్టీల్ ప్లాంటుకు గనులు కేటాయించాని కోరారు. పోలవరం ప్రాజెక్టు డయాఫ్రం వాల్ దెబ్బతినటానికి బాధ్యులు ఎవరని ప్రశ్నించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణ వ్యతిరేకిస్తున్న ట్లు మిథున్ స్పష్టం చేసారు. పదేళ్లు గడిచినా విశాఖ మెట్రో, కడప స్టీల్ ఊసే లేకపోవటం ఏంటని ప్రశ్నించారు. రాష్ట్రంలో మధ్య, చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించాలని కోరారు. ఏపీలో శాంతి భద్రతలు దిగజారితే పెట్టుబడులు ఎలా వస్తాయని మిథున్ ప్రశ్నించారు. తన నియోజకవర్గంలో తనను తిరగనీయకుండా అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు.తన పైన దాడి చేయటంతో పాటుగా తన వాహనం ధ్వంసం చేసారని వివరించారు. తన పైన దాడి చేసి తన పైనే హత్యాయత్నం కేసు నమోదు చేసారని చెప్పుకొచ్చారు. ఏపీలో శాంతి భద్రతలను కాపాడాలని...హింసకు చమరగీతం పాడాలని మిథున్ వ్యాఖ్యానించారు.

అగ్నివీరులపై ప్రకటనకు రెడీ.. రాహుల్ వ్యాఖ్యలపై రాజ్‌నాథ్ అభ్యంతరం

న్యూఢిల్లీ: అగ్నివీర్ 'చక్రాయుధం' లో యువత చిక్కుకున్నారని, అగ్నివీరుల పెన్షన్‌కు బడ్జెట్‌లో ఎలాంటి కేటాయింపులు జరపలేదని విపక్ష నేత రాహుల్ గాంధీ లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. రాహుల్ ప్రసంగం ముగిసిన వెంటనే రాజ్‌నాథ్ సింగ్ లోక్‌సభలో స్పందిస్తూ, అగ్నివీర్ పథకంపై దేశాన్ని తప్పుదారి పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. విపక్ష నేత ఎప్పుడు కోరితే అప్పుడు సభ ముందు సమగ్ర ప్రకటన చేసేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. "జాతీయ భద్రత అంశా చాలా సున్నితమైనది. అగ్నివీర్ జవాన్లకు సంబంధించి దేశాన్ని తప్పుదారి పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. మీరు (స్పీకర్) ఎప్పుడు ఆదేశిస్తే అప్పుడు అగ్నివీర్ సోల్జర్స్ అంశంపై సభలో ప్రకటన చేసేందుకు నేను సిద్ధంగా ఉన్నాను" అని రాజ్‌నాథ్ అన్నారు. ఆయన మాట్లాడుతుండగా మధ్యలో రాహుల్ గాంధీ అమరవీరుల నష్టపరిహారం అంశాన్ని లేవనెత్తారు. జమ్మూకశ్మీర్‌లోని నౌషెరాలో మందుపాతర పేలి గత జనవరిలో మరణించిన అగ్నివీర్‌కు ఇన్‌సూరెన్స్ ఇచ్చారనే కానీ, ప్రభుత్వం ఎలాంటి పరిహారం ఇవ్వలేదన్నారు.

బీజేపీ 'చక్రాయుధం'

దీనికి ముందు, సభలో రాహుల్ మాట్లాడుతూ బడ్జెట్‌లో మధ్యతరగతి ప్రజానీకానికి ద్రోహం చేసిందన్నారు. బీజేపీ ప్రభుత్వం ఆధునిక చక్రవ్యూహాన్ని నిర్మించిందని, అందులో రైతులు, మధ్యతరగతి ప్రజలు, సమాజంలోని ఇతర వర్గాల వారు చిక్కుకున్నారని అన్నారు. పద్మవ్యూహం కమలాకారంలో ఉంటుందన్నారు. కమలం పార్టీ దేశంలో అధికారంలో ఉందని, రైతులు భయపడుతున్నారని, అన్నారు. కమలం పద్మవ్యూహాన్ని మోదీ, అమిత్‌షా, మోహన్ భగవత్, అజిత్ దోవల్, అంబానీ, అదానీ వంటి వారు కంట్రోల్ చేస్తున్నారని అన్నారు. స్పీకర్ ఓం బిర్లా అభ్యంతరం వ్యక్తం చేసుకోవడంతో రాహుల్ తిరిగి స్పందిస్తూ..." మీరు కోరితే ఎన్ఎస్ఏ, అంబానీ, అదానీ పేర్లు మినహాయించి, తక్కిన మూడు పేర్లు తీసుకుంటాను" అని అన్నారు.

బీజేపీ ప్రభుత్వం మధ్యతరగతి ప్రజలను వెన్నుపోటు పొడిచింది.. రాహుల్ గాంధీ ధ్వజం

ఢిల్లీ : లోక్‌సభ బడ్జెట్ సమావేశాల సందర్భంగా.. ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వంపై ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తారాస్థాయిలో విరుచుకుపడ్డారు. 2024 బడ్జెట్ మధ్య తరగతి ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. "బీజేపీ ప్రభుత్వం మధ్యతరగతికి ద్రోహం చేసింది. ఇండెక్సేషన్ ప్రయోజనాలను తొలగించి, మధ్యతరగతి ప్రజలను వెన్నుపోటు పొడిచింది" అని వ్యాఖ్యానించారు. బీజేపీ ప్రభుత్వం ఆధునిక చక్రవ్యూహాన్ని నిర్మించిందని.. అందులో రైతులు, విద్యార్థులు, మధ్యతరగతి వారు, సమాజంలోని ఇతర వర్గాలు చిక్కుకొని ఉన్నారన్నారు. దీర్ఘకాలిక లాభాలపై పన్ను విధించడంతో.. మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ట్యాక్స్ టెర్రరిజం

రాహుల్ గాంధీ ఇంకా మాట్లాడుతూ.. దేశంలోని అన్ని వర్గాలను బీజేపీ భయపెడుతోందని ఆరోపించారు. కేంద్రమంత్రులతో పాటు నేతలు సైతం భయపెడుతున్నారని.. దేశవ్యాప్తంగా భయాందోళన పరిస్థితులు నెలకొన్నాయని ధ్వజమెత్తారు. ట్యాక్స్ టెర్రరిజంతో వ్యవస్థ ఆగమవుతోందని అన్నారు. పలు రకాల ట్యాక్సుల పేర్లతో ప్రజలను దోచుకుంటోందని ఆరోపించారు. పద్మవ్యూహం కమలం ఆకారంలో ఉంటుందని.. బీజేపీ గుర్తుని ఉద్దేశిస్తూ రాహుల్ వ్యాఖ్యానించారు. పద్మవ్యూహం లాంటి కమలం పార్టీ దేశంలో అధికారంలో ఉందని, అందుకే రైతులు భయపడుతున్నారని అన్నారు. మహాభారతంలో పద్మవ్యూహాన్ని ఆరుగురు నియంత్రిస్తే.. ఇప్పుడు మోదీ, అమిత్ షా, మోహన్ భగవత్, అజిత్ దోవల్, అంబానీ, అదాని లాంటి వారు కంట్రోల్ చేస్తున్నారని నిప్పులు చెరిగారు.

ఉద్యోగం ఇవ్వలేని పరిస్థితి

కేంద్రంలోని ప్రభుత్వం అదానీ, అంబానీల కోసమే ఉందంటూ రాహుల్ గాంధీ మండిపడ్డారు. ఒక్క నిరుద్యోగికి కూడా ఉద్యోగం ఇవ్వలేని పరిస్థితి ఉందని చెప్పారు. ఒకవైపు పేపర్ లీక్, మరోవైపు నిరుద్యోగ చక్రబంధంలో దేశం ఉందని.. ఇంటర్న్‌షిప్ వల్ల యువతకు ఒరిగేదేమీ లేదని పేర్కొన్నారు. కాళ్లు విరగ్గొట్టి.. మీద బ్లాంకెట్ వేసినట్లు ఉందంటూ తూర్పారపట్టారు. అగ్నివీర్‌ల పెన్షన్‌కు బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని, మధ్యతరగతిని పూర్తిగా విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం మద్దతు ధర ఇవ్వాలని రైతులు చాలాకాలం నుంచి అడుగుతున్నారని.. కానీ బడ్జెట్‌లో దాని ప్రస్తావనే లేదని నిప్పులు చెరిగారు.

బీజేపీ ఎంపీల అభ్యంతరం ఎంపీలు

ఇదిలావుండగా.. రాహుల్ ప్రసంగిస్తున్న సమయంలో బీజేపీఅభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయన ప్రసంగాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నించారు. అప్పుడు స్పీకర్ ఓంబిర్లా కలగజేసుకొని అభ్యంతరం తెలిపారు. ఒకరు ప్రసంగిస్తున్నప్పుడు ఇలా అడ్డుతగలడం సబబు కాదని.. సభా మర్యాదలను పాటించాలని కోరారు.

ఇంతకీ చంద్రబాబు నుంచి మీరెంత పుచ్చుకున్నారు..?



అమరావతి : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై జనసేన నాయకుడు నాగబాబు చేసిన వ్యాఖ్యలపై కౌంటర్లు పడుతున్నాయి. ఈ క్రమంలో పాత విషయాలన్నింటినీ తవ్వి తీస్తున్నారు ఆ పార్టీ నాయకులు. చంద్రబాబు నుంచి తన ప్రాణాలకు ముప్పు ఉందంటూ 2018లో పవన్ కల్యాణ్ చేసిన ప్రకటనను బయటపెట్టారు. 2018లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తన మీద హత్య ప్రయత్నానికి కుట్ర జరిగిందని, ఆ వీడియో ఆధారాలు తన వద్ద ఉన్నాయని పవన్ కల్యాణ్ చెప్పాడే గానీ అవి ఇంతవరకు బయటకు ఎందుకు ఇవ్వలేదని వైఎస్ఆర్సీపీ మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ప్రశ్నించారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా హైదరాబాద్‌లో తన ఇంటి దగ్గర కొంతమంది తచ్చాడుతున్నారని, వారికి జగన్ మనుషులు సుపారీ ఇచ్చారని పవన్ ఆందోళన వ్యక్తం చేశారని అన్నారు. దీనిపై విచారణ చేసిన హైదరాబాద్ పోలీసులు- వాళ్ళు తాగుబోతులని తేల్చి చెప్పిన విషయాన్ని నాగబాబుకు గుర్తు చేశారు. వైఎస్ జగన్‌పై హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడు జనుపల్లి శ్రీనివాస్ పనిచేంది విశాఖపట్నం విమానాశ్రయంలోని ఫ్యూజన్ ఫుడ్స్ రెస్టారెంట్‌లోనని, దాని యజమాని అప్పటి అధికార టీడీపీ నేత హర్షవర్ధన్ చౌదరి సాక్షాత్తూ మంత్రి నారా లోకేష్‌కు అత్యంత సన్నిహితుడని, 2014 నాటి ఎన్నికల్లో గాజువాక నియోజకవర్గం నుంచి టీడీపీ టికెట్ ఆశించారని జీ శ్రీకాంత్ రెడ్డి వివరించారు. ఆయన 2017లో విమానాశ్రయంలో రెస్టారెంట్ కాంట్రాక్టు దక్కించుకున్నది టీడీపీ సీనియర్ నేత అశోక్ గజపతిరాజు కేంద్ర విమానయాన శాఖమంత్రిగా ఉన్నప్పుడేనని పేర్కొన్నారు. నిందితుడు జనుపల్లి శ్రీనివాస్‌పై ఆయన స్వస్థలం తానేలంకలో పలు వివాదాల్లో ఉన్నట్టు ముమ్మడివరం పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసులు సైతం పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు.అలాంటి వ్యక్తిని రెస్టారెంట్‌లో చేర్చుకోవడానికి దాని యజమానే విశాఖ ఎయిర్‌పోర్ట్ పోలీస్‌స్టేషన్ నుంచి నో అబ్జక్షన్ సర్టిఫికెట్ తీసుకుని ఎయిర్‌పోర్ట్ అథారిటీ అధికారులకు ఇచ్చి.. అతనికి ఎలాంటి నేర చరిత్ర లేదని చెప్పాడని శ్రీకాంత్ రెడ్డి చెప్పారు. తానేలంక పరిధిలోకి వచ్చే పోలీస్ స్టేషన్ నుంచి నో అబ్జక్షన్ సర్టిఫికెట్ తీసుకోవాలని ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్ అధికారులు స్పష్టంగా చెప్పినా దాన్ని పట్టించుకోకుండా తన రెస్టారెంట్‌లో ఉద్యోగం కల్పించడం వెనుక పక్కా కుట్ర ఉందని అన్నారు. విశాఖపట్నం విమానాశ్రయంలో 2018 అక్టోబర్ 25వ తేదీన వైఎస్ జగన్‌పై శ్రీనివాసరావు హత్యాయత్నానికి పాల్పడ్డాడంటూ ఈ ఘటనపై ఎన్ఐఏ సైతం హైకోర్టులో వాంగ్మూలం ఇచ్చిందని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. నిందితుడికి బెయిల్ ఇవ్వొద్దని కూడా కోరిందని అన్నారు. 2019లో తెలుగుదేశం పార్టీ ఓడిపోయాక.. అవినీతి టీడీపీ పార్టీ పని అయిపోయిందని, ఇక పోటీ జనసేన- వైసీపీ మధ్యే అని నాగబాబు చెప్పిన వీడియోలు ఉన్నాయని చెప్పారు.

నన్ను ఐఎస్ఐ ఉగ్రవాదులుంటే జైల్లో పెట్టారు , కానీ - రేవంత్ ఉద్వేగం..!!

హైదరాబాద్: తెలంగాణ శాసనసభలో సీఎం రేవంత్ బీఆర్ఎస్ పై మండిపడ్డారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో తన అరెస్ట్ గురించి రేవంత్ సభలో ప్రస్తావించారు. తనను 16 రోజుల పాటు డిటెన్షన్ సెల్ లో ఉంచారని చెప్పుకొచ్చారు. కానీ, తాను ఏనాడు భయపడలేదని..పోరాటం కొనసాగించానని చెప్పుకొచ్చారు. తెలంగాణ గురించి ఏనాడు మాట్లాడకుండా త్యాగాల పునాదుల పైన కేసీఆర్ రాజకీయం చేసారని మండిపడ్డారు.

అక్రమ కేసులతో

తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు చేసారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న సమయంలో ఎంతో మందిపైన కేసులు పెట్టి జైలుకు పంపారని రేవంత్ ఆరోపించారు. రాజకీయ కక్షతో తమను జైలుకు పంపారని చెప్పుకొచ్చారు. ఫాం హౌస్ లు కట్టుకుంది మీరు...జైలుకు పంపింది తమను అని పేర్కొన్నారు. తనను డిటెన్షన్ సెల్ లో పెట్టారని రేవంత్ గుర్తు చేసుకున్నారు. ఐఎస్ఐ తీవ్రవాదులు ఉండే డిటెన్షన్ జైలులో 16 రోజులు ఉంచారని..కానీ, తాను భయపడి లొంగిపోలేదన్నారు. నిలబడి పోరాటం చేసానని చెప్పారు.

నాడు చేసిన పాపాలే

బీఆర్ఎస్ చేసిన పాపాలే వారిని వెంటాడాయన్నారు. ఇప్పుడు ఎన్నికల్లో గుండు సున్నాకు కారణమైందన్నారు. తాను తెలుగుదేశంలో ఉన్నా...అసెంబ్లీ వేదికగా తెలంగాణ వాదన వినిపించానని గుర్తు చేసారు. కేసీఆర్ ఏనాడు పార్లమెంట్ లో తెలంగాణ గురించి ప్రస్తావన చేయలేదన్నారు. త్యాగాల పునాదుల పైన అధికారం దక్కించుకొని అక్రమ కేసులు పెట్టారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు విద్యుత్ అంశంలో ఖచ్చితంగా జైలుకు వెళ్తారని రేవంత్ హెచ్చరించారు. మాజీ మంత్రి జగదీశ్ రెడ్డిని ఉద్దేశించి.. మాజీ మంత్రి ఆవేదన చూస్తుంటే.. ఆల్రెడీ చర్లపల్లి జైలులో అన్నట్లు ఉందని వ్యాఖ్యానించారు.

బయటకు నెట్టేసారు

విద్యుత్ కొనుగోళ్ల గురించి జగదీశ్వర్ రెడ్డి విచారణ అడిగితేనే తాము జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్ ను నియమించటం జరిగిందన్నారు. మాజీ సీఎం అసెంబ్లీలో కట్టే పట్టుకొని విద్యుత్ సంక్షోభం ఎదుర్కొంటుంది అని చెప్పారని గుర్తుచేశారు. జైపాల్ రెడ్డి ఉత్పత్తి ప్రాతిపదికన కాకుండా.. వినియోగం ప్రాతిపదికన విభజన జరగాలని అలా అయితే తెలంగాణ ఇబ్బంది ఉండదు అని చెప్పారన్నారు. కేసీఆర్ ఎలా సభను తప్పుదోవ పట్టిస్తున్నారు అని...తాను తెలుగు దేశంలో ఉన్నప్పుడు వాస్తవాలను వివరించడం జరిగిందన్నారు. మార్షల్‌తో తనను బయట పడేయించారని ఆనాటి విషయాలను గుర్తుచేశారు.

రెవెన్యూ శాఖపై సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు



అమరావతి: రెవెన్యూ స్టాంపులు రిజిస్ట్రేషన్లపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు (%జవీ జష్ట్రుఅ౸తీఖుఎఖఎబ చీఖఅ౸బ%)రాష్ట్ర సచివాలయంలో సోమవారం నాడు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం కాసేపటి క్రితమే ముగిసింది. ఈ సమీక్షలో ముఖ్యమంత్రి కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

త్వరలో రాజముద్రతో పాసు పుస్తకాలు

త్వరలో రాజముద్రతో భూ యజమానులకు పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ప్రజల పాసు పుస్తకాలపై మాజీ సీఎం జగన్ తన బొమ్మల కోసం రూ.15 కోట్లు ఖర్చుచేశారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు, ప్రజల కోరిక మేరకు రాజముద్రతో కొత్త పాసుపుస్తకాలు ఇచ్చేందుకు సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా రాజముద్రతో ఉన్న పుస్తకాన్ని ముఖ్యమంత్రికి అధికారులు చూపించారు. క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఆస్తి వివరాలు, ఆ ఆస్తి అడ్రస్ వద్దకు తీసుకువెళ్లే మ్యాప్ కూడా వచ్చేలా అధికారులు ఏర్పాటు చేశారు. రీ సర్వే పేరుతో పొలాల సర్వేకి వైసీపీ ప్రభుత్వం భారీగా నిధులు ఖర్చు చేసింది. సరిహద్దు రాళ్లపైనా తన బొమ్మలు ఉండాలన్న నాటి సీఎం జగన్ కోరిక తీర్చుకునేందుకు రూ.650 కోట్లు ఖర్చు చేశారు.

జగన్ బొమ్మల వల్ల రూ.700 కోట్ల వృథా..!!

కేంద్రం చెప్పిన రీ సర్వేలో ఎక్కడా రాళ్లు పాతమని చెప్పకపోయినా తన బొమ్మల కోసం జగన్ గ్రానైట్ రాళ్లు సిద్ధం చేశారు. మాజీ సీఎం బొమ్మ ఉన్న 77 లక్షల గ్రానైట్ రాళ్లను ఏం చేయాలనే విషయంపై ప్రభుత్వ కసరత్తు చేస్తోంది. ఆ రాళ్లపై బొమ్మలు చెరపడానికి మరో రూ.15 కోట్లు ఖర్చు అవుతుందని అధికారులు తాత్కాలిక అంచనా వేశారు. జగన్ బొమ్మల పిచ్చి వల్ల మొత్తంగా రూ.700 కోట్ల వరకు ప్రజా సొమ్ము వృథా అవుతుందని గుర్తించారు. ఆ గ్రానైట్ రాళ్లను ఎలా ఉపయోగించుకోవచ్చు.. వాటితో ఏం చేయాలో చూడమని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

రూట్ మ్యాప్ సిద్ధం..!!

జిల్లాల వారీగా ఏ మేరకు భూములు అక్రమంగా అన్యాక్రాంతం అయ్యాయో లెక్కలు తీయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు.రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, %జజూూ% కమిషనర్‌లు ఆయా జిల్లాల్లో పర్యటించి సమాచార సేకరణకు రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. 22ఏ నుంచి ఫ్రీహోల్డ్ అయిన భూమిని రిజిస్ట్రేషన్ల దగ్గర మరోసారి పరిశీలించి వాటిలో నిజమైన లబ్ధిదారులు ఎంతమంది ఉన్నారో తేల్చాలని సీఎం ఆదేశించారు. రెవెన్యూ శాఖలో జరిగిన అక్రమాలు, ప్రభుత్వం తీసుకునే చర్యలపై మంత్రి అనగాని సత్య ప్రసాద్ మీడియాకు వెల్లడించారు.

భూ సమస్యలపైనే అధిక ఫిర్యాదులు

"రాష్ట్రంలో ఎక్కడ చూసినా భూ సమస్యలపైనే ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయి. వైసీపీ ప్రభుత్వంలో భూములను అడ్డుపెట్టుకొని దోపిడీ చేశారు. జగన్ ప్రభుత్వ అక్రమాలపై ఈ రోజు సీఎం చంద్రబాబు నేతృత్వంలో సుదీర్ఘంగా సమీక్షించాం. మదనపల్లి ఫైళ్లు ఎంత దారుణంగా ఉన్నాయో చూశాం. వైసీపీ ప్రభుత్వంలో రాజకీయ నాయకుల చేతుల్లో అధికారులు కీలుబొమ్మలుగా ఉన్నారనే విషయం మా దృష్టికి వచ్చింది. అధికారుల నిర్లక్ష్యంతో రెవెన్యూ కార్యాలయాలకు భద్రత లేకుండా పోయింది. ఈ విషయంపై ప్రభుత్వ కార్యదర్శి అక్కడికి వెళ్లి మరీ అధ్యాయనం చేశారు. మదనపల్లికి అధికారులు వెళ్లినప్పుడు ప్రజలు భారీగా తరలి వచ్చి ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం ఉన్న ఆర్డీవో, అంతకు ముందు ఉన్న ఆర్డీవోతోపాటు గౌతమ్‌ను కూడా సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నాం. ఎన్ని ఎకరాల భూమిని 22ఏ లో పెట్టారు ఎన్ని తొలగించారు... దాని ద్వారా ఎవరికి లబ్ధి కలిగింది ఆ లెక్కలను కూడా తీయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ పైనా పూర్తిస్థాయిలో అధ్యయనం చేయాలని నిర్ణయం తీసుకున్నాం" అని మంత్రి అనగాని సత్య ప్రసాద్ స్పష్టం చేశారు.

పాస్ పుస్తకాల్లో జగన్ ఫొటో ఎందుకు..?

"గతంలో ఏపీలో కూడా ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ ఉండేది దాన్ని అధ్యయనం చేసి గుజరాత్‌లో యాక్ట్ తీసుకువచ్చారు... ఇప్పుడు మేము అధ్యయనం చేసి ఆ చట్టాన్ని ప్రజలకు మేలు చేసేలా నిర్ణయిస్తాం. ప్రైవేటు వ్యక్తులకు దోచిపెట్టిన భూముల వివరాలను వెంటనే అందించాలని సీఎం ఆదేశించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సెంట్రల్ ప్రోగ్రాంను అడ్డం పెట్టుకొని తన పేరుతో వాటిని రాయించుకున్నారు. ఆయన పేరుతో ఉన్న సర్వే రాళ్లను ఎలా ఉపయోగించాలో పరిశీలిస్తాం. 78 లక్షల రాళ్లపై మాజీ సీఎం పేర్లు తీయాలంటే రూ.15కోట్లు ఖర్చవుతుంది. పాస్ పుస్తకాల్లో జగన్ ఫొటో ఎందుకు వేశారో అర్థం కావడం లేదు. ఇకపై క్యూఆర్ కోడ్‌తో పాటు భూమికి ఎలా వెళ్లాలో దారి కూడా చూపేలా ఇప్పుడు పాస్ పుస్తకం ఇస్తాం. 22 ఏ లో చేసిన తప్పులను కప్పిపుచ్చేలా మదనపల్లి ఫైళ్ల సంఘటన జరిగింది. విశాఖపట్నం, ఉమ్మడి చిత్తూరు, నెల్లూరు, ఒంగోలులో వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అవకతవకలను పరిశీలించి ముఖ్యమంత్రి చంద్రబాబు అవసరమైన చర్యలు తీసుకుంటారు" అని మంత్రి అనగాని సత్య ప్రసాద్ పేర్కొన్నారు.

మదన పల్లి ఫైల్స్‌పై..

"మదనపల్లి సంఘటన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల కాలేదు. రెవెన్యూ శాఖ స్పెషల్ సీఎస్ సిసోడియా సమగ్రంగా దర్యాప్తు చేస్తున్నారు. 100శాతం అక్కడ షార్ట్ సర్క్యూట్ అయ్యే అవకాశం లేదు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా వదిలేది లేదు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అయినా జగన్మోహన్ రెడ్డి అయినా వదిలిపెట్టే ప్రసక్తి లేదు" అని మంత్రి అనగాని సత్యప్రసాద్ హెచ్చరించారు.